వరుసగా ఐదో ఏడాది..
"వైఎస్సార్ నేతన్న నేస్తం"
... నేతన్నకు ఆపన్న హస్తం
రాష్ట్ర వ్యాప్తంగా 80,686 మంది నేతన్నలకు రూ. 193.64 కోట్లను తిరుపతి జిల్లా వెంకటగిరిలో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా ఐదో ఏడాది..
"వైఎస్సార్ నేతన్న నేస్తం"
... నేతన్నకు ఆపన్న హస్తం
నేతన్నలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా.. క్రమం తప్పకుండా ప్రతి ఏటా అదే కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తూ.. నేడు అందిస్తున్న సాయంతో కలిపి అర్హులైన ప్రతి నేతన్నకు కేవలం "వైఎస్సార్ నేతన్న నేస్తం" ద్వారా ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,20,000..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 171, పేజీలు : 12 వెల : 6.50

మగ్గానికి మహర్దశ తీసుకొచ్చి, దేశంలో ఎక్కడా లేని విధంగా నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగనన్న ప్రభుత్వం..

## వరుసగా ఐదో ఏడాది..
# "వైఎస్సార్ నేతన్న నేస్తం"
... నేతన్నకు ఆపన్న హస్తం

అర్హులై ఉండి స్వంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ. 24,000 ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

**రాష్ట్ర వ్యాప్తంగా 80,686 మంది నేతన్నలకు రూ. 193.64 కోట్లను తిరుపతి జిల్లా వెంకటగిరిలో నేడు బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

నేతన్నలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా.. క్రమం తప్పకుండా ప్రతి ఏటా అదే కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తూ.. నేడు అందిస్తున్న సాయంతో కలిపి అర్హుడైన ప్రతి నేతన్నకు కేవలం "వైఎస్సార్ నేతన్న నేస్తం" ద్వారా ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,20,000..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి

జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుండి "వైఎస్సార్ నేతన్న నేస్తం" క్రింద రూ. 969.77 కోట్లు, నేతన్నల పెన్షన్ కోసం రూ. 1,396.45 కోట్లు, ఆప్కోకు చెల్లించింది రూ. 468.84 కోట్లు (గత ప్రభుత్వ బకాయిలు రూ. 103 కోట్లతో కలిపి) ... మొత్తంగా ఇప్పటివరకు కేవలం ఈ 3 పథకాల ద్వారానే నేతన్నల సంక్షేమం కోసం చేసిన వ్యయం రూ. 2,835.06 కోట్లు..

### చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం..

చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలైన amazon, Myntra, Flipkart, Loomfolks, MIRRAW, paytm, gocoop వంటి వ్యాపార దిగ్గజాలతో ఒప్పందాలు చేసుకున్న జగనన్న ప్రభుత్వం.. తద్వారా చేనేత వస్త్రాలకు పటిష్టమైన మార్కెటింగ్ సౌకర్యం..

ఈ పథకం అమలు తర్వాత చేనేత కార్మికులు తమ మగ్గాలను డబుల్ జాకార్డ్, జాకార్డ్ లిఫ్టింగ్ మెషిన్ తదితర ఆధునిక పరికరాలతో అప్‌గ్రేడ్ చేసి క్రొత్త డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేస్తూ వారి జీవితాలను మెరుగుపర్చుకున్నారు..

గత ప్రభుత్వం నేతన్నల కోసం ఐదేళ్లలో కేవలం రూ. 442 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే,
మనందరి జగనన్న ప్రభుత్వం కేవలం నాలుగేళ్లలోనే దాదాపు 9 రెట్లు అధికంగా రూ. 3,706 కోట్లు ఖర్చు చేసింది.

"వైఎస్సార్ నేతన్న నేస్తం"కు సంబంధించిన సహాయం, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్



### జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు నేతన్నల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా అందించిన లబ్ధి..

| పథకం | అందించిన లబ్ధి (రూ.కోట్లలో) |
|---|---|
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 969.77 |
| నేతన్నల పెన్షన్ | 1,396.45 |
| ఆప్కోకి చెల్లించింది (గత ప్రభుత్వ బకాయిలతో కలిపి) | 468.84 |
| ఇళ్ల స్థలాలు | 272.60 |
| వైఎస్సార్ రైతు భరోసా | 151.20 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 73.64 |
| వైఎస్సార్ చేయూత | 71.56 |
| వైఎస్సార్ ఆసరా | 68.76 |
| జగనన్న అమ్మఒడి | 59.02 |
| హౌసింగ్ (డిబిటి) | 56.75 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 25.06 |
| జగనన్న విద్యా దీవెన | 23.68 |
| జగనన్న తోడు | 15.15 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (మహిళలు) | 13.61 |
| వైఎస్సార్ బీమా | 10.42 |

...వీటితోపాటు వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న వసతి దీవెన, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, కోవిడ్ సహాయం, జగనన్న చేదోడు, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, వైఎస్సార్ ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ మత్స్యకార భరోసా, అర్చకులు, పాస్టర్లు, ఇమామ్‌లకు సాయం తదితర పథకాల ద్వారా నేతన్నలకు ఇప్పటి వరకు జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి..

రూ. 3,706.16 కోట్లు..

నాగరికత నేర్పిన నేతన్న బాగుండాలి.. చేనేతల జీవితాలు రంగుల మయం కావాలి..
శ్రీ.గుడివాడ అమర్‌నాథ్, చేనేత, జౌళి, పరిశ్రమలు, వాణిజ్యం, మౌలిక వసతులు మరియు ఐటీ శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు తిరుపతి జిల్లా, వెంకటగిరి లో 21 జూలై, 2023 ఉదయం 9.30 గంటలకు బటన్ నొక్కి "వైఎస్సార్ నేతన్ననేస్తం" లబ్దిదారుల ఖాతాల్లో ఆర్థిక సాయం నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

# మణిపూర్‌లో దారుణం

≫ డింది. 19 ఏళ్ల యువకుడిని హత్యచేసారు. తన సోదరిని రక్షించాలని ప్రయత్నించిన యువకుడు బలి అయిపోయాడు. 21 ఏళ్ల మహిళను సమీపంలోలో అడవుల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసారు. అంతేకాకుండా ఇద్దరు మహిళలను పూర్తి వివస్త్రలనుచేసి ఊరేగించినట్లు తెలుస్తోంది. 18వ తేదీ నమోదయిన ఈకేసును నాంగ్‌పోక్ సెక్మాయి స్టేషన్‌కు బదిలాయించారు. రెండునెలలుగా ఇంటర్నెట్ బంద్‌కావడంతో ఈ వీడియోగురువారం దర్శనమించింది. భారీ ఎత్తున వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ ఇద్దరిని వీధుల్లో ఊరేగిస్తూ దుండగులు వారి శరీరభాగాలను తాకుతూ హింసించడం కనిపించిందని విమర్శలు వెల్లువెత్తాయి. ఈసంఘటన పార్లమెంటు ఉభయసభలను కుదిపేసింది. న్యాయ వ్యవస్థసైతం జోక్యంచేసుకుని తీవ్ర హెచ్చరికలు చేయడంతో ఇపుడు ఫోకస్ మొత్తం మణిపూర్‌పై మళ్లింది.

**సీఎంకు స్మృతి ఇరానీ ఫోన్..**

ఘటనపై కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తీవ్రంగా స్పందించారు. 'మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై లైంగికదాడికి పాల్పడి వారిని నగ్నంగా ఊరేగించిన ఘటన అత్యంత అమానవీయం. దీనిపై వెంటనే రాష్ట్ర సిఎం బీరేన్ సింగ్‌కు ఫోన్ చేసి ఆరా తీశా. ఘటనపై దర్యాప్తు చేపడుతున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు' అని ఆమె ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఆయనను పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే సిఎం స్పందిస్తూ ఘటనను సుమోటోగా పరిగణించి కేసు నమోదు చేశామని తెలిపారు. దర్యాప్తు జరుగుతోందని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని తెలిపారు.

**నిందితుడి అరెస్టు..**

ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వైరల్ అయిన వీడియో ఆధారంగా నిందితుడిని గురువారం ఉదయంలోనే అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మే 4న ఘటన చోటుచేసుకోగా, బుధవారం ఈ వీడియో వైరల్ అయింది. వీడియోలో కనిపించిన మహిళలమట్టు కొందరు పురుషులున్నారు. వారంతా కలిసి సమీపంలోని పొలంలో బాధిత మహిళలపై అత్యాచారం చేశారని ఓ ఆదివాసీ సంస్థ ఆరోపించింది.

**'ఇండియా' మౌనంగా ఉండదు: రాహుల్ గాంధీ**

ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'మోదీ మౌనం, హింసను తనం వల్లే మణిపూర్‌లో అరాచకాలు జరుగుతున్నాయి. కానీ 'ఇండియా' ఉండదు. మణిపూర్ ప్రజలకు మేం అండగాఉంటాం. శాంతి మన ముందున్న ఏకైక మార్గం' అని కేంద్ర సర్కారుపై ట్విట్టర్‌లో మండిపడ్డారు. ఇలాంటి ఘటన సిగ్గుచేటని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దిగ్భ్రాంతికరం: అక్షయ్ కుమార్**

ఘటనపై బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. 'మణిపూర్‌ఘటనకు సంబంధించిన వీడియో చూసి ఆవేదన చెందా. నిందితులకు అత్యంత కఠిన శిక్ష పడుతుందని ఆశిస్తున్నాం. అప్పుడే మరొకరు ఇలాంటి పనులు చేయాలనికూడా ఆలోచించలేరు' అనిట్వీట్ చేశారు.

# డిజిటల్ టెక్నాలజీతో ఉన్నత విద్య

≫ సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షించారు. డిసెంబరు నాటికి నాడు,నేడు రెండో దశ పనులు పూర్తవుతాయని తెలిపారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో ఆదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు,ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సిఎం జగన్ అన్నారు.ఇప్పటికే ఏపి విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉండాలన్నారు. పాఠశాలల స్థాయి నుండే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నా మన్నారు.

అంతర్జాతీయ పరీక్షా విధానాలలోనే అనుహ్యంగా మార్పులు ఉంటాయన్నారు.అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు తమ యూనివర్సిటీకే పరిమితం కాకుండా ఇతర వర్సిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. కృత్రిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకో వాలన్నారు.జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సులు, లెర్నింగ్ ఉన్నట్లుపై వర్చించాలన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని,అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు. రానున్న రోజుల్లో పరీక్షా విధానంలో సమూలరీతిలో మార్పులు తీసుకుని వచ్చే అవకాశం ఉందన్నారు.ఉన్నత విద్యా వ్యవస్థలో మన ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులుండాలనే అంశంపై ఆయా విశ్వవిద్యాలయాల ఉప సంచాలకులతో సీఎం జగన్ ముఖాముఖిగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో మన విశ్వవిద్యా లయాలు టాప్ టెన్‌లో ఉండే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై వారి నుంచి సూచనలు తీసుకోవాలన్నారు. మనం ఎలా ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలనే విషయంపై అవగాహన అవసర మన్నారు. ఉన్నత విద్యాలయాలను విద్యార్థి బయటకు రాగానే ఉపాధి లభించే దిశలో మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావిధానంలో మన ప్రభుత్వం సీఎం జగన్ నేతృత్వంలో తీసుకుని వస్తున్న మార్పులను ఇతర రాష్ట్రాలు ఆసక్తిగా చూస్తున్నాయన్నారు.పేద వర్గాలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,వారు జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఉన్న పోటీని తట్టుకునే దిశలో తీర్చిదిద్దాలన్నదే సిఎం జగన్ లక్ష్యమన్నారు.సిఎం జగన్ ఆదేశాలు,ఆలోచనలకు అనుగుణంగా పాఠశా లలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తీసుకు వచ్చిన మార్పులు అనుహ్య ఫలితాలను సాధించాయన్నారు. ఇంటర్ విద్యలోను ప్రభుత్వ సంస్థలు మంచి ఫలితాలను చూపిస్తున్నాయన్నారు.ఈ ఫలితాలను ఉన్నత విద్యాస్థాయిలో సాధించాలన్నారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ,సీఎస్ జవహర్‌రెడ్డి మైక్రోసాఫ్ట్ లెర్నింగ్ అండ్ స్కిల్స్ లీడ్ డాక్టర్ విన్నీ జౌహరి,ఏషియా పసిఫిక్ అండ్ జపాన్ సీనియర్ డైరెక్టర్ శ్వేత ఖురానా, నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంధ్యా చింతల, ప్రైమస్ పార్టనర్స్ ఇండియా కోఫౌండర్,ఎండీ దావు మల్హోత్ర, ప్రైమస్ పార్టనర్స్ ఇండియా ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ పూజా క్వాత్రా, సెంటర్ ఫర్ డిజిటల్ ఎకానమీ పాలసీ రిసెర్చ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ జైజిత భట్టాచార్య, ఆమెజాన్ వెబ్ సర్వీసెస్ హెడ్ ఆఫ్ స్కిల్స్ టు జాబ్ (ఇండియా అండ్ సౌత్ ఏషియా) డీపీ సింగ్,,గూగుల్ లీడ్ ఎడ్యుకేషన్ శ్రీనివాస్ గరిమెళ్ల, మైక్రోసాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్ మేనేజర్ కిశోర్‌గార్గ్,డెటానిక్స్ టెక్నాలజిస్,ఎండీ వేదాంత్ అహ్లువాలియా,డేటానిక్స్ బోర్డు మెంబర్ అతుల్‌కుమార్, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, ఎస్ఎస్ఏ ఎస్‌పీడీ బి.శ్రీనివాసరావు,,మధ్యాహ్న భోజనం పథకం డైరెక్టర్ నిధి మీనా,ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి,పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కాటమనేని భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రరెడ్డి, ఏపీడబ్ల్యూసీ ఎండి దీవాన్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు, పలువురు విద్యావేత్తలు, ప్రొఫెసర్లు హాజరయ్యారు.


గురువారం మహారాష్ట్రలో ఇర్షాల్‌వాడిలో కూలిపడిన కొండచరియల కారణంగా ధ్వంసమైన ప్రాంతంలో సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బంది

# విద్యారంగంలో సంస్కరణలు

≫ లోని విద్యార్థుల భవిష్యత్తుపై విద్యలో విప్లవాత్మక మార్పులతో విద్యార్థులను ప్రోత్సహించే దుకు అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాలలో 15వేలు జమ చేశారన్నారు. డ్వాక్రా రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్లు 45 ఏళ్లకే మహిళలకు పింఛన్ తదితర సంక్షేమ పథకాలను చెప్పిన తేదీకే చేశారన్నారు. జగనన్న ప్రభుత్వం వల్ల కుటుంబానికి మేలు జరిగిందని కాపున తిరిగి వైఎస్సార్సీపీని గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రొద్దుటూరు నియోజక వర్గంలో ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్య క్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఆత్మీయంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే రాచమల్లుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పరంగానే కాకుండా తన సొంత నిధులతో ప్రజాసేవకు అంకితమైన ఎమ్మెల్యే రాచమల్లుకు అభినందనలు తెలిపారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ఆలోచన చేసి రాచమల్లు వారి రాజన్న భోజనం పేరుతో 11 సంవత్సరాలు గా నిరుపేదవర్గ ప్రజలకు భోజనం వసతిని కల్పించడం గొప్ప విషయ మన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో గుంపు లుగా కట్టకట్టుకొని ప్రజలకు మేలు చేయకపోయినా ఓటు కోసం మోసపూరితమైన వాగ్దానాలు చేసేందుకు మీ ముందుకు వస్తున్నారని అలాంటి వారిని నమ్మవద్దని నిత్యం ప్రజలకు మేలు చేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్లు సి.ఎస్. ఖాజా మొహిద్దీన్, పాతకోట బంగారు మునిరెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి, పోలీసు కంప్లెంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగేశేషారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్కీడిప్ టిక్కెట్లకు ఆన్‌లైన్ చెల్లింపులు

≫ లక్కీడిప్‌లో అదృష్టం ఉన్న భక్తుడు నమోదుచేసుకున్న మొబైల్‌నంబర్‌కు మెసేజ్ అందుతుంది. ప్రతిరోజూ సాయంత్రం 6.30గంటల తరువాత భక్తులకు ఈ మెసేజ్ టిటిడి ఐటి విభాగం పంపుతుంది. టిక్కెట్ పొందిన భక్తులు ఇదివరకు రాత్రి 8గంటలలోపు కౌంటర్‌వద్దకు చేరుకుని నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. భక్తులు తిరుమలలో లేకున్నా, మరే కారణాలతో అయినా ఆలస్యం అయితే సేవా టిక్కెట్ రద్దవుతుంది. దీనివల్ల ఎక్కడెక్కడనుండో వచ్చినభక్తులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నా చివరి సమయంలో అందుకోలేని పరిస్థితి ఉంది. ఇందుకోసం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్యభక్తులకు లభించిన అదృష్టం అవకాశాన్ని కోల్పోకుండా నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. లక్కీడిప్‌లో సేవా టిక్కెట్ పొందిన భక్తులు ఇకపై కౌంటర్‌వద్దకు వచ్చే పనిలేకుండా నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పేలింక్‌ను భక్తుల మొబైల్‌కు పంపుతారు. భక్తులు ఈ లింక్‌పైక్లిక్‌చేసి "యుపిఐ, క్రెడిట్,డెబిట్‌కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో నగదు చెల్లించి సేవా టిక్కెట్‌ను ప్రింట్ తీసుకునే వీలు కల్పించారు. ఈ నూతన విధానాన్ని ప్రస్తుతం తిరుమలో సిఆర్ఒ ప్రాంగణంలోని లక్కీడిప్ కౌంటర్ వద్ద ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. త్వరలో ఎంబిసి 34కౌంటర్ వద్ద పలు వురు సిఫార్సు లేఖలపై విచక్షణ కోటాలో కేటాయించే రోజువారీ ఆర్జితసేవా టిక్కెట్లు, విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లుకుకూడా ఈ విధానం అమలు చేసేలా ఇఒ ధర్మారెడ్డి కార్యాచరణ రూపొందించారు.

# జాబిల్లికి చేరువగా చంద్రయాన్

≫ జాబిలిపై సాఫ్ట్ ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే ఈ రెండు కీలక పరిణామాలతో పాటు సూర్యగ్రహ పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగానికి కూడా ఇస్రో సిద్ధమైంది. పిఎస్ఎల్‌వి సి-57 పేరుతో నిర్మించే రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు ఇస్రో ఇంతకు ముందే ప్రకటించింది.

**ఆ పరికరం మన పిఎస్ఎల్‌విదే**

ఆస్ట్రేలియాతీరంలో కొట్టుకొచ్చినవస్తువు మన పిఎస్ఎల్‌వి రాకెట్‌దే అని నిర్ధారణకు వచ్చారు. అయితే ఇటీవలప్రయోగించిన పిఎస్ఎల్‌వి సి-55 రాకెట్‌కు సంబంధించిన పరికరం అది కాదు. అంతకు ముందు జరిగిన ఏదో ఒక పిఎస్ఎల్‌వి రాకెట్ మూడవ దశలో ఉపయోగించిన పరికరంగా దీన్ని భావిస్తున్నారు. ఇది రాకెట్ శకలమా, మరే దైనా వస్తువా అని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే దీన్ని మన పిఎస్ఎల్‌వి రాకెట్‌కు సంబంధించిన పరికరమే అని నిర్ధారించారు.

| | |
|---|---|
| **SINGAM KUIL VIOLET THURSDAY** DrawDate on:20/07/23 | |
| DAY - SINGAM SERIES Dr No:196 | DAY - KUIL SERIES Dr No:196 |
| 1st Prize Rs.100000/- 846415 | 1st Prize Rs.100000/- 353521 |
| 2nd Prize Rs.7000/- 61983 | 2nd Prize Rs.7000/- 15095 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00033 00191 06448 16562 17039 | 14561 18636 18690 39675 53175 |
| 21060 37540 44598 68115 79098 | 55947 70947 84305 87358 89882 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1576 1868 2846 5092 5164 5993 6039 | 0137 0191 1586 4053 4872 5286 5821 |
| 7185 8693 9124 | 5934 6680 9230 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0535 0647 1126 2191 2327 3755 4247 | 0168 0460 1930 3632 4096 5500 6676 |
| 6874 7082 8371 | 7123 8816 9705 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1363 2990 4073 5422 7646 9083 | 0042 2091 3259 4833 6758 8031 8876 |
| 0108 1424 3002 4086 5687 7837 9091 | 0173 2231 3267 4866 6814 8038 8897 |
| 0201 1428 3054 4167 5698 7875 9139 | 0599 2337 3432 4925 6848 8287 8946 |
| 0229 1736 3156 4293 5861 8040 9192 | 0637 2370 3495 4958 6878 8371 8984 |
| 0259 2078 3177 4491 5949 8077 9194 | 1393 2660 3623 5051 6928 8381 8987 |
| 0567 2084 3262 4503 5985 8173 9269 | 1407 2740 3742 5128 7140 8480 9097 |
| 0739 2116 3334 4550 6216 8555 9482 | 1618 2770 3939 5141 7142 8528 9276 |
| 0817 2177 3625 4702 6411 8591 9558 | 1678 2782 3961 5144 7169 8551 9298 |
| 0890 2232 3693 4705 6921 8617 9830 | 1730 2868 4032 5380 7200 8567 9505 |
| 0921 2244 3704 4717 7016 8806 9908 | 1808 2981 4085 5498 7212 8583 9944 |
| 0939 2389 3719 4767 7320 8842 | 1913 3015 4107 5519 7473 8661 |
| 0958 2501 3756 4807 7389 8888 | 1991 3016 4123 5628 7684 8696 |
| 0999 2580 3863 4904 7483 8926 | 2005 3048 4126 6221 7773 8796 |
| 1175 2886 3967 5226 7576 8927 | 2042 3072 4185 6347 7784 8814 |
| 1177 2948 4056 5290 7605 9025 | 2060 3095 4476 6719 7939 8835 |

| | |
|---|---|
| **ROSA DEAR PLATINUM THURSDAY** DrawDate on:20/07/23 | |
| DAY - ROSA SERIES Dr No:196 | DAY - DEAR SERIES Dr No:196 |
| 1st Prize Rs.100000/- 269743 | 1st Prize Rs.100000/- 459836 |
| 2nd Prize Rs.7000/- 96918 | 2nd Prize Rs.7000/- 49354 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03887 13886 26513 27604 40903 | 06915 09780 10282 14439 20808 |
| 45011 56765 62432 86397 98651 | 23111 31725 60206 67649 93246 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0404 1360 2221 3136 7303 7333 7905 | 1306 2362 3908 4165 4486 6430 6687 |
| 8545 8755 9617 | 7085 7196 8771 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0384 3188 3809 4173 4513 5792 7922 | 0190 0530 0698 1404 2923 3784 6094 |
| 8394 8828 9291 | 6210 6277 9904 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1353 3133 4097 5758 7352 8695 | 0217 2222 3583 4632 6131 7355 9098 |
| 0108 1565 3161 4137 5888 7425 8801 | 0372 2543 3639 4639 6132 7465 9265 |
| 0153 1596 3253 4307 6066 7428 9000 | 0851 2657 3752 4689 6272 7549 9323 |
| 0239 1750 3469 4335 6217 7629 9076 | 0929 2723 3835 4844 6385 7685 9517 |
| 0244 1864 3594 4361 6234 7708 9079 | 0992 3065 3942 4986 6465 7917 9680 |
| 0268 1928 3606 4388 6264 7802 9305 | 1020 3074 3982 5094 6535 8178 9730 |
| 0415 2135 3638 4442 6398 7925 9341 | 1246 3092 3984 5105 6559 8362 9773 |
| 0525 2428 3722 4718 6478 7973 9450 | 1363 3126 4024 5161 6606 8372 9893 |
| 0630 2483 3903 4739 6682 8089 9644 | 1540 3137 4028 5218 6813 8636 9916 |
| 0742 2522 3944 4789 6711 8179 9721 | 1773 3144 4140 5259 6863 8837 9963 |
| 0782 2739 3960 4992 6722 8364 | 1807 3342 4353 5328 6923 8871 |
| 0803 2783 3999 5139 6971 8383 | 1863 3390 4468 5641 6928 8878 |
| 1030 2946 4058 5342 7027 8500 | 1918 3451 4522 5692 7089 8885 |
| 1129 3026 4077 5386 7075 8530 | 2033 3466 4531 6008 7253 8898 |
| 1139 3113 4086 5538 7266 8687 | 2086 3482 4612 6122 7345 9049 |

| | |
|---|---|
| **THANGAM VAIRAM GAME THURSDAY** DrawDate on:20/07/23 | |
| DAY - THANGAM SERIES Dr No:196 | DAY - VAIRAM SERIES Dr No:55 |
| 1st Prize Rs.100000/- 143672 | 1st Prize Rs.50000/- 257648 |
| 2nd Prize Rs.7000/- 80388 | 2nd Prize Rs.7000/- 57696 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10633 25477 26118 33443 52981 | 04306 14742 55789 72742 78209 |
| 63934 66468 75497 80393 89495 | 81050 87354 93340 93404 97569 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0724 2147 3154 3871 3952 3968 4458 | 1713 3307 3851 4202 5964 6489 7188 |
| 8487 9156 9973 | 7529 8127 9847 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1435 2418 4950 5212 5623 5628 5806 | 0215 0458 0508 0988 2624 3171 4223 |
| 7641 7961 8832 | 4245 6953 9154 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0113 2691 3990 5390 6807 7976 9466 | 0063 1444 3081 4534 6192 7799 9471 |
| 0250 2790 4219 5516 6977 8063 9506 | 0096 1446 3098 4749 6317 7804 9484 |
| 0813 2810 4244 5642 7063 8301 9610 | 0152 1566 3164 4928 6375 7992 9501 |
| 0992 2895 4495 5646 7115 8323 9616 | 0179 1576 3377 5038 6594 8137 9545 |
| 1084 3008 4573 5698 7214 8384 9644 | 0203 1681 3572 5192 6681 8190 9547 |
| 1368 3032 4638 5775 7229 8587 9850 | 0322 1765 3723 5254 6688 8267 9557 |
| 1409 3078 4702 5912 7302 8696 9895 | 0431 1808 3744 5346 6771 8386 9569 |
| 1442 3312 4773 5934 7364 8767 9947 | 0446 1846 3762 5418 6808 8395 9634 |
| 1604 3318 4954 5996 7396 8896 9956 | 0722 1853 3825 5501 6874 8450 9835 |
| 1724 3419 5027 6034 7435 8942 9979 | 0776 2140 4014 5634 7249 8873 9843 |
| 1881 3461 5167 6290 7646 9124 | 1078 2329 4022 5760 7323 8900 |
| 1961 3475 5175 6622 7755 9176 | 1110 2839 4066 5838 7371 8931 |
| 2347 3724 5188 6628 7841 9203 | 1172 2840 4350 5899 7639 8995 |
| 2414 3774 5337 6683 7857 9238 | 1215 2853 4401 6039 7738 9090 |
| 2688 3828 5364 6724 7863 9327 | 1259 2978 4466 6123 7747 9125 |

| | |
|---|---|
| **NALLANERAM MANI GAME THURSDAY** DrawDate on:20/07/23 | |
| DAY - NALLANERAM SERIES Dr No:196 | DAY - MANI SERIES Dr No:55 |
| 1st Prize Rs.50000/- 542817 | 1st Prize Rs.50000/- 492382 |
| 2nd Prize Rs.7000/- 27382 | 2nd Prize Rs.7000/- 02315 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04189 20278 36799 44142 45003 | 13872 22204 45922 56886 67347 |
| 45097 64350 69758 74906 85662 | 72966 75905 81647 92808 99600 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0030 1514 1992 2330 2390 2622 2932 | 0005 2696 3717 4774 4908 6529 6934 |
| 3445 4939 7934 | 6973 7126 9278 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0869 2119 3795 5327 6284 7300 7736 | 0277 0278 2228 5254 5267 5797 7411 |
| 7889 8749 9981 | 8524 9809 9932 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0179 1028 2898 4171 5349 6527 8828 | 0486 2250 4068 5572 7024 8357 9485 |
| 0199 1029 2954 4425 5498 6798 8975 | 0832 2418 4117 5616 7027 8487 9540 |
| 0237 1048 3013 4435 5574 6913 9392 | 0884 2838 4184 5813 7152 8507 9550 |
| 0251 1097 3196 4556 5813 7043 9397 | 1045 2871 4353 5899 7155 8709 9705 |
| 0376 1415 3209 4581 5878 7064 9403 | 1081 3033 4356 6007 7273 8757 9768 |
| 0441 1470 3265 4602 5897 7241 9607 | 1085 3445 4395 6050 7590 8836 9850 |
| 0492 1867 3460 4608 5921 7430 9678 | 1455 3501 4825 6283 7682 8913 9906 |
| 0532 1913 3461 4648 5987 7496 9762 | 1473 3515 4830 6413 7760 8954 9920 |
| 0569 1914 3523 4674 6052 7638 9864 | 1778 3537 4858 6506 7860 8973 9934 |
| 0709 2038 3558 4982 6106 7716 9940 | 1909 3568 5002 6538 7927 9027 9977 |
| 0711 2245 3585 5034 6144 7733 | 2019 3585 5007 6539 7956 9028 |
| 0765 2413 3678 5048 6287 7753 | 2159 3748 5171 6645 8023 9120 |
| 0858 2485 3692 5124 6316 7969 | 2182 3754 5189 6693 8033 9247 |
| 0882 2616 3934 5224 6401 8364 | 2196 3949 5424 6883 8058 9406 |
| 0995 2762 3953 5270 6434 8736 | 2241 4051 5541 6932 8128 9411 |

| | |
|---|---|
| **KUMARAN VISHNU FIRE THURSDAY** DrawDate on:20/07/23 | |
| DAY - KUMARAN SERIES Dr No:196 | DAY - VISHNU SERIES Dr No:196 |
| 1st Prize Rs.50000/- 934174 | 1st Prize Rs.50000/- 876582 |
| 2nd Prize Rs.7000/- 54893 | 2nd Prize Rs.7000/- 65234 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04944 07402 26122 26181 28902 | 00713 00738 11591 13101 17755 |
| 49219 81454 85785 90716 99380 | 22542 24032 26396 72159 94873 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2525 4588 4833 4992 5910 7122 7510 | 0511 1122 2404 3351 3458 3658 4229 |
| 7974 8940 9168 | 4583 6595 7711 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0119 1399 2971 3796 4234 4347 4786 | 0256 0332 1333 3906 5942 8360 8369 |
| 5015 5592 9730 | 8538 8700 9363 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1335 2628 4337 6166 7329 8880 | 0276 2270 3673 5511 6434 8001 9320 |
| 0020 1422 2738 4400 6265 7445 8953 | 0334 2326 3765 5527 6481 8179 9400 |
| 0056 1477 2759 4438 6278 7459 8967 | 0565 2346 3793 5534 6494 8230 9459 |
| 0189 1482 2764 4512 6361 7548 9298 | 0625 2748 3895 5650 6786 8303 9485 |
| 0228 1527 2772 4575 6500 7572 9301 | 0675 2800 4104 5655 6886 8391 9664 |
| 0271 1561 2992 4725 6644 7585 9488 | 0811 2863 4124 5808 6964 8465 9691 |
| 0380 1699 3253 4910 6648 7787 9549 | 0815 2907 4460 5831 7023 8529 9805 |
| 0600 1738 3275 5228 6680 8029 9593 | 1121 2982 4514 5875 7122 8540 9851 |
| 0767 1765 3351 5281 6801 8288 9829 | 1303 2990 4552 5919 7196 8545 9888 |
| 0930 1884 3565 5318 6965 8358 9874 | 1312 3012 4699 6125 7450 8598 9965 |
| 0969 2070 3698 5339 7023 8419 | 1316 3282 4725 6132 7504 8751 |
| 1049 2112 3729 5386 7028 8683 | 1422 3319 5050 6195 7571 8761 |
| 1131 2200 3755 5653 7241 8727 | 1443 3457 5272 6209 7708 9073 |
| 1153 2500 4233 5865 7264 8783 | 1748 3589 5450 6221 7823 9110 |
| 1180 2608 4288 5972 7308 8791 | 2166 3600 5485 6402 7994 9167 |

| | |
|---|---|
| **SWARNALAXMI LION SILVER THURSDAY** DrawDate on:20/07/23 | |
| SWARNALAXMI SERIES Dr No:196 | DAY - LION SERIES Dr No:55 |
| 1st Prize Rs.50000/- 169807 | 1st Prize Rs.50000/- 681748 |
| 2nd Prize Rs.7000/- 82725 | 2nd Prize Rs.7000/- 68213 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14401 25519 36619 47717 58959 | 13241 24637 35696 46427 46527 |
| 69145 71863 82205 93153 93386 | 57546 68764 79654 81394 92387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0027 0059 0217 2908 2916 4474 5469 | 0229 0733 1262 4285 4778 5250 5413 |
| 7281 8005 9150 | 5494 8715 8716 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1014 1576 3307 4192 5014 5238 5918 | 1507 2774 3315 5160 5955 6070 7275 |
| 8178 9597 9637 | 7944 8692 9962 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1780 3431 4940 5998 7241 8955 | 0134 1975 3412 4682 5748 6901 9312 |
| 0341 1864 3451 5066 6156 7502 9140 | 0358 2228 3536 4707 5798 7162 9429 |
| 0391 1950 3724 5175 6441 7529 9266 | 0653 2283 3571 4736 5951 7187 9507 |
| 0467 1978 3755 5198 6491 7582 9517 | 0712 2356 3581 4761 6036 7447 9582 |
| 0698 2038 3790 5201 6501 7624 9560 | 0774 2397 3677 4886 6065 7450 9589 |
| 0749 2231 3828 5235 6557 7637 9600 | 0778 2408 3763 5032 6101 7528 9594 |
| 0847 2315 3951 5436 6639 7808 9659 | 0782 2477 3786 5205 6207 7537 9924 |
| 0924 2360 3983 5447 6650 7822 9692 | 0984 2602 3791 5290 6214 7702 9934 |
| 1024 2429 4154 5574 6754 8033 9735 | 0995 2831 3861 5325 6361 8005 9971 |
| 1158 2522 4252 5578 6784 8145 9796 | 1052 2878 3967 5397 6406 8096 9992 |
| 1221 2620 4319 5707 6785 8468 | 1130 2900 4061 5407 6422 8264 |
| 1392 2622 4358 5729 6910 8768 | 1403 2908 4190 5436 6502 8399 |
| 1403 2668 4811 5809 6926 8903 | 1549 3004 4382 5575 6605 8524 |
| 1478 2848 4879 5836 6993 8931 | 1562 3094 4528 5612 6642 8960 |
| 1731 3181 4916 5948 7054 8934 | 1749 3206 4565 5635 6655 9224 |

# దద్దరిల్లిన సభ

≫ డించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం ప్రారంభం కాగా, ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. ఇటీవల మృతిచెందిన సభ్యులకు సంతాపం ప్రకటించాయి. అనంతరం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి మొదలవ్వగా, మణిపుర్ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు బట్టాయి. దీంతో మళ్లి రెండు గంటలకు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైనప్పటికీ, మణిపూర్ అంశంపై ప్రతిపక్ష పార్టీలు వెనక్కి తగ్గకపోవడంతో రెండు సభలూ శుక్రవారానికి వాయిదా పడ్డాయి.

# హెచ్చరికలు

≫ రణ నుంచి మోస్తరు వానలు కురుస్తాయి. వానలు పడని చోట చలితో కూడిన మంగు వాతావరణం ఉంటుంది. ఎపిలోని ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు.గుంటూరు,అల్లూరి సీతారామరాజు జిల్లా అత్యధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.ఈ సమయంలో గంటకు 40 నుండి 55 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని ఐఎండి తెలిపింది.

# హైకోర్టుకెళుతున్న సర్కార్

≫ కించపరిచేలా , అవమానకరమైన, విషపూరిత వ్యాఖ్యలను ప్రభుత్వం తీవ్రంగా తీసుకుంది. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థపై పవన్ వ్యాఖ్యలు పరువు నష్టం కలిగించేలా ఉన్నాయని వలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఆత్మీయులకు స్వచ్ఛంధంగా సేవలందించే తమను పవన్ సంఘం విద్రోహశక్తులతో పోల్చారంటూ రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్లు ఆందోళనకు దిగారు. విజయవాడలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పోలీస్‌స్టేషన్‌లో కేసు కుడా నమోద్చైంది.ఈ క్రమంలో ఎపి ప్రభుత్వం వలంటీర్లలో ఆత్మ విశ్వాసం కల్పించే దుకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. ఇందు కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాలనుకుంటుంది. ఈ విషయంలో అన్ని ఆధారాలతో పకడ్బందిగా ప్రభుత్వం న్యాయస్థానానికి సమర్పిస్తోంది.

## వారం - వర్జ్యం

**21-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి

చవితి పూర్తి; మఖ మ.12-01

వర్జ్యం రా.08-50 ల 10-35

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

≫ గోదావరిలోకి వదులుతున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి అంటె గోదావరి క్యాచ్‌మెంట్ ఏరియాలో కుంభవృష్టి కారణంగా వరద ఉధృతి మరింతగా పెరిగింది.భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది.భద్రాచలం వద్ద గోదావరిలో 9లక్షల 36వేల 996 క్యూసెక్కుల వరదనీరు దిగువకు వెళ్తుంది.పోలవరం వద్ద సైతం 48 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారు.గోదావరి నది నీటిమట్టం భద్రాచలం వద్ద 43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారి చేశారు.భద్రాచలం దిగువన కిన్నెరసానితో పాటు ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు మండలంలోని కొత్తూరు ప్రాజెక్టు నుండి రుద్రంకోట వద్ద భారీగా వరదనీరు వచ్చి గోదావరిలో కలుస్తుంది.దాంతో కూనవరం వద్ద శబరి,గోదావరి సంఘమ ప్రాంతంలో వరదనీటి ఉధృతి పెరుగుతుంది. తెలంగాణాలోని కోమరంభీం, ఆసీఫబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి,మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు భారతవాతావరణ శాఖ, వాతవరణ కేంద్రం భేగంపేట,హైద్రాబాద్ వారు హెచ్చరికలు జారిచేశారు. గోదావరి ఎగువన ఉన్న శ్రీరామ్‌సాగర్, కడెంద్యాం, శ్రీపాద ఎల్లంపల్లి, కాళేశ్వరం, కంతనపల్లి, దుమ్ముగూడెం తాలిపేరు ప్రాజెక్టుల్లో వరద ఉధృతి గంట గంటకు పెరుగుతుంది.వారం రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగవచ్చని వాతవరణశాఖ సూచిస్తుంది. శబరి ఎగువప్రాంతాల్లో అంటె ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లోని చాలా ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 38 అడుగులు దాటింది.దాంతో లోతట్టు ప్రాంతా ప్రజలు ఈనెల 23వ తేది వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.గోదావరి-శబరి నదుల ఉధృతి కారణంగా పోలవరం ముంపు మండలాలైన చింతూరు.ఎటపాక,వి.ఆర్.పురం,కూనవరం మండలాల్లోని అనేక గ్రామాలను కలిపే రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.గోదావరి-శబరి నదుల్లో వరదనీరు వాగుల్లోకి ఎగబాకటంతో రహదారులపై ఉన్న చిన్న చిన్న కాజ్‌వేలు,వంతెనలు నీటమునిగాయి. చింతూరు నుండి ఒరిస్సాను కలిపే రహదారితో పాటు చింతూరు వి.ఆర్.పురం మండలాల మధ్య రహదారులు నీటమునిగి రవాణా సౌకర్యం నిలిచిపోయింది.గత నాలుగు రోజుల క్రితం వరకు గోదావరి,శబరి నదుల్లో పెద్దగా నీరు లేకపోవటం,వర్షాలు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవటంతో ఈ ఏడాది ముంపు భయం లేనట్టె అని లోతట్టు ప్రాంతాల ప్రజలు భావిస్తున్న తరుణంలో బంగాళాఖాతంలో అల్పపీడినం ఏర్పడటంతో పాటు ఉపరితల ఆవర్తనం ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ మీదుగా కేంద్రికృతం కావటంతో నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుంది.రెండు రోజుల వ్యవధిలోనే గోదావరి-శబరి నదుల్లో వరద ఉధృతి ప్రమాదకర స్థాయికి పెరిగిపోవటంతో గత ఏడాది వరదలను తలచుకోని ఇక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఒరిస్సాలో భారీ వర్షాల కారణంగా శబరినదిలో వరద ఉధృతి పెరుగుతుంది.శబరికి ఉపనది అయిన సీలేరునదిపై ఎపి-ఒరిస్సాలో అనేక ప్రాజెక్టు ఉన్నా వాటిలో ఇంకా ఆశించిన స్థాయిలో నీరు నిండలేదు.జోలపుట్ పూర్తి సమర్థ్యం 34.27 టియంసిలు కాగా ప్రస్తుతం 2.8340టియంసిలు మాత్రమే ఉంది.బలిమేల ప్రాజెక్టు పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 127.50టియంసిలు కాగా ప్రస్తుతం 16.8500టియంసిలు మాత్రమే నీరు నిల్వఉంది.గుంటవాడ జలశయం నిల్వసామర్థ్యం 4.33టియంసిలు కాగా ప్రస్తుతం 0.9396టియంసిలు మాత్రమే ఉంది.ఇక డొంకరాయి డ్యాం పూర్తి సాఆమర్థ్యం 16.51టియంసిలు కాగా ప్రస్తుతం 2.8968 టియంసిలు మాత్రమే ఉంది.కాబట్టి సీలేరు వైపు నుంచి భారీ స్థాయిలో శబరి నదిలో వరద వచ్చే అవకాశం లేదు.కాబట్టి గోదావరికూడా మరో నాలుగైదు అడుగులు మాత్రమే పెరిగే అవకాశం ఉండటంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారిచేసినా ప్రస్తుతానికి ప్రమాదం లేనట్టె.అయినా ప్రజలు అధికారులు మాత్రం వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**వృషభం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**మిథునం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వృథా ఖర్చులు అధికం. ఆలోచనలు అస్థిరం.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళన చెందుతారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. క్రయ-విక్రయాలు ఆర్థికంగా బాగుంటాయి.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 171, పేజీలు : 12 వెల : 6.50

దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోధరలు టాప్!

29 మందితో రాజస్థాన్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ

# డిజిటల్ టెక్నాలజీతో ఉన్నత విద్య

## కృత్రిమ మేధ, ఫ్యూచర్ టెక్నాలజీలకు ప్రాధాన్యం

## 63వేల తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ప్యానల్స్

## డిసెంబరు నాటికి డిజిటైజేషన్ పూర్తి: సీఎం జగన్



**విజయవాడ, జులై20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాల,ఉన్నత విద్యలను అనుసంధానం చేస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పాఠ్య ప్రణాళికలను సమ్మిళితం చేసే దిశలో కార్యచరణ చేపడతామన్నారు.ఉన్నత విద్యలో సంస్కరణలు అత్యంత అవసరమన్నారు. ఫ్యూచర్ టెక్నాలాజీ స్కిల్స్‌పై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను చేపట్టారు.ఇందులో భాగంగా హైపవర్ వర్కింగ్ గ్రూప్‌తో సిఎం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియాలో ఎఐ వంటి వర్టికల్స్ అభివృద్ధి తక్కువగా ఉందన్నారు. వాటిని బోధించే సిబ్బంది కొరతకూడా ఎక్కువగాఉందన్నారు. వీటిని పాఠ్య ప్రణాళికలో భాగం చేయాల్సివుందన్నారు. ఉదాహరణకు ఫైనాన్స్(ఆర్థిక) పాఠ్యంశాన్ని తీసుకుంటే, బీకామ్ కాకుండా మరో వర్టికల్ ఇందులో ఉండదన్నారు.బికామ్ ఫైనాన్స్‌కు సంబంధించిన వర్టికల్స్ అందుబాటులో లేవన్నారు. రిస్క్ మేనేజ్‌మెంట్,అసెట్ మేనేజిమెంట్,రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్‌వంటి అంశాలను కరిక్యులమ్‌లో భాగంగా చేయాలన్నారు.ఎందుకు వీటిని కరిక్యూలమ్‌లో భాగంగా అందుబాటులోకి తీసుకుని రాలేకపోతున్నామంటే, ఈ వర్టికల్స్‌ను బోధించే సిబ్బంది కుడా అందుబాటులో లేకపోవడమే నన్నారు. వీటిని కరిక్యూలమ్‌లోకి తీసుకుని రావడమన్నది ఇక్కడ చాలా ముఖ్యమైన అంశమన్నారు. వర్చువల్ రియాలిటీ,అగ్‌మెంటెడ్ రియాలటీ వంటి అంశాలను కరిక్యూలమ్‌లో చేర్చాలన్నారు. ఇది కేవలం ఒక సంస్థకే పరిమితం కాకుండా పెద్ద సంఖ్యలో స్కూళ్ళు,కళాశాలల్లో ఈ కరిక్యూలమ్‌ను తీసుకుని రావాలన్నారు.ఒక తరంలో వీటిని మనం నేర్పించగలిగితే,ఆయా వర్టికల్స్‌లో మనం నిపుణులనే తయారు చేయగలుగుతామన్నారు.ఈ అంశాలను మన కరిక్యూలమ్‌లోకి భాగంగా తీసుకుని రాలేకపోతే మన పాఠ్య ప్రణాళిక బలపడదన్నారు. అలా కాకపోతే, వెస్టర్న్ వరల్డ్‌తో పోటీ పడలేమన్నారు. ఎపిలో ఇప్పటికే 6వ తరగతి నుంచి క్లాస్ రూమ్‌లో డిజిటలైజెషన్ ప్రక్రియ చేపట్టామన్నారు.ప్రతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 63వేల తరగతి గదులలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ పాఠశాలలన్నింటిలో డిసెంబర్ మాసాంతానికి డిజిటలైజెషన్ పూర్తవుతుందన్నారు. మొదటిదశ నాడు,నేడు పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ఆరో తరగతి పైబడిన తరగతుల్లో ఐఎఫ్‌సీ ప్యానెల్స్ ఏర్పాటుపైన సిఎం జగన్ సమీక్ష నిర్వహించారు.ప్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపైన సిఎం జగన్ ఆరా తీసారు.
ఫ్యానెల్స్ వినియోగంప టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపై సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు. ప్యానెల్స్ ఎలా వినియోగించాలన్న అంశంపై వీడియో కంటెంట్ టీచర్లుకు పంపించాలని సిఎం జగన్ అన్నారు. కంపెనీల ప్రతినిధులు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీలకు శిక్షణ ఇస్తారని,వీరి ద్వారా టీచర్లుకు శిక్షణ ఇస్తామని అధికారులు సిఎం జగన్ తెలిపారు.ఐఎఫ్‌పీలతో పాటు స్మార్ట్ టీవీల వినియోగం, ట్యాబులు,బైజూస్ యాప్‌పైనా టీచర్లుకు శిక్షణకు అందిస్తామన్నారు. నాడు,నేడు రెండో దశ కింద చేపట్టిన పనుల ప్రగతిని ≫2



# మణిపూర్‌పై దద్దరిల్లిన సభ

## పార్లమెంటు ఉభయ సభలు నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, జులై 20:** పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే మణిపూర్ అంశం ఉభయ సభలను కుదిపేసింది. ఆ రాష్ట్రంలో అల్లర్లు, తాజా ఘటనలపై చర్చించాలని విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో రెండుసార్లు స్వల్పవ్యవధి వాయిదా వేసినప్పటికీ, సభ్యులు మళ్లీ ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయసభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ వాయిదా అనంతరం ర్యాసభాపక్ష నేత పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. వారి ప్రవర్తన చూస్తుంటే సభ సజావుగా నడవకూడదనే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు.
మణిపూర్ సంఘటనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉందని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు సభా కార్యకలాపాలను అడ్డుకున్నాయని అన్నారు. మరోవైపు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగిప్రారంభం కాగానే 'మణిపూర్-మణిపూర్, మణిపూర్-కాలిపోతోంది' అంటూ ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేశాయి. స్పీకర్ ఎంత చెప్పినా సభ్యులు శాంతించకపోవడంతో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ, మణిపూర్ అంశంపై ఇరు సభల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయం స్పష్టం చేసిందన్నారు. చర్చలు ప్రారంభమైన తర్వాత దీనిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పూర్తి వివరణ ఇస్తారని అన్నారు. ఈ చర్చకు సంబంధించిన సమయాన్ని స్పీకర్ నిర్ణయిస్తారని ప్రహ్లాద్ జోషి వెల్ల ≫2




# జాబిల్లికి చేరువగా చంద్రయాన్

**శ్రీహరికోట, జులై 20:** అంతర్జాతీయ చంద్ర దినోత్సవంరోజు చంద్రయాన్ 3 ఉపగ్రహం చంద్రకక్ష్యకు మరింత చేరువగా మళ్లింది. అమెరికాకుచెందిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై మొదటిసారి కాలుమోపిన జులై 20వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా మూన్‌డేగా జరుపుకుంటున్నారు. మన ఇస్రో శాస్త్రవేత్తలు గురువారం నాడే చంద్రయాన్3 నాలుగవ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేసారు. ప్రస్తుతం నాలుగోరౌండ్‌లోకి ప్రవేశించిన ఉపగ్రహం 71,650 కిలోమీటర్ల పేరనీజీ దూరంలోఉంది.
ఈనెల 14న శ్రీహరికోటనుంచి చంద్రయాన్3ని ప్రయోగించారు. ఆరురోజులవ్యవధిలోనే చంద్రయాన్-3 ఊహిం చని రీతిలో చంద్ర కక్ష్యకు దూసుకువెళ్లడంతో ఇస్రోశాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 25న ఐదోసారి కక్ష్యపెంపును ఇస్ట్రాక్ కేంద్రంనుంచి ఇస్రో అధికారులు మళ్లీ చేపట్ట నున్నారు.

**ఆదిత్య ఎల్-1 ప్రయోగానికి సిద్ధమవుతున్న షార్**

శ్రీహరికోట నుంచి ఆగస్టులో ఆదిత్య ఎల్-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపేందుకు శాస్త్రవేత్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరికోటకు పిఎస్ఎల్‌వి పరికరాలను కూడా తీసుకొచ్చారు. ఇప్పటికే పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై ప్రయోగానికి సిద్ధంగా ఉంది. దీని ద్వారా సింగపూర్ ఉపగ్రహాలను ప్రయోగించనున్నారు. ఇది జరిగిన తర్వాత ఆగస్టు 23 లేదా 24 తేదీలలో చంద్రయాన్-3 ≫2

# మణిపూర్‌లో దారుణం

## వివస్త్రలను చేసి ఇద్దరు మహిళల ఊరేగింపు

## కుకీ, మైతీ తెగలమధ్య నలుగుతున్న సామాన్య పౌరులు

## రక్షించుకోడానికి వెళ్లిన కుటుంబంలోని మహిళలపై లైంగిక దాడి



**ఇంఫాల్, జులై 20:** జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు మహిళలను కొందరు పురుషులు నగ్నంగా ఊరేగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వీడియోపై రాజకీ, సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విడియో వైరల్ అవడంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహించింది. శాంతి భద్రతలు, ఇతర కారణాల దృష్ట్యా ఈ వీడియోలను తక్షణమే తొలగించాలని ట్విట్టర్‌తో సహా ఇతర సామాజిక మాధ్యమ సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. 'ఘటనపై దర్యాప్తు జరుగుతున్నందున సామాజిక మాధ్యమాలు భారత చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలి' అని కేంద్రం పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ట్విట్టర్‌పై కేంద్రం చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సంఘటన పూర్వాపరాలిలా ఉన్నాయి. మణిపూర్ లోయప్రాంతాల్లో గత మే 3వ తేదీ మైతీ మెజార్టీ ఉన్న ప్రాంతంలో కుకీలకు కొండ ప్రాంతాల్లో మెజార్టీ ఉంది.
రెండునెలలుగా ఈరెండుతెగలమధ్య హింసకొనసాగుతున్న సంగతితెలిసిందే. హింసనుంచి తప్పించుకోడానికి ఒక కుటుంబం సమీపంలోని అరణ్యంలోకి వెళ్లేందుకు బయటికి వచ్చింది. ఈలోపే మే 4వ తేదీన రెండు తెగలమధ్య మళ్లీ హింస రాజుకుంది. ముగ్గురు మహిళలు, 50 ఏళ్ల వ్యక్తి, 19 ఏళ్లకుమారుడు, 21 ఏళ్లకుమార్తె మరో ఇద్దరు మహిళలు ఈ గ్రూపులో ఉన్నారు. 42 ఏళ్లు, 52 ఏళ్ళ మహిళలపై దుండగులు చుట్టుముట్టి వారిని హింసించారు. నాంగ్‌పాక్ సెక్మాయి పోలీస్ స్టేషన్‌పరిధిలోనే ఈ దాడిజరిగింది. పోలీస్‌స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలోనే వెయ్యి మందికిపైగా ఉన్న గుంపు దాడికి పాల్ప ≫2



చింతూరువద్ద నిండుకుండలా శబరి



సిద్ధంగా ఉన్న లాంచీలు

# గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

- భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే ప్రమాదం
- లోతట్టు ప్రాంతాలకు పొంచి ఉన్న ముంపు ముప్పు
- మండలాల్లో జలదిగ్బంధంలో రహదారులు

**చింతూరు, జులై 20 ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. తెలంగాణాలోని మేడిగడ్డ (లక్ష్మిబ్యారేజ్)లోకి మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాల నుండి 6,02,400 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుం డటంతో 65 గేట్లను ఎత్తి అదే స్థాయిలో వరద నీటిని గోదావరి నదిలోకి వదులుతున్నారు. తాలిపేరు ప్రాజెక్టులోకి దాదాపు లక్ష క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లో ఉండటంతో 24 గేట్లనుఎత్తి 99600క్యూసెక్కుల నీటిని ≫2

# వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు

**విజయవాడ, జులై20, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా తీర ప్రాంతాన్ని అనుకుని వాయవ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) ఈ విషయాన్ని వెల్లడించింది.దీని ప్రభావంతో 72 గంటల వ్యవధిలో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా ఒడిశా తీరం వెంబడి నెమ్మది పయనిస్తుంది.ఈ సమయంలోనే నైరుతి రుతు పవన ద్రోణి స్థిరంగా కొనసాగుతుందని ఐఎండి తెలిపింది.ఈ క్రమంలో ఎపితోపాటు తెలంగాణకు భారీ వర్ష సూచన ఉంది. ఈ పరిస్థితి దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాగల 5రోజుల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో అక్కడక్కడభారీవర్షాలు. మిగతాచోట్ల సాధా ≫2

# లక్కీడిప్ టిక్కెట్లకు ఆన్‌లైన్ చెల్లింపులు

## పేలింక్ ఎస్ఎంఎస్‌తో రసీదులు

## సామాన్య భక్తులకు సులభతర సేవలు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని సామాన్యభక్తులు కూడా తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరుడ్ని మరింత దగ్గరగా దర్శించుకునే భాగ్యం కల్పిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానమ్ తీసుకువచ్చిన ఆఫ్‌లైన్ లక్కీడిప్ విధానంలో సేవాటిక్కెట్ పొందిన భక్తులు ఇకపై ఆన్‌లైన్‌లో "పేలింక్"ఎస్ఎంఎస్ ద్వారా నగదు చెల్లించే సదుపాయాన్ని టిటిడి అందుబాటులోకి తెచ్చింది. లక్కీడిప్‌లో ప్రతిరోజూ ఆయారోజులకు సంబంధించి కేటాయించే సేవాటిక్కెట్లను పొందిన భక్తులు అదేరోజు రాత్రి 8గంటల లోపు సిఆర్‌ఒ వద్ద కౌంటర్‌లోనే నగదు చెల్లించి టిక్కెట్ పొందాల్సి ఉంది. దీనివల్ల అదృష్టం కొద్దీ సేవా టిక్కెట్ పొందిన భక్తులు సకాలంలో టిక్కెట్ తీసుకోకపోతే రద్దవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఈ విషయంపై పలువురు సామాన్యభక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సూచనలను పరిగణనలోనికి తీసుకున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సామాన్య భక్తులకు మరింత సులభతరంగా లక్కీడిప్ సేవా టిక్కెట్లు పొందడానికి నూతన విధానాన్ని అమలుచేసేలా నిర్ణయించారు. ఈ మేరకు తిరుమలలోని సిఆర్‌ఒ ప్రాంగణంలో వున్న ఆఫ్‌లైన్ లక్కీడిప్ సేవాటిక్కెట్ల కౌంటర్ వద్దకు భక్తులు రావలసిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే ఆ సేవా టిక్కెట్ ధరను చెల్లించి టిక్కెట్ ప్రింట్ తీసుకుని మరుసటిరోజు ఉదయం సంబంధిత సేవకు హాజరయ్యేలా మార్గం సుగమం చేశారు. నూతన విధానం సామాన్యభక్తులకు మరింత సులభతర సేవగా మారింది. తిరుమలలోని సిఆర్‌ఒ కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ సుప్రభాతం, కల్యాణోత్సవం, సహస్ర దీపాలంకారసేవ, డోలోత్సవం సేవలకు పరిమితంగా ఆయా రోజుల్లో లభ్యతను బట్టి టిక్కెట్లు విడుదల చేస్తారు. ఇక వారాంతపుసేవలైన మంగళవారం అష్టదళపాదపద్మారాధన, గురువారం తిరుప్పావడ, శుక్రవారం అభిషేకం, మేల్‌ఛాట్ వస్త్రం సేవా టిక్కెట్లు కూడా 2,3వరకు అందూబాటులో ఉంటాయి. ఇలా ఈ టిక్కెట్లు పొందేందుకు భక్తులు ఉదయం 9గంటల నుంచే సిఆర్‌ఒ ప్రాంగణంలో కౌంటర్ వద్ద బారులుతీరి నిలబడుతారు.

**సామాన్యభక్తుడికి నూతన విధానం మరింత సులభతరం:**

ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు కూడా మరింత దగ్గరగా వీక్షించే భాగ్యం కల్పిస్తూ తిరుమల కొండపై సిఆర్‌ఒ ప్రాంగణంలో ఆఫ్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో ప్రతిరోజూ పలు రకాల సేవా టిక్కెట్లను విడుదల చేస్తారు. ఇందుకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తిరుమలకు వచ్చిన భక్తులు ఎలాంటి సిఫార్సుపొందకుండా నేరుగా తమ ఆధార్‌కార్డును ఆధారంగా చూపించి కౌంటర్‌లో భక్తుడి వేలిముద్ర,ఫోటోఐరిస్,మొబైల్ నంబర్ ద్వారా సేవాటిక్కెట్‌కు పేర్లు నమోదు చేసుకుంటారు. వందలసంఖ్యలో భక్తులు ఇక్కడ రోజూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుంటారు. ఈ ≫2

# జనసేనానిపై హైకోర్టుకెళుతున్న సర్కార్

## వలంటీర్ వ్యవస్థపై వ్యాఖ్యల ఫలితం

**విజయవాడ,జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** వలంటీర్ల వ్యవస్థపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేసిన తీవ్ర వ్యాఖ్యలపై కోర్టుకు వెళ్లాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్ ఉత్తర్వులు జారీ చేసారు. ఏలూరులో ఈ నెల 9న వలంటీర్ల వ్యవస్థపై తీవ్ర స్థాయిలో అభియోగాలు చేసారు. దీనిపై 1973 క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. వలంటీర్లపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు సంబంధిత కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేయాలని పిపికి ఆదేశాలు జారీ చేసింది. వలంటీర్లలోని మహిళలను ≫2



గురువారం ప్రొద్దుటూరులో అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రులు ఆదిమూలపు సురేష్,తానేటి వనిత

# విద్యారంగంలో సంస్కరణలు

## మనబడితో మారిన రూపురేఖలు

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

## మంత్రులు తానేటి వనిత, ఆదిమూలపు సురేష్

**ప్రొద్దుటూరు, జులై 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకమైన పాలన అందిస్తూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర హోం శాఖా మంత్రి తానేటి వనిత మున్సిపల్ శాఖా మంత్రి మరియు జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్‌లు పేర్కొన్నారు. గురువారం కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో స్థానికఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మరియు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నాడు ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని పారదర్శకంగా నేరుగా ఇంటి ముంగిటకే చేర్చిన ఘనత సిఎం జగన్‌కేదక్కుతుందన్నారు. రాష్ట్రం ≫2

# చైనా అధ్యక్షుడిని కలిసిన 100 యేళ్ల అమెరికా మిత్రుడు

వార్త

నీ స్నేహితుల్ని నువ్వు చులకన చేయకు. అలానే నీవు కూడా వారికి చులకన అవ్వకు.

-ఫుల్లర్

# ప్రశ్నపత్రాల వ్యాపారం!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు. కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులై కోట్లకు పడగెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యా రంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇంకొక పక్క ఉద్యోగాలకు జరిగే పరీక్షాపత్రాలు కూడా లీక్ కావడంతో లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని, ప్రశ్నపత్రాలు సంపాదించుకొని,పరీక్షల్లో కొందరు విద్యార్థులు, ఉద్యోగార్థులు అందలం ఎక్కిపోతుంటే దళారులు కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు. వాల్యుయేషన్‌లో మార్కులు వేయించుకొని కొందరు, ఏకంగా జవాబుపత్రాలనే మార్చివేసే ప్రయత్నంలో మరికొందరు ఇలాఎవరికి ఎక్కడవీలైతే అక్కడ అక్రమాలకు పాల్పడేందుకు ఆరాటపడుతుండడంతో రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈ పరీక్షలు, ఆ పరీక్షలు అనికాదు దేశవ్యాప్తంగా ఎన్నో పరీక్షా ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్న విషయం వెలుగు చూసింది. గత ఏడెనిమిదేళ్లలో దేశవ్యాప్తంగా డెబ్బైకి పైగా లీకేజీలు కావడంతో దాదాపు కోటిన్నరమంది విద్యార్థులు, నిరుద్యోగులు బాధితులైనట్లు అంచనావేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక పరీక్షలకు సంబంధించి రాజస్థాన్‌లో గత దశాబ్దకాలంలో ఇరవైఆరుసార్లు ప్రశ్నపత్రాలు కొందరు దళారులు అమ్ముకున్నట్లు వెలుగుచూసింది.ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, బీహార్ లాంటి రాష్ట్రాల్లో పోటీ పరీక్షాపత్రాలు ఎన్నో లీక్‌అయ్యాయి. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే కొందరు ఉద్యోగులే పరీక్షాపత్రాలను అమ్ముకున్నారనే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు నాలుగున్నర లక్షల మందికిపైగా హాజరైన గ్రూప్-1 ప్రిలిమ్స్,ఎఈ, ఎఈఈ,డిపిఒ తదితర పరీక్షలు ప్రభుత్వం రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించాల్సి వచ్చింది. ఆదిలో ఈ ప్రశ్నపత్రాల లీక్ కొందరికే పరిమితమైందని భావించినా దర్యాప్తు సంస్థలు తవ్వేకొద్దీ విస్తరిస్తున్నది. ఇప్పటివరకు దాదాపు వంద మందినిపైగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో లోతుకువెళ్లే కొద్దీ ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తున్నాయి. విదేశాల్లో ఉన్నవారు కూడా ఈ ప్రశ్నపత్రాలు అందుకొని పరీక్షలు రాసేందుకే అక్కడ నుండి వచ్చి రాసివెళ్లారంటే ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు.ఈ పరీక్షాపత్రాల వ్యాపారంలో కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఇవేకాదు రైల్వే రిక్రూట్‌మెంట్‌కు సంబం ధించిన ప్రశ్నపత్రాలు లీక్ అయిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇక విద్యార్థుల భవిష్యత్‌కు కీలకమైన ఎంసెట్ పరీక్షాపత్రాలు ఎన్నిసార్లు లీక్ అయ్యాయో చెప్పలేం. నిరుద్యోగులకు సంబంధించిన అనేక ప్రశ్న పత్రాలు లీక్ అవుతున్నాయి. అయితే ఇవి లీక్ అయినట్టు వెలుగుచూస్తున్న సందర్భాల్లోనే ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడం, రద్దుచేయడం లాంటివి చేస్తున్నది. ఎంతోమంది నిరుద్యోగులు, విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతున్నది. ఏ పార్టీ అధికారంలోఉన్నా, ఎవరు పాలనాపగ్గాలు చేపట్టినా ఈ పరీక్షల నిర్వహణలోమాత్రం అవకతవకలు నివారించలేకపోతున్నారు. ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. ప్రశ్నపత్రాల జవాబులను కంఠస్తం చేసిన ప్రబుద్ధులు ఎలాంటి కష్టం లేకుండా ఉద్యోగాలు సంపాదించుకుని పైకివెళ్లిపోతుంటే సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన మెరికల్లాంటి విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించక తప్పదు. నిత్య అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానండబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం అత్యంత దురదృష్టకరం.పరీక్షల్లోఅక్రమాలు విద్యారంగ ప్రమాణాలతోపాటు దేశాభివృద్ధికి కూడా గండి కొడుతున్నాయనేది కాదనలేని వాస్తవం. ఇందుకు దళారులను మరెవరినో నిందించేకంటే పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేని పాలకపెద్దలను తప్పుపట్టాలి. తమకళ్లముందే కొందరు దళారులు అతిస్వల్పకాలంలో కోట్లకు పడగెత్తడం చూసి ఆ ఉన్నతి తాము కూడా సాధించాలనే ఆశ పెరగడం సహజం. ఆ ఆశ అత్యాశగామారి దురాశగా రూపాంతరం చెందినప్పుడు ఇలాంటి అక్రమాలకు అదుపు ఉండదు. అందుకే వారిని విమర్శించేకంటే ముందు ఈ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వేలాది రూపాయల జీతం తీసుకుంటున్న అధికారులను నిలదీయాలి. ప్రభుత్వం కళ్లుతెరిచి ఈ దోపిడీని అరికట్టేందుకు నడుం కట్టాలి. అన్ని పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి. అక్రమాలకు బాధ్యులైన వారిని ఉద్యోగాల నుంచి తొలగించడమేకాకుం డా క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు,వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియచేయాలి. ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులతో పరీక్షాపత్రాలు కొని అందలమెక్కాలనుకునే ఆశపడేవారికి, ప్రశ్నపత్రాల వ్యాపారంచేసేవారికి భయం ఉండదు. రాత్రికిరాత్రే ఈ పరీక్షాపత్రాల వ్యాపారంలో కుబేరులు కావాలనుకునే దళారుల దురాశలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ప్రశ్నపత్రాల తయారీ, వాటి భద్రత, పరీక్ష నిర్వహణకు సంబంధించి పటిష్టమైన వ్యవస్థను రూపొందించడంతోపాటు విస్పష్ట విధివిధానాలు కూడా రూపొందించాలి.


---

పరికరాలు తుప్పుపట్టినట్లే మనసు కూడా తుప్పుపడుతుంది. అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.



ఎథెల్ ఆర్ఏజ్

ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది.



లా ఎస్ట్రేంజ్

---

# ప్రజావాక్కు



## ధరలను తగ్గించండి

ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు ఠారెత్తిస్తున్నాయి. కూరగా యల ధరలు అయితే కొండెక్కి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల వారు ఏమి కొనలేని, తినలేని పరిస్థితి ఏర్పడింది. బియ్యంనుంచి పప్పుల వరకూ అన్ని ధరలు అమాంతం పెరిగిపోవడంతో వంటింటికి ఆ సెగ తగులుతోంది. సంపాదించిన మొత్తం కూరగాయలు, నిత్యావసరాలకే వెచ్చించాల్సి వస్తుండడంతో రోజు గడవడమే కష్టంగా మారుతోంది. ఇకరోజువారి కూలీల పరిస్థితి మరింత దారుణంగా మారింది. మధ్యతరగతి వారి సంపాదన అంతా ఇల్లు గడవడానికే సరిపోతుండగా, ఇక పిల్లలచదువులు, వైద్యం ఖర్చులకు ప్రతి నెలా వారు అప్పులు చేయాల్సివస్తోంది. రైతు బజారులు సగంఖాళీగా దర్శనమిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణం స్పందించి రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లద్వారా కూరగాయలు, నిత్యావసర సరుకులు విక్రయించడంతోపాటు ఇష్టారాజ్యంగా ధరలుపెంచేస్తున్న వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## భయప్రదర్శన

జాతీయస్థాయిలో వివిధపార్టీలు రెండు గ్రూపులుగా భయప్రదర్శన చేయడం తాజావార్త.ఎదుటి వారిదే భయప్రదర్శన, తమది మాత్రం బలనిరూపణ అనిఎవరికి వారు అనుకోవచ్చు. కాగా ఇరువురిదీ ఒకే తరహా ప్రదర్శన. అయితే ఎక్కువ భయం ఎన్డీయేది కావొచ్చు. ఎందుకంటే 2019 నుండివారు ఇంతవరకూ ఇలా కలిసి గ్రూప్ ఫొటో దిగిందే లేదు. ఎంతసేపూ బిజెపి సోలో పర్ఫార్మెన్స్ కనబడింది. ఎంతమంది వస్తారో రండి మేం ఒంటిచేత్తో ఎదిరిస్తాం తరహాసూపర్ హీరో డైలాగులే ఉండేవి.ఇప్పుడు ఏకాయెకి 38 పార్టీలు అన్నీ కలిసి ఒకే చోట. ఇక రెండో భయప్రదర్శన ప్రతిపక్షాల గ్రూపుది. 26 పార్టీలు కలిసి రెండోసారి బెంగళూరులో కలిశాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## మొక్కలు నాటాలి

ప్రస్తుతంప్రపంచ జనాభావిపరీతంగా పెరిగిపోయింది. జనాభా పెరిగిపోవడంవల్ల నివాసాలు,పంటపొలాలు ఏర్పాటు చేసుకోవడానికి, విలువైన ఖనిజాల కోసం గనుల తవ్వకం మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం చెట్లను నరికి వేయడం వలన అడవులు కుదించుకుపోతున్నాయి. ఇలాంటి అనర్థాలు జరగకముందే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా కనీసం ఒక్కొక్కరు వంద మొక్కలైన నాటాలి.

-సురేష్, ఖానాపురం, కర్నూలు

## ఉపాధ్యాయుల సమస్యలు తీర్చండి

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లోఉన్నాయి. నూతన పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి.ఐఆర్ ప్రకటించాలి. పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.బదలీలు, ప్రమోషన్లు వెంటనేకల్పించాలి. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలి. 317 జీవోతో స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఒకేసారి కాకున్నా, కనీసం దశలవారీగానైనా సరే స్థానిక జిల్లాల బదలీకి ఉత్తర్వులు జారీ చేయాలి. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలుచేయాలి. సంపాదిత సెలవుల నగదు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, పిల్లలఫీజురాయితీ, జిపిఎఫ్ అడ్వాన్సులు, పాక్షిక విత్‌డ్రాయల్స్ తదితర బిల్లులు నెలలు దాటినా శాంక్షన్ కావడం లేదు. ఈ-కుబేర్‌లో బిల్లులు పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే మంజూరు చేయాలి. నగదు రహితవైద్యం అందించేందుకు జారీచేసిన హెల్త్‌కార్డ్స్ ఎందుకూ పనికి రాకుండాపోయాయి. ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## జెండా.. అజెండా!

తెలంగాణ రాష్ట్రంలోని 119నియోజకవర్గాలకు 2024లో ఎన్నికలుజరగనున్నాయి. రాష్ట్రంలోఉన్న జాతీయస్థాయి రాజకీయ పార్టీలు, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు రాబోయే ప్రభుత్వం మాదంటే మాదని అంచనా వేసుకుంటున్నాయి.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అభ్యర్థుల కోసం ఆయా పార్టీల ప్రణాళికలు అజెండాలు రూపొందిస్తున్నాయి. కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకితీసుకుని అందులో కొంత మంది దగ్గరనుంచి మేనిఫెస్టోలు రూపొందిస్తున్నాయి. పాత సంక్షేమ పథకాలను సమీక్షిస్తూ కొన్నింటిని రద్దు చేస్తూ మరికొన్నింటిని మారుస్తూ రూపొందిస్తున్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగికదాడులు, కిడ్నాప్‌లు,యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకు చెందిన మహిళలెన్నో అవమానాలకు గురవుతున్నారు. అధికార పార్టీకే చెందిన దళిత, గిరిజన మహిళా సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు వివక్షకు గురవుతున్నారు. మరోవైపు తగినంత మంది పోలీసు సిబ్బంది లేక నేరాలను అదుపుచేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.రఘురామ్, నల్గొండజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

---

# సాంకేతిక నైపుణ్య శిక్షణతోనే అభివృద్ధి సాధ్యం!

**చైనా ఈరకంగా అమెరికా, బ్రిటన్,వంటి దేశాలను అధిగమించి అగ్రపథాన పరుగులు పెడుతుంది అంటే కారణం సాంకేతికపరమైన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం వల్లనే. జపాన్‌కి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడినా కదురుకుని నిలబడిదంటే కారణం ఆ దేశం సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను పాఠశాల దశనుండే అన్వయం చేస్తూ విద్యా బోధన చేస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీదొరకని వారిని గుర్తించి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతకి శిక్షణను అందించగలిగితే భారత్ అగ్రపథాన దూసుకెళ్లడం ఖాయం.**

గంప శ్రీనివాస్

ఏ దేశమైనా అభివృద్ధి పథంలో పయనించాలంటే ఆ దేశం ఆర్థికంగా, సామాజికంగా వృద్ధి సాధించాలి. దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే యువత అన్ని రంగాలలో ముందు ఉండాలి. యువకులు అందివచ్చిన అవకాశాలను పుణికిపుచ్చుకుని, దేశాభివృద్ధిలో పాలుపంచుకున్నప్పుడు దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది అనేది నిర్వివాదాంశం. యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసి తద్వారా స్వయం సమృద్ధి, సాధికారత కల్పించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలనే సంకల్పంతో ఐక్యరాజ్యసమితి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ అంశాన్ని గుర్తించాలని సూచించింది. నైపుణ్యాలను అభివృద్ధి పర్చుకునేందుకు యువకులకు శిక్షణ కల్పించి ప్రోత్సాహకాలు కల్పించాలని సూచించింది. ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన భారతదేశం సైతం అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. 2023 సంవత్సరానికి గాను 'పరివర్తనాత్మక భవిష్యత్తు కోసం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, శిక్షకులు, యువతను' అను నేపథ్య అంశంతో ముందుకు రావడం జరిగింది. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపాధ్యాయులలో, శిక్షకులలో మార్పు తీసుకురావాలని భావించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. కొవిడ్ అనంతర పరిణామాల్లో భాగంగా యువతకి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి ప్రధాన మంత్రి కౌశల్ వికాస యోజన అనే కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రధానమంత్రి కౌశల్ కేంద్రాలను ఏర్పాటు చేసి నైపుణ్యాలను అభివృద్ధి పరిచేందుకు శిక్షణను ఇస్తుంది. దేశంలోని 37 నైపుణ్య రంగ సంస్థలు, 33 జాతీయ నైపుణ్యశిక్షణా కేంద్రాలు, సుమారు 15వేల ఐటిఐలు యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసేందుకు జాతీయ నైపుణ్య అభివృద్ధి సంస్థలో నమోదు చేసుకుని నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. అందరికీ సరైన ఉపాధి అవకాశాలను కల్పించి తద్వారా ఉత్పాదకతను పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పైలట్ ప్రాజెక్టు దశలో 8 రాష్ట్రాల్లో 13 పారిశ్రామిక క్లస్టర్‌లను ఏర్పాటు చేసి తద్వారా అప్రెంటిషిప్‌ను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 13,394 మంది అధికారులకు శిక్షణ ఇచ్చింది. కర్మయోగి ప్రారంభ్ పోర్టల్ ద్వారా నూతనంగా విధుల్లో చేరిన వారికి వృత్తిపరమైన నైపుణ్యాలు వృద్ధి చేసేందుకు సుమారుగా 400 ఆన్‌లైన్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. జమ్మూకాశ్మీర్‌లోని యువత ఉపాధి లేకపోతే తీవ్రవాదం పెరుగుతుందని భావించి ఉడాన్ పథకం ద్వారా పారిశ్రామిక నైపుణ్యాలను వృద్ధి చేయడానికి కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌డిసి కృషి చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా జమ్మూకాశ్మీర్‌లో అనతికాలంలోనే 24వేల ఉద్యోగాలను కల్పించారు. ఐఐఎంసిల ద్వారా ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కొరతను గుర్తించి అసంఘటిత రంగాలలోని కార్మికులకు శిక్షణ ఇప్పించి ఒమన్, యూఏఈ, ఖతార్ వంటి దేశాలలో ఉపాధి కల్పించడం జరుగుతుంది. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా అనేక అంకుర సంస్థలకు అంకుర్పారణ జరిగి విశేషమైన ఉత్పాదకత పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి టాస్క్ తెలంగాణ అకాడెమీ ఫర్‌స్కిల్ అండ్ నాలెడ్జ్ అనే కార్య



క్రమం ద్వారా యువతకి నైపుణ్యాలను అభివృద్ధి పరిచే కార్యక్రమానికి 2014లో శ్రీకారం చుట్టి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. తెలంగాణ ఎంటర్‌పెన్యూర్షిప్ అనే ప్రోగ్రాంను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, టాస్క్ కలిసి నిర్వహిస్తూ యువతలో నైపుణ్యాలు అభివృద్ధి చేయడానికి వారు అంకుర సంస్థలు ఏర్పాటు చేసుకోవడానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది. మార్కెట్‌లో ఒకవైపు ఉద్యోగాలకు పోటీ పెరుగుతోంది. మరోవైపు పారిశ్రామిక రంగాన్ని నైపుణ్యాల లేమి వెన్నాడుతోంది. ఈ నేపథ్యంలో డిగ్రీ చదువుతున్న యువత ప్రత్యేక నైపుణ్యాలను సొంతం చేసుకోవడానికి ప్రభుత్వం కొత్త కోర్సులు ప్రవేశపెట్టింది. యువతకు కొలువులు దక్కకపోవడానికి కారణం విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య అనుసంధానం లేమితోపాటు అనుభవపూర్వక అభ్యసనం లేకపోవడమేనని వివిధ సర్వేల్లో వెల్లడయింది. ఈ లోపాలను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంలోని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లతో కలిసి విద్యాశాఖ ఈసారి అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ కోర్సుల్లో చేరిన విద్యార్థులు మూడు రోజులు కళాశాలలో తరగతులకు హాజరవుతారు. మరో మూడు రోజులు ఆ విద్యాసంస్థతో అనుసంధానమైన పరిశ్రమలు, స్టోర్లు, కార్యాలయాల్లో పని చేస్తారు. దీనికి స్టయిఫండ్‌గా నెలకు ఏడువేల నుంచి పదివేల వరకు చెల్లిస్తారు. ఈ కోర్సులకు అనుగుణంగా ప్రత్యేక సిలబస్‌ను రూపొందిస్తున్నారు. మొత్తం 103 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఈ కోర్సులకు అనుమతి ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించగా తొలి విడత నాటికి 39 కళాశాలలే ముందుకు వచ్చాయి. రెండో విడతకు మరికొన్ని పెరగగా మూడో విడతకు వాటి సంఖ్య 64కు పెరిగింది. అందులో ఒయు పరిధిలోనే 33 కళాశాలలు ఉండగా వాటిలో 19 ప్రైవేట్ కళాశాలలున్నాయి. అయితే భారతదేశం దేశవాళీ మార్కెట్‌ను మాత్రమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అవకాశాలను మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనాఉంది. యువరక్తంతో తొణికిసలాడుతూ ఉరకలేస్తున్న యువత భారత్ విశ్వావ్యాప్తంగా ఉన్న డిమాండ్‌కి అనుగుణంగా ముందుకు వెళ్లాలి. యువత వల్లే దేశఅభివృద్ధి సాధ్యపడుతుంది. యువత నైపుణ్యాలు వృద్ధి చేసుకుని అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు వెళితే దేశ పురోగతికి దోహదపడుతుంది. భారతదేశం నైపుణ్యాలను విశేషమైన రీతిలో అభివృద్ధి చేసుకుంటే దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించి సంపన్న దేశాల సరసన నిలవడానికి ఎంతోకాలం పట్టదు. అయితే ఇంకా అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశం నైపుణ్యాల వృద్ధి విషయంలో ఇంకా పురోగతి సాధించాలి. ఇది మన విద్యావిధానంలో భాగమవ్వాలి. వృత్తివిద్యా కోర్సులను పాఠశాల విద్యలోనే సమ్మిళితం చేయాలి. మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్స్‌ని పాఠశాల విద్యతోనే అందించాలి. సృజనాత్మకతతో కూడిన ఆలోచనలతో ముందుకు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు, రాయితీలు కల్పించి వారు పరిశ్రమలు నెలకొల్పేలా ప్రోత్సహించాలి. చిన్న చిన్న దేశాలు సైతం నైపుణ్య శిక్షణ ద్వారా ఏ విధంగా ముందుకు వెళ్తున్నాయి అనేది గమనిస్తే మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఆ దిశగా సరైనస్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందని అనిపిస్తుంది. నేడు చైనా ఈ రకంగా అమెరికా, బ్రిటన్, వంటి దేశాలను అధిగమించి అగ్రపథాన పరుగులు పెడుతుంది అంటే కారణం సాంకేతికపరమైన నైపుణ్యాల శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం వల్లనే. జపాన్‌కి ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడినా కదురుకుని నిలబడిదంటే కారణం ఆ దేశం సాంకేతికతతో కూడిన నైపుణ్యాలను పాఠశాల దశ నుండే అన్వయం చేస్తూ విద్యాబోధన చేస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి హామీ దొరకని వారిని గుర్తించి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించాలి. ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా యువతకి శిక్షణను అందించగలిగితే భారత్ అగ్రపథాన దూసుకెళ్లడం ఖాయం. ●

---

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగేదెప్పుడు?

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు సంవత్సరకాలం నుండి రష్యా, ఉక్రెయిన్ దేశాలు పట్టు వీడటం లేదు. ప్రతీకారజ్వాలలు రేగుతూనే ఉన్నాయి. రెండు దేశాల మధ్య సయోధ్య అనే మాటే వినబడడం లేదు. శాంతికి అన్ని దారులు మూసుకుపోయాయి. ఈ దిశలో ఉక్రెయిన్ తాజాగా వేర్చ్ వంతెనను పేల్చివేసింది. వంతెన పాక్షికంగా దెబ్బతినింది. గతంలో కూడా ఉక్రెయిన్, రష్యా నల్ల సముద్రంపై నిర్మించిన రైలువంతెనను పేల్చివేసినట్లు సమాచారం. దీనికి ప్రతిగా రష్యా,ఉక్రెయిన్‌లోని పలు పట్టణాలను ధ్వంసం చేసింది. వేర్చ్ వంతెనను పేల్చివేసిన ఉక్రెయిన్ చాలా సాహసంతో వ్యవహరించింది. అమెరికా, బ్రిటన్ దేశాల సాయంతో, ఆ దేశాల ఒత్తిడితో ఉక్రెయిన్ ఈ పని చేసి ఉంటుందని భోగట్ట. ఇలా ఈ వంతెనపై దాడి జరగడం ఇది రెండవసారి. అందుకే రష్యా అక్కడ భారీ భద్రతను పెంచింది. అయినా దాడి జరగడం గమనార్హం. ఈ దాడికి రష్యా స్పందించింది. ప్రస్తుతం ఈ వంతెనపై ఎటువంటి రాకపోకలు జరగడం లేదని పేర్కొంది. అసలు వంతెన దెబ్బతినిందా? లేదా అనేది ఇక్కడ ప్రశ్న. రష్యా ఎంతో ప్రతిష్టాకరంగా భావించే ఈ వంతెనను అమెరికా, బ్రిటన్ దేశాలు ఉక్రెయిన్‌కు సాయం అందించడంతో రెండు భారీ పేలుళ్లు జరిగినట్లు తెలుస్తోంది. రష్యా అనుమానించినట్లుగా ఈ కుట్రలో ఉక్రెయిన్‌తోపాటు అమెరికా, బ్రిటన్ హస్తం కూడా ఉన్నట్లు భావిస్తుంది. వంతెన దెబ్బతినడం మా విజయం అని ఉక్రెయిన్ చెబుతోంది. ఇలా రష్యా, ఉక్రెయిన్ తమ శక్తి సామర్థ్యాలూ తెలుపుకుంటున్నాయి. యుద్ధం ఆగిపోవాలని వాళ్లు కోరుకోవడం లేదు. ఉక్రెయిన్ ఎటూ 'నాటో'లో చేరడం లేదు. చేరడానికి దరఖాస్తు చేసింది అంతే. ప్రస్తుతం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్రెయిన్‌కు అవకాశం ఉండదు. దీనిని రష్యా గమనిస్తే చాలు. అంతేకాని ఎందుకీ దాడులు ప్రజాస్వామ్యవాదులు సంధించే ప్రశ్న ఇది. అమెరికా, బ్రిటన్



దేశాల సహకారంతోనే ఉక్రెయిన్ ఈ దాడిచేసిందని తెలుస్తోంది. అందు నిమిత్తమే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ రష్యా నరమేధానికి ఇది పరాకాష్ట అని వ్యాఖ్యానించాడు. రష్యా మాపై చేస్తున్న దాడులన్నీ క్రూరమైనవే అని జెలెన్స్కీ పేర్కొన్నారు. ఇలా దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూ ఉంటే ఇక యుద్ధం ఎలా ఆగుతుంది. యుద్ధం ఆపాలనే టర్కీ చాలా తహతహలాడుతోంది. కాని ఇది ఇంకా ఉధృతం అయ్యే విధంగా ఉంది. ఇప్పుడు ఏదేశం కూడా రష్యా, ఉక్రెయిన్‌కు చెప్పే సాహసం చేయవు. ఎందుకంటే గతంలో మాదిరి ఇప్పుడు పరిస్థితులు లేవు. రష్యా ఇంకా పేట్రేగిపోవచ్చు. రెండు దేశాలకు అసలు యుద్ధం ఆపాలి అనే ధ్యాసే లేదు. ఏవో కొన్నిదేశాలు మాత్రమే యుద్ధం ఆగాలి అని కోరుకుంటున్నాయి. ఒకవేళ యుద్ధం ఆగితే అది కలలోమాటే. ఇక్కడ మనకు ఇటలీ నియంత ముస్సోలిని చెప్పినమాట గుర్తుకువస్తోంది.ఆయన చెప్పినట్లు ప్రపంచ శాంతి పిచ్చి వాని కల' అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇప్పుడు విశ్వంలో ఏ దేశం శాంతిగాఉంది? ప్రతిదేశం అభద్రత భావంతోనే ఉన్నాయి. దేశాలమధ్య సఖ్యత కూడా కొరవడుతోంది. ఇప్పుడు రష్యా,ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు. రేపు మరోయుద్ధం కావొచ్చు. ఇక శాంతి ఎక్కడ? అంతా అశాంతే. ఇటువంటి పరిణామాలు ఏర్పడినప్పుడు దేశాలు ఎలాప్రగతి సాధిస్తాయి? ఎలా ఆర్థిక స్థిరత్వం సాగిస్తాయి? రష్యా, ఉక్రెయిన్ దేశాలకు మానవతా దృక్పథమే లేదు. ఒకదాన్ని మించి మరొకటి దాడులు, ప్రతిదాడులతో రెచ్చిపోతున్నాయి.ఉక్రెయిన్ ఇంతలా ధైర్యంగా దాడులు చేయడం అంటే అమెరికా, బ్రిటన్ దేశాలు చేస్తున్న సహాయమే.లేకపోతే ఏనాడో రష్యాది పైచేయి అయ్యేది. దరిమిలా యుద్ధం ఆగి ఉండేది. నాటోలో చేరం మా దేశ రక్షణ ఇక రష్యా చూసుకుంటుందని జెలెన్స్కీ ప్రకటన చేసిఉంటే రష్యాకు అంగీకారమై ఉండేది.నిజానికి ఇక్కడ యుద్ధం ఇంకా కొనసాగుతుంది అనుకుంటే అది అమెరికా చలువే. ప్రస్తుతం కనుచూపు మేరలో యుద్ధం ఆగిపోయే పరిస్థితి లేదు. పైహెచ్చుదాడులు ప్రతిదాడులతో రెండు దేశాలు చెలరేగవచ్చు. ●

---

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టలేరా?

డి.జె మోహనరావు

ఎప్పుడైతే బ్యాంకింగ్ రంగం డిజిటలీకరణ జరిగిందో ఖాతాదారులు నగదు లావాదేవీలు ఇంటి నుండే జరుపుతున్నారు. ఇవన్నీ తక్కువ కాలంలోనే జరగడం వలన ఎక్కువ ఖాతాదారులు ఆన్‌లైన్‌లో నగదు కార్యకలాపాలు చేయడం అలవాటు చేసుకున్నారు. ఇక కొవిడ్ పరిస్థితుల్లో చాలా మంది ఆన్‌లైన్ వైపే మొగ్గుచూపారు. ఇదే అదునుగా చాలా మంది మోసగాళ్లు ఖాతాదారులను మోసం చేసి మన నగదును మనకు తెలియకుండా కాజేస్తున్నారు. ఒక వ్యక్తి బ్యాంకు ఖాతా నుండి ఇంటర్నెట్ మాధ్యమం ద్వారా డబ్బులు దొంగలించడాన్నే ఆన్‌లైన్ మోసం అని చెప్పొచ్చు. మోసగాళ్లు రకరకాల పద్ధతులను అనుసరించి డబ్బులను కాజేస్తారు. నకిలీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐల ద్వారా ప్రధానంగా మోసాలు జరుగుతున్నాయి. ఎటియం యంత్రాలలోకి పాడ్ కనిపించేలా చిన్న రహస్య కెమెరాను అమర్చి మనం పిన్‌ను నమోదు చేసినప్పుడు పసిగట్టి స్కిమ్మింగ్ పద్ధతిలో నకిలీ ఎటియం కార్డులను తయారు చేసి ఖాతా నుండి నగదును తీయడం లేదా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా షాపింగ్ చేసుకుంటారు. బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ సిమ్‌ని స్వైపింగ్ లేదా క్లోనింగ్ చేసి నకిలీ సిమ్‌ని పొంది ఓటిపిలు వచ్చేటట్లు చేసుకొని ఖాతాలోని నగదును కొల్లగొడతారు. ఫిషింగ్ అంటే బ్యాంకు లేదా ఈ కామర్స్ సైట్‌లను పోలిన వెబ్ సైట్‌లను రూపొందించి వీటిని వినియోగించేటప్పుడు వాటి ద్వారా ఖాతాదారుని వివరాలు తెలుసుకొని మోసానికి పాల్పడతారు. విషింగ్ పద్ధతి ఉపయోగించి ఇంకా బ్యాంకుల నుండి అధికారుల మాదిరిగా ఫోన్ చేసి కార్డ్ బ్లాక్ అయిందో, ఇ-కెవైసి చేయాలనో, వినియోగదారుల కార్డుల వివరాలు, పిన్ నెంబరులను తెలుసుకొని ఒటిపిల ద్వారా ఖాతాలోని నగదును ఖాళీ చేస్తారు. ఇప్పుడు అందరూ ఎక్కువగా రకరకాల యుపిఐల ద్వారా బ్యాంకు లావాదేవీలు చేస్తున్నారు. మోసగాళ్లు దొంగ క్యూఆర్‌లను ఫోన్లకు పంపించి దాని ద్వారా అకౌంట్‌లోని డబ్బులను తీస్తున్నారు. మన ఖాతాకు ఎంతో కొంత నగదును పంపించి పొరపాటుగా వచ్చేసిందని, ఆ నగదును యుపిఐ ద్వారా తిరిగి పంపమని ప్రాధేయపడతారు. ఇది నిజమే అనుకొని వారి ఖాతాకు నగదును తిరిగి పంపుతారు. ఇదే అదనుగా మోసగాళ్లు వారి పని వారు కానిస్తారు. అలాగే కొన్ని సంస్థలు లేదా టోల్‌ఫ్రీ నంబర్‌ను తెలుసుకోవడానికి ఆన్‌లైన్‌లో శోధిస్తారు. మోసగాళ్లు ముందుగానే మనం వెతుకుతున్న నంబర్లకు బదులుగా నకిలీ ఫోన్ నంబర్లను ఉంచుతారు. వినియోగదారుడు ఆ నెంబర్ యధార్థమైనదేనని నమ్మి కాల్ చేస్తే తనదైన శైలిలో మోసగాళ్లు నగదును మాయం చేసేస్తారు. ప్రతీ ఒక్కరూ ఇప్పుడు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలు వాడుతున్నారు. ఇదే అదనుగా మన స్నేహితుడు మాదిరిగానే అత్యంత అవసరం



ఉందని కొంత మొత్తాన్ని అప్పు కావాలని నమ్మబలుకుతారు. మనం నమ్మి ఆన్‌లైన్‌లో నగదును పంపిస్తే ఇక అంతే. ఇంకా వ్యక్తిగత ఫొటోలను అసభ్యకరంగా మార్పులు చేసి బెదిరించి డబ్బులు గుంజుతున్నారు. కొంత మంది యువత అసభ్యకరమైన వెబ్‌సైట్లను చూస్తారు. అప్పుడు ఆ వెబ్‌సైట్ నుండి కొన్ని రకాల మాల్వేర్లను వారి వ్యక్తిగత మొబైల్ లేదా కంప్యూటర్‌లోకి చొప్పిస్తారు. అది ఇక అక్కడే తిష్ట వేసి వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్ చేసేటప్పుడు సమాచారాన్ని మోసగాళ్లకు చేరవేస్తుంది. వారు ఆన్‌లైన్ బ్యాంకింగ్ వివరాలు దొంగలించి నగదును కాజేస్తారు. తక్కువ రేటుకే కొన్ని రకాలైన వస్తువులు విక్రయిస్తానని మన ఫోన్లకు యస్ఎమ్ఎస్ లేదా ఈమెయిల్‌కు లింక్‌లను పంపుతారు. ఇది క్లిక్ చేయగానే మన అకౌంట్లో డబ్బులు తీసేసుకుంటారు. గేమ్స్, అశ్లీల యాప్‌లను లింకుల ద్వారా డౌన్‌లోడ్ చేసేటప్పుడు మన బ్యాంకింగ్ వివరాలను తస్కరించి ఖాతాలను ఖాళీ చేస్తారు. ఇక లాటరీ వచ్చిందని, రీఛార్జ్ ఉచితమని, పెట్రోల్, ఉచితమని రకరకాలైన సందేశాన్ని పంపించి అవి క్లిక్ చేయగానే వారి పని వారు చేస్తారు. ఇక మనకు మిగిలింది జీరో అకౌంట్ మాత్రమే. ఇలాంటి సమస్యలను పరిష్కరించాలంటే ఖాతాదారులు ముందుగానే అవగాహన కలిగి ఉండాలి. ప్రభుత్వం ఇలాంటి సమస్యలపై ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలి. గ్రామాల్లో నివసిస్తున్నవారికి ఇలాంటి మోసాలపై ఎక్కువగా అవగాహన ఉండదు. వారికి ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఎలా పరిష్కరించుకోవాలోఅవగాహన కార్యక్రమాల ద్వారా తెలియచేయాలి. బ్యాంకులో ఖాతా తెరిచినప్పుడే బ్యాంకు అధికారులు కూడా ఇటువంటి మోసాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం కొంతమంది సిబ్బందిని ఏర్పాటు చేయాలి. గ్రామాల్లోని యువత ఎక్కువగా ఫోన్ ఉపయోగిస్తూ గేమ్స్ ఆడుతూ ఉంటారు. ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా కూడా ఖాతాల్లో ఉన్న డబ్బులు ఖాజేస్తారు. ఇలా డబ్బులు పోగొట్టుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ఎటియంలలో నగదు తీసేటప్పుడు రహస్య పిన్‌ను ఎవరికీ కనిపించకుండా కీబోర్డుపై ఒత్తాలి. శివారు ప్రాంతాల్లో ఉన్న కేంద్రాల నుండి కాక జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఉన్న ఎటియంల నుండి నగదును తీసుకోవాలి. అనుమానితులు ఉంటే అక్కడ నగదు తీసుకోకూడదు. ఏ ఒక్క బ్యాంకు అధికారి కాల్ చేసి ఖాతాకు సంబంధించిన వివరాలు అడగరు. అలాగే మనకు వచ్చే ఒటిపిలు ఎవరితో చెప్పకూడదు. ఆన్‌లైన్‌లో లావాదేవీలు చేసేటప్పుడు బ్యాంకుకి సంబంధించిన వెబ్‌సైట్ మాత్రమే ఉపయోగించాలి. ఆన్‌లైన్ ఫోన్ నంబర్లను నమ్మకూడదు. అనుమానిత లింక్లను తెరవకూడదు. యుపిఐలతో జాగ్రత్తగా లావాదేవీలు చేయాలి. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని ఫొటోలను ఉంచకూడదు. అసభ్యకరమైన సైట్‌లను తెరువకూడదు. ఉచితాలని, లాటరీలని నమ్మకూడదు. ఇంట్లో ఉండే చిన్న పిల్లలకు ఫోన్ ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. మొబైల్‌ని లాక్ చేసుకోవాలి. ఇక ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే వెంటనే బ్యాంకుకు ఫోన్ చేసి తెలపాలి. ●



# విజయవాడ వార్త

## కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా విధించాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త**

నగరంలో ఎక్కడైన కాలువల్లో చెత్త వేసే వారిని గుర్తించి వారికి జరిమానాను విధించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులు ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి నిడమానూరు దాకా రైవస్ కాలువను పరిశీలించారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి రోడ్లపై వేసేస్తున్న వారిని కూడ గుర్తించాలని, అవసరమైతే సమీప ప్రధాన జంక్షన్లలో సిసి కెమేరాలను పరిశీలించి చెత్త నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలను విధించాలన్నారు. శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ శానిటేషన్ వర్కర్స్ అందరూ పనిలోకి వచ్చి కాలువలు, వీధులు శుభ్రం చేస్తున్నారా అని నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అధికారులు, శానిటరీ ఇనస్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగ్రోలైఫ్ లిమిటెడ్ మూడు సాంకేతిక దేశీయ ఉత్పత్తులు

**విజయవాడ, జులై 20, ప్రభాత'వార్త' :**

భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఉత్పత్తిదారులలో ఒకటైన ఆగ్రోలైఫ్ లిమిటెడ్, ఫైరోక్సా సల్ఫోన్ 85 శాతం డబ్ల్యుజి మరో మూడు కీలక సాంకేతికాలపు దేశీయం ఉత్పత్తి చేసేందుకు రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడిందని పేర్కొంది. 447వ సమావేశంలో సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్స్ బోర్డ్ అండ్ రిజిస్ట్రేషన్ కమిటీ సెక్షన్ 9(3) ప్రకారం దేశీయంగా ఫైరోక్సా సల్ఫోన్ 85శాతం డబ్ల్యుజిని తయారు చేయడానికి బిఎఎల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థల్లో ఒకటైన సీడ్లింగో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి ఇచ్చింది. దీనితో బిఎఎల్ ఎఐ, ఫైరోక్సా సల్ఫోన్ సూత్రీకరణలు రెండింటిని ఉత్తత్తి చేసిన మొదటి ఏకైక రసాయన సంస్థగా భారతదేశంలో అవతరించింది.

## మున్సిపల్ కార్మికులు రిలే నిరాహార దీక్ష

**నందిగామ, జులై 20, ప్రభాత'వార్త' :**

రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా గురువారం నందిగామ మున్సిపల్ కార్మికులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆ క్రమంలో మున్సిపల్ నందిగామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నలికేటి నరేష్, దాసవరపు సైదా మాట్లాడుతూ మున్సిపల్



రిలే నిరాహార దీక్షలో మున్సిపల్ కార్మికులు

అప్కాస్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిపిఎస్ రద్దు చేయాలని క్రాప్ డ్రైవర్లకు 18,500 వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పనిచేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుట్టమాణిక్యం రమేష్ గరికపాటి ప్రసాద్ రూతమ్మ బేబి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా సేవా కార్యక్రమాలు అపూర్వం

**విజయవాడ, జులై 20, ప్రభాతవార్త:**

బ్యాంక్ ఆఫ్ బరోడా తమ బ్యాంకు వినియోగదారులకు నాణ్యమైన సేవలతోపాటు సమాజం పట్ల సేవాభావంతో పారిశుద్ధ్యకార్మికులకు రెయిన్‌కోట్లు అందించటం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సంస్థలు ముందుకు రావాలని కోరారు.. బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వార్షికోత్సవం సందర్భంగా బిఆర్‌టిఎస్ రోడ్డులో బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్ మేనేజర్ చందన్ సాహూ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది వాక్ దాన్, పారిశుద్ధ్యం కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్‌కోట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పాల్గొని రెయిన్‌కోట్స్‌ను కార్మికులకు అందజేశారు. 115 సంవత్సరాలుగా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించటం అభినందనీయమని అన్నారు.. స్వచ్ఛ సంరక్షణ కేవలం ప్రభుత్వ శాఖలదే కాకుండా ప్రతిఒక్కరూ బాధ్యతఅని గుర్తుంచుకోవాలని సూచించారు.. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్ మేనేజర్ చందన్ సాహూమాట్లాడుతూ, భారతదేశంలోనే మొట్టమొదటిగా డిజిటలైజేషన్ అయిన బ్యాంకు తమదని 116 సంవత్సరాల వార్షికోత్సవం చేసుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. 116 వార్షికోత్సవం సందర్భంగా 116 మంది పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేయటం జరిగిందని అన్నారు.. ఇతర దేశాల్లో కూడ తమ బ్యాంకు సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పేదలకు అందుబాటులో అతితక్కువ వడ్డీ రుణాలు వ్యవసాయ రుణాలు ఇవ్వటంతో తమ బ్యాంకు ముందంజలో ఉందన్నారు.. కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ భాస్కరం, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.




## పేరకలపాడులో జగనన్న సురక్ష

**కంచికచర్ల, జులై 20, ప్రభాత'వార్త'** :కంచికచర్ల మండలం, పేరలకలపాడు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అర్జీదారులకు ధృవపత్రాలను అందచేశారు. తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్ మన్నే స్వాతిక గ్రామంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని, తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని, గ్రామాభివృద్ధిలో బాగంగా గ్రామ పంచాయతీ తీర్మానాలకు సంబంధించి ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారులు లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల్లో పలు సమస్యల అర్జీలు కుప్పలుగా వచ్చేపడేవని, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర సమస్యల గురించి అర్జీలు పరిష్కారం లేకుండా పడివుండేవన్నారు. పెన్షన్ కావాలంటే ఎవరైనా చనిపోతే వారి స్థానంలో ఇచ్చేవారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో 11 రకాల ధృవపత్రాల సేవలు వాలంటీర్లు ఇంటికి వచ్చి అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పులు దొర్లని ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, జులై 20, ప్రభాతవార్త :** నగర పాలకసంస్థలోని పరిధిలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నిర్వహించి వివిధ ప్రక్రియల్లో రాజకీయ పార్టీలు భాగస్వాములై తప్పులులేని ఓటర్ల జాబిత రూపొందించడానికి అధికారులకు సహకరించాలని తూర్పు ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగర కమీషనర్ కీర్తి చేకూరి కోరారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాలననుసరించి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు పోలింగ్ స్టేషన్‌కు ఒకర్ని చొప్పున బూత్ లెవల్ ఏజెంట్‌ను నియమించాల్సిందిగా తెలిపారు. బిఎల్‌ఓలు ఈనెల 21నుంచి ఆగస్టు 21వరకు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగి కొత్తగా నమోదు కావలసిన ఓటర్లను నమోదుచేయుట, నగరం నుండి శాశ్వతంగా వదిలి వెళ్ళిన వారిని మరియు మరణించిన వారిని తొలగించుటకు, ఇంటి నెంబర్లు, ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సవరణ చేయుటకు చర్యలు తీసుకుంటారన్నారు. పాత డోర్ నెంబర్లు ఉన్న ఓటర్లకు కొత్త డోర్ నెంబర్లు మార్చడం జరుగుతుందన్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు లిస్టుల్లో ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల ఓట్లు వేర్వేరు పోలింగ్‌స్టేషన్లలో ఉన్నవని, వాటిని ఒకే బూత్‌లోకి చేర్చాలని కోరారు. సమావేశంలో పశ్చిమ ఈఆర్‌ఓ, అదనపు కమీషనర్ పెద్ది రోజా, ఏఈఆర్‌వోలు బి.శ్రీనివాసరావు, ప్రదీప్‌కుమార్, కోటయ్య, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పద్మ, రాజకీయ పార్టీల నుండి బహుజన్ సమాజ్ పార్టీ సిహెచ్ వాసు, మణికుమారి, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మాల్యాద్రి, అంజిబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కెకె గుప్తా, వైసీపీ రమేష్‌బాబు, తెలుగుదేశం పార్టీ ఎన్ ఓంకార్, ఆమ్ ఆద్మీ పార్టీ టి.సేవాకుమార్ పాల్గొన్నారు.



## రాష్ట్రంలో జగనన్న సురక్ష సూపర్ హిట్

**నరసరావుపేట, జులై 20 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం సూపర్ హిట్ అయ్యిందని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, జంగా కృష్ణమూర్తిలు అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ప్రభుత్వ విప్ పిఆర్కే మాట్లాడుతూ జిల్లాలో సుమారు ఏడు లక్షల ఇళ్ళు ఉన్నాయన్నారు. వీటిలో నాలుగున్నర లక్షల వరకు జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్లు విచారణ చేసి వారి సమస్యలను అర్జీల రూపంలో తీసుకోవడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ళకు సంబంధించి 92,513 సురక్ష కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు గాను 78,107 సర్టిఫికెట్లను అందజేశామని, సాంకేతిక కారణాలతో ఇంకా 14 వేలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్నటువంటి 538 సచివాలయాల ద్వారా 10,768 మంది వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పిఆర్కే వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జులై 1 నుండి ప్రారంభమైన జగనన్న సురక్షలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా దరఖాస్తు పెట్టుకున్న రెండు గంటల్లోపే రేషన్‌కార్డు అందించారన్నారు. రాష్ట్రంలో 51 శాతం ఓట్లు వస్తే సిఎం జగన్ 92 శాతం మందికి సంక్షేమ కార్యక్రమాలను అందించారన్నారు. నరసరావుపేటలో 18,556 టోకెన్లు ఇచ్చామని దీనిలో 7,155 పట్టణంలోనూ, 6900 రూరల్‌లోనూ, 4456 మంది రొంపిచర్లలోనూ సర్టిఫికెట్లను అందజేశామన్నారు. ఆగస్టు నెలలో ఇతర పథకాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లను బ్రోకర్లు అంటూ నీచంగా మాట్లాడిన పవన్‌కళ్యాణ్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ నేడు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ప్రతిపక్షాలవి చిల్లర రాజకీయాలు అని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ తనపై అవినీతి ఆరోపణలు చేసే వారు ఒక్కటైనా నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. తాను భూములను ఆక్రమించానని చేసే ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదన్నారు. మీడియా వారు ఇటువంటి అబద్దాలను ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, జంగా కృష్ణమూర్తిలు మాట్లాడుతూ జగనన్న సురక్షతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పొరపాటున ఎవరికైనా అందకుంటే వారికి నూరు శాతం వాటిని అందించేందుకు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, జంగా కృష్ణమూర్తి తదితరులు

## రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉంది

**--23న సింహాగర్జన పేరుతో భారీ బహిరంగ సభ --ఏర్పాట్లు పరిశీలించిన రామచంద్ర యాదవ్**

**మంగళగిరి, జులై 20, ప్రభాతవార్త :**





ఈనెల 23వ తేది సాయంత్రం మంగళగిరి పరిధిలోని నాగార్జున యూనవర్సిటీ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా సింహాగర్జన పేరుతో భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభలో పార్టీ అధ్యక్షులు చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు రామచంద్ర యాదవ్ నూతన పార్టీపేరు, పార్టీ విధివిధానాలను ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా గురువారం జరుగుతున్న సభావేదిక పనులను రామచంద్ర యాదవ్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రధాన పార్టీలు చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకత్వాలు అంతమొందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోనికి తీసుకుళ్ళేందుకు ప్రజా రాజకీయ వ్యవస్థ కావాలని ఒక ప్రత్యామ్నాయ పార్టీ కావాలనే ఉద్దేశ్యంతో నూతన పార్టీని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి లక్షలాది గా అభిమానులు తరలివస్తున్నారని ప్రజా గర్జనను అభిమానులే ముందుండి విజయవంతం చేస్తారని చెప్పారు. ఈ పర్యటనలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామరెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం ఎపి రెవెన్యూ జెఏసి ఆధ్వర్యంలో సిఎంకు సత్కారం

**విజయవాడ, జులై 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్ ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిపి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సిఎంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భగా దివాకర్ మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం 3795 మంది విఆర్యేలకు విఆర్వోలుగా పదోన్నతి కలి ్పంచటం జరిగిందన్నారు.. విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించటం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్ పాలనలోని పెద్దల సహకారంతో విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కలి ్పంచారని అన్నారు.. అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్లను డిప్యూటీ తహశీల్దార్లుగా పదోన్నతి కల్పించిందన్నారు. తహశీల్దార్లను డిప్యూటీకలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు. తమకు ఇంత చేయూతనిస్తున్న సిఎం జగన్‌గారికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు.. ఇకపై ఎపిజిఇఎఫ్ చైర్మన్‌వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కలిసి గ్రామరరెవెన్యూ సమాయకుల సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. ఒకవైపుప్రభుత్వం ఉదో ్యగుల సమస్యలను పరిష్కరిస్తుంటే మరోవైపు కొన్ని సంఘాలు దీక్షలు, ధర్నాలు చేయటం వారి విఘ్నతకే వదిలేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జీ.ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్యరాజు, హజరత్, ప్రభాకర్‌రావు, కెఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## కడుపునొప్పి తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

**నందిగామ, జులై 20, ప్రభాత'వార్త' :**

కడుపు నొప్పి తట్టుకోలేక ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నందిగామ హనుమంతుపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. సమాచారం మేరకు భర్తతో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్న వట్టెపు అవ్వమ్మ (41)కు ఇద్దరు పిల్లలున్నారు. బుధవారం సాయంత్రం తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఇంట్లో పురుగుమందు తాగి మరణించింది. కేతవీరునిపాడు గ్రామానికి చెందిన అవ్వమ్మ సోదరుడైన కోట జ్ఞానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పండు దొర గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి విక్రయిస్తున్న 'శివ'పై పిడి యాక్ట్

**: సిపి క్రాంతి రాణా టాటా**

**విజయవాడ క్రైం, జులై 20, ప్రభాతవార్త**

ఎన్టీఆర్ జిల్లాలో గంజాయిని విక్రయిస్తూ పరోక్షంగా నగరంలో శాంతి భద్రతలకు భంగం కల్గించడానికి కారణం అవుతున్న అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన మాలపోలు శివ నాగ మహేష్‌పై పిడి యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా ప్రకటించారు. శివ నాగ మహేష్ పలు మార్లు అక్రమంగా గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడ తన నేర ప్రవృత్తిని మార్చుకోకుండా గంజాయిని అక్రమంగా తరలిస్తూ, విక్రయిస్తూ ప్రజలను మత్తు పదార్థాలకు బానిసలుగా చేయడానికి యత్నిస్తూ, నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తున్నందున సదరు యువకునిపై పిడి యాక్ట్‌ను అమలు చేస్తూ ఆదేశాలిచ్చామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు నగర పరిధిలో మొత్తం ఏడుగురు గంజాయి విక్రయదారులపై పిడి యాక్ట్‌ను అమలు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## యార్డుకు 31వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జులై 20, ప్రభాతవార్త :**

గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 31,838 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 34,357 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 10,202 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 23,500వరకు, ఐదవ నంబర్ రకం రూ.10,500నుంచి 22,500 వరకు, 273 నంబర్ రకం రూ.18,500 నుంచి రూ.21,200 వరకు, 341 నంబర్ రకం రూ.10,500 నుంచి 24,000 వరకు, తేజ రకం రూ.10,000నుంచి రూ.24,200వరకు, బాడిగ రూ.11,000 నుంచి 26,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

## ప్రజా సహకారంతోనే పారిశుభ్యత సాధ్యం

**విజయవాడ కార్పొరేషన్, జులై 20, ప్రభాతవార్త**ప్రజా సహకారంతోనే పారిశుధ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వార్షికోత్సవం సందర్భంగా బిఆర్‌టిఎస్ రోడ్, ఫుడ్ కోర్టు జంక్షన్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రజా సహకారంతోనే పారిశుధ్యం సాధ్యమవుతుందని



పేర్కొన్నాఉ. 64 శానిటరీ డివిజన్లలో ఉన్న 286 సచివాలయ పరిధి లోని సిబ్బందికి ఇంటి నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే తడి, పొడి ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి తడి చెత్తను, ఆకుపచ్చ బుట్ట, పొడి చెత్తను నీలిరంగు బుట్టలో, ఎరురంగు బుట్టలో ప్రమాదకర వ్యర్థాలను వేసి నగరపాలక సంస్థ సిబ్బందికి అందచేయాలన పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల తావావరణం కలుషితం అగుటయే కాకుండా పారిశుధ్య నిర్వహనకు కూడ తీవ్ర అవరోధం కల్పిస్తుందని, ప్లాస్టిక్ సంచుల ద్వారా చెత్త, వ్యర్థాలను డ్రెయిన్‌లలో పడేయడం ద్వారా మురుగునీటి పారుదల, యుజిడి వ్యవస్థకు ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌కు బదులుగా ప్రత్యామ్నాయ జ్యూట్, పేపర్ లేదా క్లాత్ సంచులు మాత్రమే వాడుకోవాలని పిలుపునిచ్చారు. మన విజయవాడ నగరం ఫస్ట్ ర్యాంకు సాధించడానికి ప్రతి ఒక్కరు భాధ్యతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారించి, పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పిలుపునిచ్చారు. తదుపరి శానిటేషన్ సిబ్బందికి కమీషనర్ చేతుల మీదుగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారు అందించిన 116 రైస్ కోట్లను ఆయన తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా డిప్యూటీ జనరల్ మేనేజర్, రీజినల్ హెడ్ విజయవాడ చందన్ సాహు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఎవి భాస్కరం, ఇతర స్టేట్ బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి సర్టిఫికేట్ పరీక్షల్లో హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, జులై 20, ప్రభాతవార్త :**

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు గుంటూరులోని 25(ఎ)బెటాలియన్ ఫిబ్రవరి-2023లో నిర్వహించిన "బి" సర్టిఫికేట్ పరీక్షా ఫలితాల్లో 17మంది, "సి"సర్టిఫికేట్ పరీక్షా ఫలితాల్లో 9మంది కేడెట్లు ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సుబేదార్ మేజర్ విజయ్ మోహిత్ చేతుల మీదుగా సర్టిఫికేట్స్ అందజేశారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఉత్తీర ్ణత సాధించిన విద్యార్థులకు, శిక్షణ సిబ్బందికి తమ అభినందనలు తెలియజేశారు.

# అంగలకుదురులో గంజాయి విక్రయ దారులు అరెస్టు

**డిఎస్పీ బి.జనార్ధనరావు**

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** యువతను మత్తుకు బానిసలను చేస్తూ గంజాయిని ఒక వ్యాపారంగా మార్చుకున్న ఆరుగురు వ్యక్తులను రూరల్ పోలీసులు అంగలకుదురు గ్రామంలో అద్దెకు ఉంటున్న ఓ ఇంట్లో దాడి చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పీ బి.జనార్ధనరావు పేర్కొన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో డిఎస్పీ జనార్ధనరావు వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల, తెనాలి ప్రాంతాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి కళాశాలలకు వెళ్ళే విద్యార్థులను గంజాయి విక్రయాలకు టార్గెట్‌గా చేసుకుని గుంటూరు, వడ్లపూడి, తెనాలి పరిసర ప్రాంతాల్లో



గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నారని, రూరల్ సిఐ కె.శ్రీనివాసరెడ్డి లభించిన సమాచారం మేరకు అంగలకుదురు గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకుని గంజాయి విక్రయ స్థావరంగా ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో రూరల్ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేయగా ఇరువురు వ్యక్తులు పరారు కాగా, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.1.4కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీని విలువ రూ.14వేలుగా ప్రకటించారు. అరెస్టు కాబడిన వివరాలు బొంతా నితిన్ అలియాస్ కిట్టు కృష్ణనగర్ గుంటూరు, క్రోసూరు వెంకట పవన్‌సాయిరామ్ అంగలకుదురు, సంగం ఉదయ్‌కిరణ్ దుగ్గిరాల మండలం చింతలపూడి, జమ్ములమూడి గోపి వేజండ్ల వారి వీధి చెంచుపేట వీరిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ పోతురాజు, పోలీసు సిబ్బంది శ్రీనివాసులు, ఎం.రాము, లక్ష్మీకాంత్ ఉన్నారు.

# రోటరీ క్లబ్ నేత్ర వైద్య సేవలు పేద వర్గాలకు ఎంతో ప్రయోజనం

**గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి**

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం నూతన కార్యవర్గం సామాజిక సేవలకు ఇస్తున్న ప్రాధాన్యతా క్రమంలో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది పేద వర్గాలకు కంటిచూపు లభించే విధంగా తోడ్పాటును అందిస్తుందని, మనిషికి ఉన్న అన్ని అవయవాల్లో కన్ను ఎంతో ముఖ్యమైనదని, అటువంటి కంటికి సంబంధించిన వైద్య సేవలను నిర్వహించడం ముదావహమని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి అన్నారు. రోటరీ క్లబ్‌ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మండలంలోని అంగలకుదురు



గ్రామంలో గురువారం ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గూడవల్లి శాఖ వారి సమన్వయంతో ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరాన్ని గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరవల్లి మురళి మాట్లాడుతూ మనిషికున్న అవయవాల్లో కంటికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి కంటి వైద్య సేవలకు రోటరీ సభ్యులు ముందుకు రావడం ముదావహమని ఎంతో మంది పేద వృద్ధులకు కంటి వైద్య సేవలు ప్రయోజనకరమన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా 200మందికి కంటి పరీక్షలు చేసి శుక్లముల ఆపరేషన్లకు 62మందిని, 72మందికి కళ్ళజోళ్ళు అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసిన వారికి గూడవల్లిలోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో శస్త్ర చికిత్సలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఉపాధ్యక్షులు కన్నెగంటి మురళీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్ హాస్పటల్ సిబ్బంది నవీన్, సురేష్, దుర్గ, రోటరీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్, చేతన్‌రాజ్, డాక్టర్ రవీంద్రనాథ్, గుమ్మడి ప్రసాద్, మురళీకృష్ణ, వీరవల్లి శ్రీధర్, కనగాల నాగభూషణం, ఆలపాటి కిరణ్, అర్జునరావు, కుర్రా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. నేత్ర శిబిరానికి ఆర్థిక సహాయం శిబిరంలో పాల్గొన్న వారికి భోజన వసతి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన వీరవల్లి మురళి, కనగాల నాగభూషణంలను క్లబ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మొవ్వా విజయలక్ష్మీ స్మారక సేవా సమితి సేవలు ముదావహం

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** విద్యా రంగంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన విశ్రాంత ఉపాధ్యాయినీ స్వర్గీయ మొవ్వా విజయలక్ష్మీ పేరిట కుటుంబ సభ్యులు స్మారక సేవా సమితిని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు సమాజంలో వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వ్యక్తులను సత్కరించే సాంప్రదాయం ముదావహమని



ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం మొవ్వా విజయలక్ష్మీ స్మారక సేవా సమితి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన 10మంది విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు. అదే విధంగా మొవ్వా విజయలక్ష్మీ స్మారక పురస్కారాన్ని ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు అందజేశారు. కార్యక్రమానుద్దేశించి ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మొవ్వా విజయలక్ష్మీ స్మారక సమితి ద్వారా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాల్లో ప్రధానంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి ఉన్నతికి తోడ్పడటం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రైతు బజారులో మినపగుళ్ళు విక్రయ కేంద్రం ప్రారంభం

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :**

స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరకే మినపగుళ్ళు అందించే లక్ష్యంతో పౌరసరఫరాలశాఖ తెనాలి దాల్‌మిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినపగుళ్ళు విక్రయ కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజారు ప్రాంగణంలో వినియోగదారులకు తక్కువ ధరకు మినపగుళ్ళు అందించే కేంద్రం ఏర్పాటు చేయడం ముదావహమని, వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్ గడవర్తి సాయిహరేరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన సర్టిఫికెట్లు పంపిణీ జగనన్న సురక్ష లక్ష్యం

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** ప్రజలకు అవసరమైన 11రకాల సేవలను ప్రజల చెంతకే వెళ్ళి ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అవసరమైన సర్టిఫికెట్లను అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష పథకం రూపుదిద్దుకుందని ఆ దిశగా నియోజకవర్గంలో ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకునే అప్లికేషన్లు సైతం ఇంటింటికి వెళ్ళి ఉచితంగా అందించి సర్టిఫికెట్లకు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం కొత్తపేట 1, కొత్తపేట 2, పెరుగు మార్కెట్ 2, సాలిపేట, కెఎస్ఎం స్కూల్



సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 703మంది లబ్ధిదారులకు మంజూరైన సర్టిఫికెట్లను ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటుగా అర్హత గల ప్రతి ఒక్కరూ లబ్ధిపొందాలనే సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 11రకాల సేవలను వారికి అందించే దిశగా వార్డు వాలంటీర్లు ప్రతి గృహానికి వెళ్ళి వారి అవసరాలు తెలుసుకుని వారి సమస్యలకు అవసరమైన సర్టిఫికెట్ల దరఖాస్తులను సైతం పురపాలక సంఘం ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా లభించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష ప్రాధాన్యతను కమీషనర్ జస్వంతరావు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు తాడిబోయిన రాధిక, జి.మానసారెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ కె.అనూష, మేనేజర్ కె.అప్పలరాజు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# నిందితులకు జైలు శిక్ష విధించినప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుంది

**బాపట్ల. జులై20, ప్రభాతవార్త :** నిందితులకు జైలు శిక్ష విదించినప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లుఅవుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మహిళా సంబందిత తీవ్ర నేరాలైన ఫోక్సో, రేప్, మహిళల



హత్య కేసులలోని ముద్దాయిలకు కోర్టులో శిక్ష పడే విధంగా తీసుకోవల్సిన చర్యలు గురించి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు మానటరింగ్ విదానం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్, ఎస్‌హెచ్‌ఓ,. సర్కిల్ ఇన్స్‌పెక్టర్, డిఎస్‌పిలు కేసుల ప్రాధాన్యత ను బట్టి ప్రతి ఒక్కరూ కొన్ని కేసులను స్వీకరించి వాటి ట్రైల్ లను స్వయంగా పర్యవేక్షించాలన్నారు. కోర్టు కానిస్టేబుల్, కోర్టు మానిటరింగ్ సిబ్బ ందితో ప్రతి రోజూ కేసులోని పురోగతిని తెలుసుకుంటూ ఉండాలన్నారు. కోర్టు వాయిదాలకు ముద్దాయిలు సాక్షులు సక్రమంగా హాజరు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైల్ సమయంలో సాక్షులు చెప్పే వాంగ్మూలంతో పాటు బౌతిక సాక్షాదారాలు, నిపుణుల నివేధికలను ఒకదానితో ఒకటి క్రోడీకరించి ముద్దాయిలపై మోపబడిన నేరాన్ని కోర్టులో రుజువు చేయాలన్నారు. కో ర్టులో ముద్దాయిలకు జైలు శిక్ష విధించినప్పుడే మనం బాధితుకలు సరైన న్యాయం చేసినట్లువుతుందన్నారు. షీట్స్ ఓపెన్ చేసిన ముద్దాయిలు సంబందిత పోలీస్ స్టేషన్ పరిదిలో నివాసం ఉండకుండా వేరొక స్టేషన్ పరిదిలో నివాసముంటుంటే వెంటనే సదరు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేసి షీట్స్‌ను బదిలీ చేయాలన్నారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గతంలో దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తుల పై నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఏదైనా నేరానికి పాల్పడినట్లు సమాచారం తెలిసిన వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. దొంగలించిన ప్రాపర్టి ముద్దాయిల వద్ద నుంచి రికవరి చేసి బాదితులకు అందజేయాలన్నారు. అ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, రేపల్లె డిఎస్‌పి పి.మురళీకృష్ణ, చీరాల డిఎస్పీ ప్రసాద్‌రావు, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ మురళీకృష్ణ, జిల్లాలోని సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు, స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షణ సైనం 128వ వార్షికోత్సవం

**బాపట్ల. జులై20, ప్రభాతవార్త :** రక్షణ సైన్యం అద్వర్యంలో రాష్ట్రంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని సెంట్రల్ రా ష్ట్ర రాష్ట్రీయనాయకులు కల్నల్ యాకుబ్ మాసి అన్నారు. ఆం ధ్రరాష్ట్రంలో రక్షణసైన్యం సేవలు ప్రారంబించి



128 సంవత్సరాలు అయిన సందర్భంగా రక్షణ సైన్యం అధ్వర్యంలో గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత సెంట్రల్ రా ష్ట్ర రాష్ట్రీయనాయకులు కల్నల్ యాకుబ్ మాసి రక్షణ సైన్యం పతాకాన్ని అవిష్కరించి శాంతికి చిహ్నంగా పావురాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1819 వ సంవత్సరం జులై 20వ తేదిన ఆంధ్రప్రదేశ్‌లోస్టాఫ్ కెప్టెన్ అబ్దుల్ రఫీ ఆయన సతీమణిస్టాఫ్ కెప్టెన్ అమీనాలు రక్షణసైన్యంను స్థాపించారన్నారు. వారి సేవలను విజయవాడలో ప్రారంబించారన్నారు. ఈ సందర్భంగా రక్షణసైన్యం అధ్వంలో పట్టణంలో పాత బసా ్టండ్, ప్రధాన కూడలిల నుంచి కార్లు, ద్విచక్రవాహనాలతో ర్యాలీని సాల్వేషన్ అర్మీ వరకు చెపట్టారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సభను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో లెఫ్ట్ కల్నల్ బి.జోసెఫ్, మండల నాయకులు లెఫ్ట్ కల్నల్ గేరా దామస్ . గేరా సియోను కుమారి, అంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూల్ జోనాతన్, ఎపి ప్రభుత్వ క్రిష్టియన్ వ్యవహారాల సలహా దారులు ఫాధర్ బాలస్వామి, మండల నాయకులు , డివిజనల్ అభివృద్ధి కమిటి సభ్యులు, అన్ని సంఘాల సంఘ కాపరులు, సంఘపెద్దలు, వీరులు, గృహ సమితి సభ్యులు, యవనస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారు ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం విక్రయాలు

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన బియ్యం తగ్గింపు ధరకు అందించాలన్న లక్ష్యంతో పౌరసరఫరాల శాఖ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గంగానమ్మపేట రైతు బజారులో సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైస్ విక్రయ కౌంటర్‌ను ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నిర్దిష్టమైన విధానంతో ప్రజలకు రైస్ కౌంటర్ ద్వారా తగ్గింపు ధరకు బియ్యం అందించేందుకు ముందుకు వచ్చిన రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అద్యక్షులు పావులూరి రాంబాబు, పలువురు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**తెనాలి, జులై 20, ప్రభాత వార్త :** బ్యాంక్ ఆఫ్ భరోడా సంస్థ స్థాపించి 116సంవత్సరాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని అంగలకుదురు గ్రామంలో గల బ్యాంక్ ఆఫ్ భరోడా బ్రాంచిలో గురువారం సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బ్రాంచి మేనేజర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో గుంటూరు రీజనల్ మేనేజర్ ఎం.వి.శేషగిరిరావు అధ్యక్షతన తొలుత బ్రాంచి కస్టమర్లతో ఆత్మీయ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు రీజనల్ మేనేజర్ ఎం.వి.శేషగిరి మాట్లాడుతూ బ్యాంక్ సేవలను వినియోగించుకుంటూ బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ఖాతాదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంగలకుదురు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిధిగా పాల్గొన్న గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ బ్యాంక్ భరోడా గ్రామీణ ప్రాంత ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడం ముదావహమని శాఖ మరింతగా పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బ్యాంకు ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటుగా గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, ఉన్నవ అప్పయ్య, బొద్దులూరి వేణు, చెన్నపాటి ప్రసాదరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోండి

**కొల్లిపర, జూలై 20, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సిహెచ్ లక్ష్మీసుధ సూచించారు. మండల పరిధిలోని తూములూరు సచివాలయ పరిధిలోని సుగాలి కాలనీలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ విధానంపై అవగాహన కల్పించారు.



దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సేవలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ సుధ మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, బాలింతలకు ఆయా సమాయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విరించారు. పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ సాయిబాల, సిహెచ్ భారతి, లలితకుమారి, లక్ష్మీతిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం

**రేపల్లే, జులై 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు అన్ని కలసి నాలుగేళ్ళుగా దుష్ప్రచారం చేస్తున్నాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం నిజాపట్నం మండలం అడవుల దీవి గ్రామంలో గడప



గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. అడవులదీవి గ్రామానికి గడిచిన నాలుగు సంవత్సరాలలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి ఖాతాల్లో కోట్లాది రూపాయలు జమ అయ్యాయని ఆయన తెలియచేశారు. ప్రజల్లో 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియచేశారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే చెందిందన్నారు. గత ప్రభుత్వం 600 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ప్రజలను మోసం చేసేందుకు ఒక ప్రక్క వారాహియాత్ర, మరో ప్రక్క యువగళంయాత్ర, మరో ప్రక్క చంద్రబాబునాయుడు యాత్రలు చేస్తున్నప్పటికీ ప్రజలు వారి మాటలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. యువగళం యాత్రలో లోకేష్ అమ్మఒడి, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని నేరుగా కళాశాలలకే జమ చేస్తామని మాట్లాడటం కార్పొరేట్ వ్యవస్థలకు కొమ్ము కాసేందుకు ప్రజలను మభ్యపెట్టడం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆర్‌బిఐ, కాగ్ లెక్కలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీసేలా ఎపి బిజెపి అధ్యక్షురాలు అవాస్తవాలతో లెక్కలు చెప్పటం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోపిదేవి వెంకట హరినాద్‌బాబు, నర్రా సుబ్బయ్య, పెద్దపల్లి జాన్‌హేను, షేక్.సుభాని, ఆకిశెట్టి నాగరాజు, వైసిపి నాయకులు, వివిధశాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ

**మంగళగిరి, జూలై 20, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అమలుచేస్తున్న స్త్రీశక్తి ద్వారా నియోజకవర్గంలోని మహిళల స్వయం ఉపాధికి ఊతం ఏర్పడుతుందని నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ అన్నారు. స్త్రీశక్తిలో భాగంగా 18వ బ్యాచ్‌లో మంగళగిరి పట్టణం, మండలానికి చెందిన 45మంది మహిళలు 60రోజులపాటు శిక్షణ పూర్తిచేసుకున్నారు. వీరికి మంగళగిరి టిడిపి కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో గురువారం సర్టిఫికేట్లు, ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ 18బ్యాచ్‌లు ద్వారా ఇప్పటివరకు 720మంది మహిళలకు శిక్షణ ఇచ్చి, జీవనోపాధి నిమిత్తం



కుట్టుమిషన్లు నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. స్వయం ఉపాధి శిక్షణల ద్వారా ప్రతి మహిళా నైపుణ్యాన్ని సంపాదించడంతో పాటు తన కుటుంబానికి ఆర్థిక బలాన్ని చేకూరుస్తారని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడితేనే ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనలతో భవిష్యత్తు కు గ్యారంటీ మేనిఫెస్టోకు రూపకల్పన జరిగిందన్నారు. కార్యక్రమంలో తమ్మిశెట్టి జానకీదేవి, ఆకుల జయసత్య, మంచికలపూడి వైష్ణవి, ఊట్ల దుర్గామల్లేశ్వరీ, దివి లక్ష్మీ, చిలకలపూడి అప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అరాచకాల నిరోధంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**మంగళగిరి, జూలై 20, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య విమర్శించారు. తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టినవారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి



జానకీదేవి, నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి లతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి 8గంటలకు ఒక మహిళపై అత్యాచారం, రోజుకు 50మందికిపైగా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆకుల జయసత్య విమర్శించారు. నాలుగున్నరేళ్ళ వైసీపీ ప్రభుత్వ హాయాంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేదింపులు, పెరిగాయన్నారు. ఈ సంఘటనలపై తెలుగు మహిళా ప్రతినిధులు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే వారిపైనే కేసులు, సామాజిక మాధ్యమాల ద్వారాతప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ సీఎం జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆఘమేఘాలపై అరెస్టులు చేస్తున్న పోలీసులు ఇతర మహిళలను అత్యంత నీచంగా దూషిస్తూ పోస్టులు పెడుతు న్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం జగన్‌కు మహిళలంటే గౌరవం లేదని, గత ఎన్నికలకు ముందు మహిళలకోసం ప్రకటించిన మేనిఫెస్టును అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడంపై ప్రశ్నించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం చేయడం జగన్‌రెడ్డి దిగజారుడు రాజకీయానికి పరాకాష్ట అన్నారు.

# సమస్యలు పరిష్కారం కోసం దీక్షలు

**పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో పాతపొన్నూరు బిజెపి కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు గురువారం ప్రారంభించారు. పొన్నూరులో వున్నటువంటి స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ రిలే దీక్షలు జరిగాయి. రోడ్ల విస్తరణ, బైపాస్‌రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రేనేజి, ఆటోనగర్, కొమ్మమూరు కెనాల్‌పై బ్రిడ్జి తదితర సమస్యల పరిష్కారానికి దీక్షలు చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు పూల సుబ్రహ్మణ్యం చెప్పారు. దీక్షా కార్యక్రమంలో పెద్ది జగదీష్, చొప్పవరపు వెంకటేశ్వరమ్మ, బోడా లక్ష్మి, సాంబశివరావు, షేక్ బుడే, పంచుమర్తి శ్రీరామమూర్తి, గోలి శ్రీనివాసరావు, జి.మదుసూధనరావు, వినోద్‌కుమార్ దేవరపల్లి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన ఇవ్వని సైకో ప్రభుత్వాన్ని సాగనంపండి

**- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**కొల్లిపర, జూలై 20, ప్రభాతవార్త:** ప్రజలు మెచ్చిన విధంగా సుపరిపాలన అందించలేని సైకో ప్రభుత్వాన్ని సాగనంపాలని, అందుకు ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు రావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అన్నవరపులంక గ్రామంలో గురువారం జరిగిన భవిష్యత్తుకు గ్యారంటీ చర్చా వేదికలో భాగంగా ఆయన మాట్లాడారు. అమరావతి రాజధానిని పూర్తిగా విస్మరించారన్నారు. మూడు రాజధానుల పేరుతో ఈ మూడేళ్ళు కాలయాపన చేసి రాష్ట్రాభివృద్ధిని వెనక్కు నెట్టారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాలను



అంధకారబంధురం చేశారన్నారు. వివిధ రకాల పన్నులను పెంచి పేదల జీవితాలను నాశనం చేశారన్నారు. చెత్తమీదు పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు. అధికారంలోకి వచ్చాక ఏడుసార్లు విద్యుత్ పన్నులను పెంచారన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనాన్నరు. ఎమ్మెల్యేలు, మంత్రులు మట్టి, ఇసుక బకాసురులుగా తయారయ్యారన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వ అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తుంటే పోలీసులతో కేసులు పెట్టించి ఇబ్బందులు పాల్జేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధరలు కల్పిస్తానన్న జగన్మోహనరెడ్డి ఆ మాటలను విస్మరించారన్నారు. అసత్యాలను చెప్తూ, మోసంతో కాలయాపన చేస్తున్నారన్నారు. 2024లో వైసీపిని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బి.చినకోటిరెడ్డి, తెలుగురైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, సర్పంచ్‌లు పి.జోగేంద్రరావు, డి.శ్రీను, నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, జి.గోవర్ధనరెడ్డి, కె.కోటిరెడ్డి, బి.యోగానందచటర్జీ, నందిపాటి నల్లయ్య, దావులూరు చినబాబు, ఆలపాటి వెంకటేశ్వరరావు, కె.శివారెడ్డి, తాతా శివయ్య, కారుమంచి సురేష్, మేకతోటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు

**గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, జూలై 20 ప్రభాతవార్త:** కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పాదర్శకంగా అందిస్తున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం మండలంలోని పేటసన్నిగండ్లలో నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా నవరత్నాలు అందిరికీ అందించాలన్నదే తమ ధ్యేయమన్నారు. పార్టీలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించామన్నారు. పార్టీ కోసం కష్టించే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం అందుతుందన్నారు.



గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులకు అన్ని విధాలుగా ఆదుకునేది వైసీపీ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, ఉన్నం గిరి, సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, ఎంపీటీసీ గాడిపత్రి రమాదేవి, పూర్ణయ్య, కొంగర ఇందిరాదేవి, జడ్పీటీసీ షఫి, పాతూరి రామిరెడ్డి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, జక్కిరెడ్డి నాగిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, కొమెర పిచ్చయ్య, వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ జానీబాషా, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి నల్ల గురవారెడ్డి, యువజన నాయకుడు చిరుమామిళ్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రమాదేవి, అంజయ్య, గోపి, విజయభాస్కరరెడ్డి, శాంసన్, మీరా హుస్సేన్, కోటేశ్వరరావు, రామాంజినేయులు, వలి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు సైకిళ్లు అందజేత

**కారంపూడి, జూలై 20 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సైకిళ్లను అందజేశారు. ఎత్తు తక్కువగా ఉన్న ఏడుగురు చిన్నారులకు తన సొంత ఖర్చుతో వీటిని అందించారు. అలాగే మరో అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో పిచ్చిమొక్కలు అధికంగా ఉండడంతో వాటిని తొలగింపజేయించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# చదరంగం ఆడితే మేధాశక్తి పెరుగుతుంది

**మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త:** చదరంగం క్రీడ ఆడడం వలన మేధాశక్తి పెరుగుతుందని పట్టణ సీఐ బాలకృష్ణ అన్నారు. ప్రపంచ చెస్ దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో వాసవీ క్లబ్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెస్ క్రీడాకారుడు, పల్నాడు చెస్ అకాడమి కోచ్ కాంతికిరణ్‌ను దుశ్శాలువలతో సన్మానించారు. సీఐ బాలకృష్ణ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు చెస్ క్రీడా ఆడేలా ప్రోత్సహించాలన్నారు. పల్నాడు ప్రాంతంలో చెస్ క్రీడాకారులను తయారు చేస్తున్న కోచ్ కాంతికిరణ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి చెన్నకేశవరావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు మేడం వెంకటలక్ష్మి, తిరువీధి వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్‌ఏల దీక్ష

**మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏ సంఘం నేతలు గురువారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట గురువారం దీక్ష చేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయాలన్నారు. పే స్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్‌ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లుగా వీఆర్‌ఏల సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొనిగే ఆనందరాజు, తీగల రామారావు, ఇషావలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో బుధవారం రాత్రి జరిగింది. పట్టణంలోని నెహ్రూనగర్ 2వ లైన్‌కు చెందిన మూఢావత్ శివనాయక్ తన ద్విచక్ర వాహనంపై పట్టణ శివారులోని రాయవరం జంక్షన్‌కు బయలుదేరాడు. మార్గ మధ్యంలోని కోలా నరసింహారెడ్డి నగర్ వద్దకు రాగానే రోడ్డుపై ఫోన్ మాట్లాడుతూ అటు, ఇటు నడుస్తున్న ముఖేష్ (30) అనే వ్యక్తి హారన్ కొడుతున్నా పట్టించుకోకుండా బైకుకు ఎదురుగా రావడంతో ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ముఖేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మాచర్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా మృతుడు బీహార్ రాష్ట్రం జమ్మూ జిల్లా, ఒరియా గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

# విజయపురిసౌత్‌లో ప్రారంభమైన జగనన్న సురక్ష

**విజయపురిసౌత్, జూలై 20 ప్రభాతవార్త :** అర్హులు ఉండి ఏ కారణంచేతనైన పొరపాటున ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలని జగనన్న సురక్ష ద్వారా ఇంటింటిని జల్లెడ పట్టి మరీ వారికి లబ్ది అందించేలా, ఇంకా ఎవరికైనా సర్టిఫికెట్ అవసరమైతే (జనన, మరణ, కుల, సిసిఆర్‌సి కార్డులు, రేషన్‌కార్డు విజన్, హౌస్ డివిజన్ మొదలైన 11 రకాలు) సర్వీస్ ఫీజు కూడా లేకుండా ఉచితంగా వారికి అందేలా చేయి పట్టుకొని నడిపిస్తున్న ప్రభుత్వం. జగనన్న సురక్ష ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయపురిసౌత్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాచర్ల మండల పరిషత్ భివృద్ధి అధికారి కోటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ వాణి, జెడ్పీటీసీ మల్లు స్వామి, మాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బూడిద మంగమ్మ తనయుడు బూడిద శ్రీనివాసరావు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, ఎంపిపి సుజాత కోటిరెడ్డి, మాచర్ల మండల సచివాలయ కన్వీనర్ శౌరెడ్డి వీరారెడ్డి, క్యాంప్ స్కూల్ హెడ్ మాస్టర్ మల్లికార్జునరావు, తంగిరాల రామిరెడ్డి, సుబ్రమణ్యం, లాకా వెంకటరమణ, పంచాయితీ కార్యదర్శి దస్తగిరి, సచివాలయ సిబ్బంది, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్, అంగన్‌వాడీ, ఆశ వర్కర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం లబ్దిదారులకు ధృవపత్రాలను అధికారుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పట్టణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** పట్టణంలో 8,9,10 వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీకారం చుట్టారు. 8,9 వార్డులకు సంబంధించి సి.సి.రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ఆయన శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకాష్‌నగర్‌లో గడపగడపకు కార్యక్రమం ద్వారా రూ.60 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. సంక్షేమ పథకాలతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా ఆయా పనులను చేపడుతుందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అమలు చేస్తున్నామన్నారు. మరో వైపు ప్రజలకు జగనన్న సురక్ష ద్వారా మేలు చేసే కార్యక్రమాలను చురుగ్గా నియోజకవర్గంలో నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు తమవంతు మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆయా వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్ మాగులూరి రమణారెడ్డి, ఎస్.టి.కార్పోరేషన్ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరరావు, బిఎస్ఆర్‌కె రాజు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఇస్సపాలెం అమ్మవారి ఆలయానికి రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణానికి రూ.లక్షా 116లను దాతలు దొంతు నాగలక్ష్మికుమారి జ్ఞాపకార్ధం భర్త రామకృష్ణ, కుమారుడు లక్ష్మీనారాయణ - వెంకటకిరణ్మయి గురువారం అందజేశారు. దేవస్థాన పునర్ నిర్మాణానికి విరాళాలు అందిస్తున్న దాతలకు పన్ను మినహాయింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి తెలియజేశారు.

# మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్‌గా ఎజ్రా బాధ్యతల స్వీకరణ

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన వైకాపా ఎస్సీ సెల్ నాయకులు కందుల ఎజ్రా రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు ఆయనకు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో రెల్లీ కార్పోరేషన్ ఛైర్మన్ మధుసూదనరావు, ఎస్సీ కార్పోరేషన్ వైస్ ఛైర్మన్ చినరాముడు, జనరల్ మేనేజర్ సునీల్‌రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల ఎజ్రా మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర డైరెక్టర్ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఏపి పిజీ సెట్‌లో ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థినికి 6వ ర్యాంక్

**నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన షేక్.అమిరున్నీసా ఏపి పిజీ సెట్‌లో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్‌ను సాధించారు. ఆంధ్రా యూనివర్శిటీ విశాఖపట్నం వారు నిర్వహించిన 2023 జూన్ మాసంలో ఏపి పిజీ సెట్‌ను నిర్వహించారు. కళాశాలకు చెందిన షేక్.అమిరున్నీసా బిఏ పూర్తి చేసుకొని ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో 6వ ర్యాంక్‌ను సాధించడం కళాశాలకు గర్వకారణమని ఆయన తెలిపారు. ఆ విద్యార్థిని అభినందన కార్యక్రమంలో అధ్యక్షులు విజయ్‌కుమార్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన నేతల అరెస్టులు సరైంది కాదు

**జనసేన జిల్లా కార్యదర్శి అంకారావు**

**గురజాల, జూలై 20 ప్రభాతవార్త:** జనసేన పార్టీ నేతల అరెస్టులు సరైంది కాదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కటికల అంకారావు మండిపడ్డారు. పిడుగురాళ్ల మండలం తుమ్మచెరువు టోల్‌ప్లాజా వద్ద నిరసనకు సిద్ధం అవుతుండగా గురువారం పోలీసులు అంకారావును హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల బైపాస్‌కు సంబంధించి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరగా, ఆ సమయం ముగిసినా స్పందించలేదని అన్నారు. దీంతో నిరసనకు సమాయత్తమవుతుండగా తనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి క్యూబ్ సంస్థలో కుమ్మక్కవకుంటే తమ పార్టీ నేతలను ఎందుకు అరెస్ట్ చేయించారని ప్రశ్నించారు. అరెస్టులు చేయించినంత మాత్రాన తమ వైఖరి ఆగదని, సమస్యను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని సమస్యను ఆపడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేకువ జామున 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు హౌస్ అరెస్ట్ చేయడానికి మా నాయకుడు ఏం తప్పు చేశారంటూ జనసైనికులు మండిపడ్డారు.



# వ్యక్తిని టార్గెట్ చేయడం సరైన వైఖరి కాదు

**టీడీపీ కౌన్సిలర్ చాగంటి**

**గురజాల, జూలై 20 ప్రభాతవార్త:** వైసీపీ నేతలు తనను టార్గెట్ చేస్తూ వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైంది కాదని టీడీపీ 11వ వార్డు కౌన్సిలర్ చాగంటి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు అభివృద్ధి, రాజకీయ పరమైన అంశాలపై మాట్లాడాలి గానీ వ్యక్తిగత దూషణలు సమంజసం కాదన్నారు. వ్యక్తిగతం చేసే నైజం టీడీపీకి లేదన్నారు. యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఇది ప్రజలందరికీ తెలుసునన్నారు. ఆయన వెంట టీడీపీ పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంబాబు తదితరులు ఉన్నారు.



# అక్రమ నిర్మాణాలు ఆపాలంటూ నిరసన ర్యాలీ

**వినుకొండ, జులై 20, ప్రభాతవార్త:** స్థానిక వెన్నపూస కాలనీ వాగులో అధికార పార్టీకి చెందిన వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు పట్టణంలో నిరసన ర్యాలీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముని వెంకటేశ్వర్లు, నాసర్‌బి, రంజాన్‌బి, తిరుమల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా

**వినుకొండ, జులై 20, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక శివయ్య స్తూపం సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం గురువారం జరిగింది. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ పది వేలు జీతం ఇస్తామని విధుల్లోకి తీసుకొని ఆరువేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఇది దుర్మార్గం అన్నారు. తగిన వేతనాలు చెల్లించి బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



# విద్యార్థినికి చిట్టా ఆర్థిక సహాయం

**సత్తెనపల్లి, జూలై 20 ప్రభాతవార్త :** మండలంలోని యర్రగుంటపాడు గ్రామానికి చెందిన వెన్నా శ్రీనివాసరెడ్డి - విజయలక్ష్మిల కుమార్తె వెన్నా దేవిశ్రీ లక్ష్మీ జాహ్నవికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, ఈశ్వర్‌సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, వైకాపా నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం విద్యార్థిని తల్లిదండ్రులకు చిట్టా రూ.20 వేలను అందజేశారు. పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, జాహ్నవి చదువుతో ఉత్తమంగా రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



# విద్యార్థులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెదకూరపాడు, జూలై 20 ప్రభాతవార్త :** విద్యార్థులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్.ఐ. వి.గౌతమి అన్నారు. గురువారం 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్లో దిశ చట్టం, మహిళల భద్రత, బాలికా సంరక్షణ, బాల్య వివాహాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నప్పుడు 1098 కి కాల్ చేయాలని, బాలల అపహరణ, వెట్టిచాకిరి, బాల్య వివాహాలు నేరమని వై.అల్లురెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీం మెంబర్స్ కె.మంగమ్మ, పి.చంద్రశేఖర్, బి.కోటేశ్వరరావు, అసిస్టెంట్ సిడిపిఓ బి.సరళ, సూపర్‌వైజర్ జె.భారతీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పాఠ్య పుస్తకాలు వెంటనే ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

**సత్తెనపల్లి, జూలై 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు వెంటనే ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డును ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు అమూల్య మాట్లాడుతూ కళాశాలలు తెరిచి 49 రోజులు గడిచినా ఇంతవరకు పాఠ్య పుస్తకాలు అందజేయకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే పాఠ్య పుస్తకాలను అందజేయకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు దుగ్గిరాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అధ్యక్షులు జోసఫ్ కార్తీక్, సాంబయ్య, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలగించిన ఓట్ల వివరాలు సేకరించండి

**పెదకూరపాడు, జూలై 20 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో గెలవాలనే ఆలోచనతో వైకాపా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అధికార యంత్రాంగాన్ని అడ్డు పెట్టుకొని తెదేపా మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. గురువారం నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడులో బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల బూత్ కన్వీనర్లతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితా ఆధారంగా తొలగించిన ఓట్లను గుర్తించి దానిని అధికారులు చూపిన కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. సాధారణ ఎన్నికలకు ఎదుర్కొవడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు. బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, భాష, శిక్షకులు రమేష్, రవి పాల్గొన్నారు.



# టిడిపి ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీ

**సత్తెనపల్లి, జూలై 20 ప్రభాతవార్త :** టిడిపి ఆధ్వర్యంలో మహిళల ఆత్మగౌరవ ర్యాలీని గురువారం పట్టణంలో నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రోజూ మహిళలపై దాడులు ఎక్కువయ్యాయని, అఘాయిత్యాలు, అత్యాచారాలు పెచ్చుమీరిపోయాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని మహిళలకు భద్రత కరువైందన్నారు. జగన్ మహిళా ద్రోహి అని, మహిళలకు జరుగుతున్న అన్యాయాల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఆంధ్ర రాష్ట్రం మహిళలకు భద్రత లేని రాష్ట్రంగా చరిత్రలో మిగిలిపోతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకురావాలని చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేసినప్పుడే మహిళలకు భద్రత లభిస్తుందని కన్నా అన్నారు. ర్యాలీలో పాల్గొన్న మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మిరప నర్సరీలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి

**పెదకూరపాడు, జూలై 20 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపాడు, 75 తాళ్ళూరు గ్రామాలలోని మిరప నర్సరీలను గురువారం ఉద్యానశాఖ అధికారి యు.శ్రీనిత్య సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ యాజమాన్య పద్ధతులు, నారు పెంచే విధానం, కలుపు నివారణ చర్యల గురించి వివరించారు. తదుపరి వారికి రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు క్రయ విక్రయాలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. అదే విధంగడా రైతులు తెచ్చిన నారు వేసేటప్పుడు రైతు నుండి విత్తనాల బిల్లు, రైతు మొక్క వివరాల ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.



# జిల్లా అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 27వ తేదికి వాయిదా

గుంటూరు స్పోర్ట్స్, జూలై 20, ప్రభాతవార్త : అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 21వ తేది బి.ఆర్.స్టేడియంలో నిర్వహించనున్న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు వర్షం కారణంగా వాయిదా వేసినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు తిరిగి ఈనెల 27వ తేదిన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 96666 35296లో సంప్రదించాలని తెలిపారు.

# వానాకాలంలో.. నేల శుభ్రంగా..

వర్షాకాలంలో బయటి నుంచి ఇంటికొచ్చే వాళ్ల ద్వారా బురద, క్రిములు.. వంటివన్నీ ఇంట్లోకి చేరతాయి. అందుకోనూ నేలపై అంటుకున్న మురికి, మరకలు ఓ పట్టాన వదలవు. అలాగని వాటిని వదిలేసి చేజేతులా



అనారోగ్యాలు కొనితెచ్చుకోలేం. కాబట్టి వానాకాలంలో ఇంట్లోని ఫ్లోర్‌ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందే! తద్వారా ఇంటిని క్రిమి రహితంగా ఉంచుకోవచ్చు. అందుకోసం ఏం చేయాలో చూద్దాం రండి..

**తేమ పీల్చుకోకుండా...** వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. పైగా తరచూ వర్షాలు కురుస్తూ ఉంటాయి. దీంతో ఫ్లోర్ కాస్త చెమ్మగా మారుతుంది. సోప్‌స్టోన్, గ్రానైట్ తరహాఫ్లోర్ అయితే ఈ విషయంలో కాస్త జాగ్రత్త పాటించాల్సిందే. ఎందుకంటే వీటికి తేమను పీల్చుకొనే గుణం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఏదైనా మరక అయితే అది వెంటనే గట్టిపడిపోతుంది. ఇక దాన్ని వదిలించడం కష్టమవుతుంది. అందుకే వాటిపై మార్బుల్ సీలర్ వేయడం మంచిది. ద్రవరూపంలో ఉండే దీన్ని మెత్తటి పెయింట్ బ్రష్ లేదా శుభ్రమైన వస్త్రం సాయంతో అప్లై చేస్తే సరిపోతుంది. లేదా ఫ్లోర్ పాలిషింగ్ చేయించడం ద్వారాకూడా తేమను పీల్చుకొనే గుణాన్ని తగ్గించవచ్చు.



**వేడినీటితో..** వర్షాకాలంలో రోడ్ల పైకి చేరే మురుగు నీటి కారణంగా హానికారక క్రిములు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. అందుకే వాటిని అరికట్టే విధంగా గచ్చుని శుభ్రం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం అప్పుడప్పుడూ ఫ్లోర్‌ని వేడి నీటితో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నూలు వస్త్ర లేదా స్పాంజ్‌తో తుడిస్తే సరిపోతుంది. దీనికోసం ఫ్లోర్ క్లీనర్లను సైతం ఉపయోగించవచ్చు. సాధారణమైన లేదా టైల్స్ ఉన్న ఫ్లోర్ విషయంలో ఈ రెండు చిట్కాలను పాటించవచ్చు. అదే మార్బుల్ ఫ్లోర్ అయినట్లైతే.. వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా తయారుచేసిన మార్బుల్ ఫ్లోర్ క్లీనర్లు ఉపయో గించడం మంచిది. వీటివల్ల అవి పాడవకుండా ఉంటాయి. అలాగే వెనిగర్, నిమ్మ అమ్మోనియా వంటి వాటిని మార్బుల్ ఫ్లోర్ శుభ్రం చేయడానికి ఉపయోగించక పోవడమే మంచిది.



**కిచెన్‌లో ఇలా...** ఇంట్లో మిగిలిన గదులన్నింటిలోనూ నేలను శుభ్రం చేయడం ఒకెత్తయితే..కిచెన్‌లో ఫ్లోర్‌ను శుభ్రం చేయడం మరో ఎత్తు వంట చేసేట ప్పుడు చిందే నూనె కారణంగా అక్కడ జిడ్డుగా తయారవు తుంది.కాబట్టి దీన్ని శుభ్రం చేసేట ప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. దీనికోసం పావు బకెట్ వేడినీళ్లలో అరకప్పు వెనిగర్ వేసి మిశ్రమంగా తయారుచేయాలి. దీనిలో మాప్‌ను ముంచి నేలను శుభ్రం చేయాలి. అప్పై పొడి వస్త్రంతో తుడిచేస్తే సరిపోతుంది. వంట చేసేటప్పుడు పొరపాటున నూనె కిందపడిపోతే దానిపై పేపర్ టవల్‌ని వేయాలి. ఇది నూనెను పీల్చేస్తుంది. ఆ తర్వాత మెత్తటి వస్త్రాన్ని ఫ్లోర్ క్లీనర్‌లో ముంచి తుడిస్తే జిడ్డు త్వరగా వదిలి పోతుంది. ❑

# ప్రాచీన కళలకు ప్రాణం పోస్తూ..



**కళలు సంస్కృతికి ప్రతిబింబాలు. అలాంటి అద్భుత కళా రూపాల్లో చేనేత కూడా ఒకటి. మగువల మనసు దోచు కునే ఈ పనితనం వెనుక ఎంతో చరిత్ర దాగుంది. మరెన్నో కథలనూ తనలో ఇముడ్చుకుంది. దాన్నే వెలికి తీయా లనుకున్నారు ఫ్యాబ్రిక్ స్పెషలిస్ట్ హేమలత, 'పునరుజ్జీవన ట్రస్ట్'ని స్థాపించి అరుదైన నేత పనితనాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు.**

'భారతదేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనం. ఇక్కడ ప్రతి కళకూ చరిత్ర ఉంటుంది. ఇందులో చీర ఓ సంప్రదాయం' అంటారు హేమలత బెంగళూరులో పుట్టి పెరిగిన ఆమెకు సంప్రదాయాలన్నా, కళారూపాలన్నా ఎనలేని మక్కువ. అదే ఆమెను కర్ణాటక లోని పురాతన నేత కళ పునరుద్ధరణపై దృష్టి సారించేలా చేసింది.

యూఎస్‌లోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీలో పనిచేసి 2014లో భారత్‌కి తిరిగి వచ్చారావిడ. చేనేత కళలపై ఆసక్తితో 'ఫ్యాబ్రిక్స్ అండ్ క్రాఫ్ట్స్'లో డాక్టరేట్ చేశారు. ఆ సమయంలో చేనేత గ్రామాల్లోని నేత కార్మికులతో మాట్లాడినప్పుడు.. ఎంతో మంది నేతన్నలు వృత్తిని వదిలేసిన తీరూ, ఎన్నెన్నో కళారూపాలూ, నైపుణ్యాలూ మరుగున పడిపోతున్న వైనం ఆమెను కదిలించాయి. ఆ తర్వాతే..కళాకారులు, స్థానిక చేతి వృత్తి నిపుణులకు చేయూతనిస్తూ అవసాన దశకు చేరుకున్న నేత నైపుణ్యాలకు ఆదరణ కల్పించాలను కున్నారు. దాని కోసమే 'పునరుజ్జీవన ట్రస్ట్'ని ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని చేనేత కార్మికులు, కళాకారులతో కలిసి పనిచేస్తున్నారు.

**శిక్షణా ఇస్తున్నారు.....** జీఐ ట్యాగ్ ఉన్న మైసూరు సిల్క్, సంప్రదాయ ఇల్కల్ వంటి చేనేత వస్త్ర రకాలకు దక్షిణాది రాష్ట్రాల్లో గొప్ప పేరు. అయితే, అవి అందరికీ అందుబాటులో లేవలని తెలుసు కున్నారు హేమ. పురాతన చీరల శైలులూ, పనితనం వంటి వాటి గురించి విచారిస్తుంటే 250 ఏళ్ల నాటి 'పట్టెడ అంచు' చీర ప్రాధాన్యత తెలిసింది. ఇది గజేంద్రగడ్, బెల్గాం, రాయచూర్, కోడల్, బీదర్, బళ్లారి, గుల్బర్గా, ధార్వాడ్ ప్రాంతాలలో బాగా ప్రసిద్ధి చెందింది. చీర అంచుతోనే విశిష్ట లక్షణాన్ని ప్రోది చేసు కున్న ఈ పనితనానికి మళ్లీ పేరు తేవాల నుకున్నారు. అలానే 'సుధా కడి, గోమితేని, హుబ్లీ చీర' వంటివెన్నో శైలులు వెలుగులోకి వచ్చాయి. పవర్ లూమ్‌పై చేయి సాధించడంతో.. వీటిని నేసే నేతన్నల సంఖ్య తగ్గి పోయింది. వారిని అతికష్టం మీద వెతికి పట్టుకున్నారు హేమ. మరో 20 రకాల పురాతన చేనేత పద్ధతుల్లోనూ నేసే పనిలో పడ్డారు. ఇందుకోసం నిపుణు లైన పని వారూ, నూలు వడికేవారు. రంగులద్దే వారు, ఎంబ్రాయి డరీలు చేసేవారు. క్విల్టర్స్, బ్లాక్ ప్రింటర్స్.. వంటి కళాకారులందరినీ ఈ వేదికపైకి తెచ్చి ఆ ఉత్పత్తు లను మార్కెట్ చేస్తున్నారు. తర్వాత తరం వారికి ఈ కళల్ని పరిచయమూ చేస్తున్నారు. ఉత్తర కర్ణాటకలో నాబార్డు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఔత్సాహికులకు వీవింగ్ టెక్నిక్స్‌నూ నేర్పిస్తున్నారు.

**ఇబ్బందులెన్నో....** ప్రాభవం కల్పోతోన్న చేనేత చీరలకు వైభవం తీసుకు రావడం అంత సులువైన పనేమీ కాదు. ఎందరో చేనేత కార్మికులు పని దొరక్క వృత్తిని వదిలేశారు. తిరిగి వారిని ఆ వృత్తిలో కొనసాగేలా చేయడానికి చాలా కాలమే పట్టిందామెకు తరచూ చేనేత చీరలతో వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి తమ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రారంభించారు. ఆధునిక తరాలకు ఆకట్టుకోవవడం కోసం శతాబ్దాల నాటి చీరలకు ఫ్యాషన్ టచ్ ఇస్తున్నారు. తాజాగా భారతీయ మహిళా శాస్త్రవేత్తల సంఘం సర్వర్ణోత్సవ వేడుకల్లో 37 మంది సీనియర్ శాస్త్రవేత్తలు వీటిని ధరించి వేదికపై సందడి చేయడంతో మరోసారి ఈ ట్రస్ట్ పేరు, హేమ కృషి వార్తల్లో నిలిచాయి. ఇద్దరితో ఆరంభమైన వీరి ప్రయాణంలో 55 మంది నేతన్నలూ, 20మంది రంగులద్దే కార్మికులూ తోడయ్యారు. వందల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఎగుమతులతో కోట్ల రూపాయల టర్నోవర్‌నీ అందుకుంటోంది. వీటన్నింటి కన్నా ముఖ్యంగా అంతరించి పోయా మనుకున్న నైపుణ్యాల నుకాపాడగలగడం ఎక్కువ తృప్తిని ఇస్తోందంటారు హేమ. ❑

# మహిళలకు చిక్కుడు మంచిది

**అన్ని సీజన్లలోనూ దొరికే చిక్కుడు కాయల్ని చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇవి మహిళల ఆరోగ్యానికి గట్టి మేలే చేస్తాయి.**



- మనలో చాలా మందిలో ఉండే సమస్య రక్తహీనత. చిక్కుడు ఈ సమస్యను దూరం చేస్తోంది. చిక్కుడులో ఐరన్ అధిక మోతాదు లో లభిస్తుంది. హిమోగ్లోబిన్‌లో ఉండే ఐరన్.. ఆక్సిజన్ రవాణాలో, నిల్వలో కీలక పాత్ర పోషిస్తుంది.
- .కాబోయే తల్లులు తమ ఆహారంలో చిక్కుళ్లకు తప్పక చోటివ్వాలి. వీటిలో అధిక మోతా దులో దొరికే ఫొలేట్.. కణాల ఉత్పత్తి, అవయవ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుంది. తొలి త్రైమాసికంలో ఫొలేట్ సరైన మోతాదులో అందకపోతే న్యూరల్ ట్యూట్ లోపాలు వస్తాయి. దీనివల్ల శిశువుల్లో మెదడు, వెన్నుపాము ఎదుగుదల సరిగ్గా ఉండదు.
- . దీన్లో ఎక్కువ మోతాదులో ఉండే మెగ్నీషియం, మాంగనీస్, కాపర్.. దంతాలూ, ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ముఖ్యంగా ఇవి వయోధిక మహిళల్లో ఎముకల సమస్యల్ని దూరం చేస్తాయి.
- చిక్కుడులో విటమిన్ ఇ,కె ఉంటాయి. గాయాలైనపుడు రక్తం గడ్డ కట్టడంలో విటమిన్–కె, ఆక్సిజన్‌ని తీసుకువెళ్లే ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో విటమిన్–ఇ సాయపడతాయి.
- పొటాషియం, మెగ్నీషియం, రక్త నాళాలపైన ఒత్తిడి పడకుండా చేసి గుండె ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. చిక్కుడులో ఈ రెండూ అధికంగా ఉంటాయి.
- చిక్కుడులో పీచు పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పోషకాల గని అయిన చిక్కుడులో క్యాలరీలు మాత్రం చాలా తక్కువ. కాబట్టి బరువు నియంత్రణకీ సాయపడతాయి. అందుకే చిక్కుళ్లను తరచూ మీ ఆహారంలో భాగం చేసుకోండి. ❑

# తలకు నూనె అవసరమే..

**తలకి నూనె రాస్తే ముఖం కూడా జిడ్డుగా మారుతుం దనుకుంటాం. అందుకే వీలైనంత దూరం పెడుతుం టాం. కానీ వేడికి జుట్టు కళా విహీనంగా మారుతుంది. పోషణా అందదు. కాబట్టి.. వీలున్నప్పుడల్లా పట్టించేయండి.**



1. వేడికి మాడు నొప్పి వస్తుంది. తలపై చర్మం పొడిబారడం వల్లే ఈ సమస్య. కాబట్టి, కొబ్బరి, బాదం, ఆముదం ఇలా ఏదో ఒక నూనెతో తలకు మసాజ్ చేయాలి. నూనె తలలోకి ఇంకి మాడు చల్లబడుతుంది. హాయిదనం కలుగుతుంది. ఒక గంట తర్వాత తలస్నానం చేస్తే సరి. కుదుళ్లకు కావాల్సిన తేమా అంది, కురులు మృదువుగా మారతాయి.
2. వేగంగా పని ముగుస్తుందని తల అరబెట్టేందుకు డ్రైయ్యర్లు వాడతాం. వాటి పర్యవసానాలు ఏంటో తర్వాత తెలుస్తాయి. వీటి నుంచి వెలువడే వేడికి వెంట్రుకలు గడ్డిలా తయారవుతాయి. అవి తిరిగి జీవం నింపుకోవాలన్నా.. ఆరోగ్యంగా ఎదగాలన్నా కనీసం వారినికోసారైనా నూనెతో మసాజ్ తప్పనిసరి.
3. తలపై చుండ్రుకు చెమట కూడా కారణమే. దీనికి దురద, దద్దుర్లు అదనమై ఇబ్బంది పెడతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా వేపనూనెతో మాడుకు మసాజ్ చేస్తే చుండ్రు సమస్య తగ్గటమే కాదు.. ఇతర ఇన్ఫెక్షన్ల నుంచీ విముక్తి.
4. వెంట్రుకల్లో నూనె పాళ్లు తగ్గడం కూడా తెల్లబడటానికి కారణమే. కాస్త వేపాకు, కరివేపాకు వేసి, కాగబెట్టిన నూనెను పట్టించండి. శిరోజాలు నల్లగా నిగనిగలాడతాయి. ఒత్తిడి కూడా తగ్గుతుంది. ❑

# ఉల్లాసంగా తగ్గేయండి !

**బరువు తగ్గాలంటూ రకరకాల డైట్‌లను అనుసరించే అమ్మాయిలెందరో! చాలా కఠినంగా అమలు చేస్తుంటారు కదా.. నీరసంతో పడిపోయేవారూ లేకపోలేదు. దీంతో డైటింగ్ మానేస్తుంటారు. ఉల్లాసంగా అంటూనే కొవ్వు తగ్గే మార్గాలు కావాలంటే నిపుణుల సూచనలు తెలుకుందాం..**



- కెలోరీలకు కళ్లెం బరువు తగ్గే క్రమంలో అమ్మాయిలు అనుసరించే ప్రధాన సూత్రమిది. ఒండి నడవడానికి చమురలాగా.. శరిరం పనిచయడానికి శక్తి కావాలిగా! కాబట్టి తగినన్ని కెలోరీలు, అవసరమైన పోషకాలు అందుతున్నాయా గమనించుకోండి.
- చెమట చిందించడంపైనే దృష్టి పెట్టొద్దు. తగినంత నీరూ శరీరానికి అందాలి. కొబ్బరినీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు, జావ, కెలోరీలు తక్కువ. తక్షణ శక్తిని అందించగలవు. గుర్తుంచుకొని మరీ వీటిని తరచూ తీసుకోండి. శరీరంలో నీరు తగ్గినా శక్తి తరుగుతుంది.
- ప్రొటీన్ అందుతోందా? ఇది తగ్గినా నిస్సత్తువ ఆవరిస్తుంది. శరీరం తనను రిపేర్ చేసుకోవడానికీ కావాల్సిన ప్రొటీన్ అందించాల్సిందే.
- తిండి ఆపేస్తే బరువు తగ్గుతారంటే అపోహే! కావాల్సిన పరిమాణాల్లో ఆహారాన్ని అందిస్తూనే స్ట్రెంత్ ట్రెయినింగ్ వగైరా చేయండి. కెలోరీలు తగ్గడమే కాదు. మనసుకీ ఉల్లాసం.
- బరువు తగ్గే క్రమంలో ఎవరినీ అనుసరించొద్దు. ప్రతి ఒక్కరి శరీరమూ ప్రత్యేకమే. మీ బరువు ఎత్తు ఆధారంగా రోజులో ఎంత ఆహరం, శారీరక శ్రమ అవసరమో తెలుసుకొని దాని ప్రకారం ప్లాన్ చేసుకోండి. ఇవన్నీ పాటిస్తే బరువు తగ్గే క్రమమూ ఉల్లాసంగా మారుతుంది. ❑

# చెలి చిట్కా



దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్లు చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑

# దేవేంద్ర వైభవం

ఆధ్యాత్మికం

భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులకు నిలయం స్వర్గం. ఆ స్వర్గానికి అధిపతి, దేవతలకురాజు ఇంద్రుడు. అంతటి భోగాలు అనుభవిస్తాడు కనుకనే ఇంద్రభోగాలనే పదం వాడుతుంటాం. ఆ ఇంద్రుడే తూర్పు దిక్కుకు అధిపతి కూడా. అదితి, కశ్యపుల తొలి సంతానం ఇంద్రుడు. వేదాలు, ఉపనిష్నత్తులు, రామాయణ, భారత, భాగవతాల్లో ఇంద్రుడి ప్రస్తావన కనిపిస్తుంది. పూర్వం వర్షాల కోసం ఇంద్రుణ్ణి అర్చించేవారు. అదే ఆయన గర్వానికి కారణమైంది. గోవర్ధనగిరిని ఎత్తి కృష్ణుడు ఇంద్రగర్వాన్ని అణచాడు. ఇంద్రుడు అనేది వ్యక్తి పేరుకాదు. పదివ పేరు. ఇంద్ర పదవిని పొందాలంటే నూరు యజ్ఞాలు చేయాలి. ఒక్కొక్క మన్వంతరంలో ఒక్కొక్కరు ఇంద్రుడుగా ఉన్నట్టు పురాణాలు వివరిస్తున్నాయి. సుశాంతుడు, విబుడు, మనోజవుడు, బలిచక్రవర్తి తదితరులు ఇంద్ర పదవిని అధిష్ఠించారు. ఇంద్రుడికి ప్రత్యేక ఆయుధాలు, అలంకరాలు, అధికారాలు, సౌకర్యాలు, భోగాలు ఉంటాయి. దేవేంద్రుడికి వజ్రాయుధం అనే ఆయుధం, ఐరావతం అనే ఏనుగు, శచీదేవి అనే భార్య, ఉచ్ఛ్రాశ్రవం అనే గుర్రం ప్రత్యేకంగా ఉంటాయి. ఇంద్రుడు కొలువుదీరిన సభ సుధర్మ, ఆయన రథసారథి మాతలి. ఇంద్రుడి ఉద్యానవనం నందనవనం, ఆయన కుమారుడు జయంతుడు, కుమార్తె జయంతి ప్రతి సంవత్సరం చైత్ర పూర్ణిమ నాడు తమలపాకులు, కొబ్బరికాయతో కలశం పెట్టి ఇంద్రుణ్ణి ఆవాహన తచేసి షోడశోప చారాలతో పూజించడం అనవాయితీ.



# తోట మట్టిలో పోషకాలుండేలా..

పోషకాలుండేలా.. మట్టి బలంగా ఉంటేనే మొక్కలకు కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా పెరుగుతాయి. అలాగన రసాయనికి ఎరువులను వాడొద్దు. ఇవి క్రమేపీ మట్టిని బలహీనపరుస్తాయి. పోషకాలు తగ్గి, మట్టి సహజత్వాన్ని కోల్పోతుంది. అలాకాకుండా వ్యర్థాలతోనే మట్టిని పోషకాలమయంగా మార్చుకోవచ్చు.

**ఎరువు తయారీకి :** ఇంటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చు. ఇది మట్టిని పోషకాలమయం చేస్తుంది. మొక్క ఎదుగుదలకు అవసరమయ్యే సూక్ష్మజీవులను అందిస్తుంది. ఓ గొయ్యి తీసి వంటింటి వ్యర్థాలను నింపి ఆకులు, గడ్డితో కప్పాలి. మార్కెట్లో దొరుకుతున్న కంపోస్ట్ బాక్సుని కూడా దీనికి వినియోగించొచ్చు.

**వ్యర్థాలతో :** పాతచెక్క, కార్డ్‌బోర్డు ముక్కలు, రాలిన ఆకులు, కొమ్మలు, కాగితాలను కలిపి కంపోస్ట్ చేయొచ్చు. వంటింటి వ్యర్థాలైన పండ్లు, కూరగాయల తొక్కలు, వడలిక పూలు, కుళ్లిన కాడలు, గడ్డి వంటివన్నీ ఎరువు తయారీకి పనికొస్తాయి. ఇందులో వ్యర్థ ఆహారపదార్థాలు, చీడపట్టిన కొమ్మలు వంటివి మాత్రం కలపకూడదు. గోతిలో వేసిన ఈ చెత్తపై కొంత మట్టికప్పి ఐదారు నెలలపాటు మూసేయాలి. పొడిపొడిగా మారే ఈ మట్టిలో మొక్కలకుకావాల్సిన పోషకాలుంటాయి.

**పెరటి ఎరువు...** కూరగాయల మొక్కల కోసంప్రత్యేకంగా పెరటి ఎరువును తయారు చేసుకోవచ్చు. పేడ, కోడి మాంసం, చేపల వ్యర్థాలు రంపపు పొట్టు, కోడి పెంటను గోతిలో నింపి నీళ్లు చల్లి కప్పి ఉంచాలి. నాలుగైదు వారాల తర్వాత ఇది ఎరువుగా మారుతుంది. దీన్ని మొక్కలు నాటేటప్పుడు వాటి మొదళ్లలో వేస్తే ఇందులోని ఫాస్ఫరస్ ఆరోగ్యంగా ఎదగడానికి తోడ్పడుతుంది. చామంతి, బంతి మొక్కలు సీజన్ తర్వాత వడలిపోతుంటాయి. అటువంటి మొక్కలను తొట్టె నుంచి తీసేసి ఆ మట్టిని పెరట్లో మొక్కల చుట్టూ లేదా ప్లాంట్ బెడ్స్‌కు సరిహద్దులాసర్దినా చాలు పోషకాలు అందుతాయి. ❑



# బీట్‌రూట్ హల్వా

**కావలసినవి :**

బీట్‌రూట్–200గ్రాములు, కోవా–50 గ్రాములు, జీడిపప్పు– 15 గ్రాములు, పంచదార–150 గ్రాములు, నెయ్యి – 20 గ్రాములు, ఎండుద్రాక్ష– 10 గ్రాములు, బాదం–10 గ్రాములు, యాలకులు10గ్రాములు.

**తయారీ విధానం :** బీట్‌రూట్ పొట్టు తీసి సన్నగా తరగాలి. స్టవ్‌పై కడాయి పెట్టి నెయ్యి వేసి వేడి అయ్యాక బీట్‌రూట్ తురుము వేసి వేగించాలి. బాగా వేగిన తరువాత పంచదార, కోవా వేసి మరో మూడు నిమిషాల పాటు వేగించుకోవాలి. తరువాత కొన్ని బాదం పలుకుల, జీడిపప్పు, యాలకుల పొడి వేసి మరికాసేపు వేగనివ్వాలి. చివరగా బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్షతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑





## మణిపూర్ ఘటనపై సుప్రీం చీఫ్ జస్టిస్ సీరియస్

**న్యూఢిల్లీ, జులై 20:**మణిపూర్‌లో జరిగిన అఘాయిత్యాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగాపరిగణించింది. ఘటన చాలా బాధాకరమని పేర్కొం టూ, నేరస్తులను శిక్షించే విషయంలో ఇప్పటివరకు ఏం చేయలేకపోయారని కేంద్ర,మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాలపై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వం లోని బెంచ్ గురువారం మండిపడింది. మీడియా, సామాజిక మాధ్యమాల్ల వైరల్ అయినదృశ్యాలు, కథనాల ఆధారంగా మణిపూర్ ఘటనను సుమోటాగా స్వీకరించింది సుప్రీంకోర్టు. సదరు విడియో దిగ్భ్రాంతికి గురి చేసేదిలా ఉందన్న సిజెఐ నేతృత్వంలోని ధర్మాసనం, నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. మహిళలను హింసకు సాధనాలుగా ఉపయోగించడం అంగీకరించలేని విషయం. ఇది మాన హక్కుల ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. మే3వ తేదీన ఈ ఘటన జరిగిందని అంటున్నారు.అలాంటప్పుడు ఇంతకాలం ఎలాంటి చర్యలు తీసుకున్నారు? మీకు కొంత సమయం ఇస్తున్నాం. ఈలోపు చర్యలు తీసుకోండి. లేదంటే మేం రంగంలోకి దిగుతాం. ప్రజాస్వామ్యానికి ఇది ఆమోదకరమైన విషయం కాదు అని పేర్కొంటూ, తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. మణిపూర్ కీచక పర్వంపై దేశం రగిలిపోతున్న వేళ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేనసింగ్ గురువారంఉదయం లైవ్ ద్వారా స్పందించారు. ‘ఘటనపై బాధగాఉంది. మానవత్వానికి వ్యతిరేకమైన ఈఘటనను ప్రతీ ఒక్కరూఖండించాలి.నిందితులను వెంటనే అరెస్టుచేయాలని పోలీసులను ఆదేశంచాం.మరణశిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది’ అని ఆయన తెలిపారు.

## తమిళనాడు బాలాజీ పిటిషన్‌పై సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జులై 20:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన తమిళనాడు మంత్రి వి సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన పిటిషన్లపై శుక్రవారం విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను కస్టడిలోకి తీసుకొని దర్యాప్తు చేయడాన్ని సమర్థిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానంలో సెంథిల్ బాలాజీ సవాల్ చేశారు. బాలాజీ తరపున సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ ఈడీ ఏ సమయంలోనైనా బాలాజీని కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉందని, ఈ పిటిషన్లపై వెంటనే విచారణ జరపాలని కోరారు. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపిస్తూ, మద్రాస్ హైకోర్టు ఆదేశాల్లో కొన్ని అంశాలను వ్యతిరేకిస్తూ ఓ పిటిషన్‌ను ఈడీ కూడా దాఖలు చేసిందని, దీన్ని కూడా కలిపి విచారించాలని కోరారు.దీంతో ఈ పిటిషన్లపై శుక్రవారం విచారణ జరిపేందుకు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ అంగీకరించారు. బాలాజీ అరెస్టును మద్రాస్ హైకోర్టు జులై 14న సమర్థించింది. ఇద్దరు న్యాయమూర్తులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయగా, మూడో న్యాయమూర్తి బాలాజీ అరెస్టును సమర్థించారు. బాలాజీ ఆసుపత్రిలో ఉన్న కాలాన్ని 15 రోజుల కస్టోడియల్ ఇంటరాగేషన్ నుంచి మినహాయించాలని ఈడీ చేసిన డిమాండ్ సరైనదేనని హైకోర్టు తెలిపింది. కాగా బాలాజీ 2014లో ఎఐఎడిఎంకె ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా పని చేసినప్పుడు అవినీతి కుంభకోణానికి పాల్పడినట్లు కేసు నమోదైంది. ఆయన 2018లో డిఎంకెలో చేరారు.

### గుజరాత్‌లో ఘోరం..యాక్సిడెంట్‌ను చూడబోతే..

## 9 మంది మృతి..13 మంది పరిస్థితి విషమం



**గాంధీనగర్, జులై 20:** గుజరాత్ అహ్మదాబాద్ నగరంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సర్ఖేజ్-గాంధీనగర్ హైవేపై ఉన్న ఇస్కాన్ వంతెనపై జరిగిన డబుల్ యాక్సిడెంట్‌లో 9 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 13 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, బుధవారం అర్ధరాత్రి దాటాక ఓ థార్ వాహనాన్ని ఓ డంపర్ ట్రక్కు వెనకాల నుంచి ఢీ కొట్టడంతో యాక్సిడెంట్ జరిగింది. ఆ సమయంలో జనం గుమిగూడి ఆ యాక్సిడెంట్‌ను చూస్తున్నారు. ఈ సమయంలో ఓ జాగ్వార్ కారు జనాల మీదకు దూసుకెళ్లింది. ఐకాన్ బ్రిడ్జ్ యాక్సిడెంట్‌లో గాయపడ్డ వాళ్లను వెంటనే ఆసుపత్రికి తరలించగా, 9మంది మృతి చెందారు. మృతుల్లో ఓ కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరో 13 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలా ఉండగా, జాగ్వార్ కారు మితిమీరిన వేగంతో దూసుకొచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం, గాయపడిన వాళ్లకు రూ.50 వేల సాయం రాష్ట్రప్రభుత్వం తరఫున అందిస్తున్నట్లు ప్రకటించారు. కారులో ఉంది ప్రముఖవ్యాపారి ప్రజ్ఞేష్ పటేల్ కుమారుడు తత్యా పటేల్ అని తెలుస్తోంది. ఘటన తర్వాత కొందరు ఆ యువకుడిని చితకబాదిన దృశ్యాలూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ తర్వాత అతన్ని పోలీసులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.



## కొండచరియలు విరిగిపడి 15 మంది మృతి!

**ముంబై, జులై 20:** మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడి పలువురు ఆదివాసీలు మృతి చెందారు. రాయిగఢ్ జిల్లాలోని ఖలాపూర్ సమీపంలోని కొండప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ఇర్షల్‌వాడి కొండపై ఉన్న గ్రామంలోని 30 ఇళ్లపై మట్టిపెళ్లలు, కొండరాళ్లు పడ్డాయి. దీంతో గృహాలు నేలమట్టం అయ్యాయి. ఈ ప్రమాదంలో కనీసం 15 నుంచి 20 మంది మృతి చెంది ఉండవచ్చని సీఎం ఏకనాథ్ షిండే వెల్లడించారు. దాదాపు 100 మంది శిథిలాల కింద చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వాహనాల్లో గ్రామానికి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో కాలినడకనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. దాదాపు 75 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ప్రమాదంపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గురువారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని కాపాడేందుకు రక్షణ చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఇప్పటికే రెండు బృందాలతో పాటు ముంబై నుంచి నౌకాదళ సిబ్బంది కూడా రంగంలోకి దిగారు. ‘బాధితులను రక్షించేందుకు పోలీసులు, జిల్లా యంత్రాంగం నుంచి దాదాపు 100 మందికి సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, స్థానికులు, కొన్ని స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా సాయం తీసుకుంటున్నాం’ అని రాయిగఢ్ పోలీసులు తెలిపారు. భారీ వర్షాల కారణంగా భారత వాతావరణ శాఖ రాయిగఢ్, పాల్ఘర్ జిల్లాలో రెడ్అలర్ట్ ప్రకటించింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ రాష్ట్ర అంతటా 12 బృందాలను ఏర్పాటు చేసింది. రాయిగఢ్, రత్నగిరి, కొల్హాపూర్, సాంగ్లీ, నాగ్‌పూర్, థానే జిల్లాల్లో ఒక్కో బృందాన్ని మోహరించింది.

# 29 మందితో రాజస్థాన్ ఎన్నికల కమిటీ

### సీఎం గెహ్లోత్; మాజీ డిప్యూటీ పైలట్‌లకు కూడా సభ్యత్వం

**న్యూఢిల్లీ,జులై 20:** కాంగ్రెస్ పార్టీ రానున్న అసెంబ్లీ ఎన్నికలకోసం నియమించిన 29 మంది రాష్ట్ర ఎన్నికల కమిటీలో పార్టీ రాష్ట్ర చీఫ్ గోవింద్ సింగ్ దోతాస్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, ఆయన మాజీ డిప్యూటీ సచిన్‌పైలట్‌లు కూడా కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ప్రదేశ్ ఎన్నికల కమిటీని ఆమోదించినట్లు పార్టీ ప్రకటించింది. పార్టీ నాయకులు రఘువీర్ మీనా, రఘుశర్మ, హరిస్ చౌదరి, ప్రతాప్‌సింగ్ కచారియావాస్, రామేశ్వర్‌దూది, మోహన్‌ప్రకాష్, లాల్‌చంద్ కటారియాలు ప్యానెల్‌లో సభ్యులుగా ఉంటారు. ఈనెల 6వ తేదీ కాంగ్రెస్ హైకమాండ్ ఢిల్లీలోనిర్వహించిన సమావేశం తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ వివిధ కమిటీలను నియమించింది. ఖర్గేతోపాటు రాహుల్‌గాంధీ, రాజస్థాన్ ఇన్‌ఛార్జి సుఖ్జీందర్ రణధావా, గోవింద్ సింగ్ దోతాస్రా, సచిన్‌పైలట్ అనేక మంది ఎమ్మెల్యేలు,మంత్రులు కూడా ఈసమావేశంలో పాల్గొన్నారు.అసెంబ్లీ ఎన్నికల వ్యూహాత్మక సమావేశంగా నేతలు అభివర్ణించారు. ముఖ్యమంత్రి గెహ్లోత్ తన మడమలకు గాయాలవుతున్నప్పటికీ ఆయన సమావేశానికి హాజ రయ్యారు. ఈ భేఉటీ తర్వాత రాజస్థాన్ ఎన్నికలకు అన్నివర్గాలు సమైక్యంగా ముందుకు కదిలాయన్న సంకేతాలిచ్చారు. పార్టీ క్రమశిక్షణ తప్పినవారిపై కఠినచర్యలు ఉంటాయని, క్రమశిక్షణ వేటు తప్పదని కూడా హైకమాండ్ హెచ్చరించింది.



అయితే పార్టీపరంగా ముఖ్యమంత్రి అభ్యర్థిఎవరన్నది ఎన్నికలు పూర్తయ్యాకే నిర్ణయించాలని నిర్ణయించింది. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సలహా మేరకు తాను పైలట్‌పై ప్రారంభించిన యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలకుగాను సమిష్టిగా ముందుకు పోవడం ఒక్కటే మార్గమని ఆయన చెప్పారు. కాగా కాంగ్రెస్ నాయకత్వం రాజస్థాన్‌ను ఎలాగైనా మళ్లీ సాధించుకోవాలన్న పట్టుదలతో ఉంది. గెహ్లోత్, ఆయన మాజీ డిప్యూటీ పైలట్‌ల మధ్య సయోధ్యను కుదిర్చి ఎన్నికల్లో ఐకమత్యంగా ముందుకుపోవాలని మార్గనిర్దేశనం చేయడంతో ఇపుడు రెండు వర్గాలు కూడా ఎన్నికల్లో పోటీకి, ప్రచారానికి సిద్ధం అవుతున్నాయి.



# చీతాల మృత్యువాత

### కేంద్రంపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం

**న్యూఢిల్లీ, జులై20:** ప్రాజెక్ట్ చీతాలో భాగంగా విదేశాల నుంచి తీసుకొచ్చిన చీతాలు ఒక్కొక్కటిగా మరణిస్తుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. భారత్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను తీసుకొచ్చారు. వాటిని మధ్యప్రదేశ్‌లోని కునో పార్క్‌లో విడిచిపెట్టారు. ఇందులో ఇప్పటి వరకు 8 చీతాలు మరణించాయి. మరో రెండు చీతాల ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కేంద్రంపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. విదేశాల నుంచి తీసుకొచ్చిన వాటిలో 40 శాతం చీతాలు మృత్యువాత పడ్డాయని, ఇది మంచి సంకేతం కాదని పేర్కొంది. వరుసగా మృత్యువాత పడుతున్నప్పటికీ ఇంకా వాటిని కునో నేషనల్ పార్కులోనే ఎందుకు ఉంచుతున్నారని, వేరే చోటకి తరలించే ప్రయత్నాలు ఎందుకు చేయడం లేదని ఆరా తీసింది. దీనిపై కూలంకషంగా వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఆగస్టు 1కివాయిదా వేసింది. ప్రాజెక్ట్ చీతా ప్రారంభదశలో జాతీయ పులుల సంరక్షణ మార్గదర్శనం చేయాలంటూ కేంద్రం నియమించిన నిపుణుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ రోజు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. త్రిసభ్య ధర్మాసనం ఎదుట కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. ప్రాజెక్టు చేపట్టకముందే చీతాల మరణాల గురించి కేంద్రం చర్చించిందని, వాతావరణ పరిస్థితుల కారణంగా కొన్నిచీతాలు మృత్యువాత పడతాయని ముందుగానే ఊహించిందని కోర్టుకు తెలిపారు. మరోవైపు నిపుణుల కమిటీ తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ చంద్రసేన్ వాదనలు వినిపించారు. ఇప్పటి వరకు ఎన్ని చీతాలు మృత్యువాత పడ్డాయని జస్టిస్ బిఆర్ గవాయ్ ఆయన్ను ప్రశ్నించారు. 8చీతాలు మృతి చెందినట్లు అత్యున్నత న్యాయస్థానానికి వివరించారు. 40శాతం చీతాలు మృత్యువాత పడినప్పటికీ కేంద్రం ఎందుకు నివారణ చర్యలు చేపట్టడంలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వాటిని వేరే చోటకితరలించే మార్గాలను పరిశీలించాలని సూచించింది. మరోవైపు ప్రాజెక్టు చీతా పూర్తి వివరాలను నిపుణుల కమిటీకి అందచేయాలని కమిటీ చేసిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకునేలా కేంద్రాన్ని ఆదేశించాలని ప్రశాంత్ చంద్రసేన్ న్యాయస్థానాన్నికోరారు. వాదనలు విన్న ధర్మాసనం చీతాల మరణానికి గల కారణాలపై పూర్తి వివరాలను న్యాయస్థానానికి సమర్పించాలని కేంద్రాని ఆదేశించింది. ప్రాజెక్ట్ చీతాలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రెండు విడతల్లో నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను భారత్‌కు తీసుకొచ్చింది.

ఈ క్రమంలోనే నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి 20 చీతాలను భారత్‌కు తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే నమీబియా నుంచి తీసుకొచ్చిన సాశా అనే ఆడచీతా మార్చి 27న దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన ఉదయ్ అనే మగచీతా ఏప్రిల్ 23న మృత్యువాతపడ్డాయి. దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన చీతాల్లో ఒకటైన ఆడ చీతా దక్ష మే 9న మృతిచెందింది. అదే నెలలో జ్వాల అనే చీతాలకు పుట్టిన నాలుగు కూనల్లో మూడు చనిపోయాయి. ఈ నెలలో రెండుమరణాలతో కలిపి మొత్తం 4 నెలల వ్యవధిలో చీతాల మరణాల సంఖ్య ఎనిమిదికి చేరింది.

## నకిలీ పేరుతో ఖాట్మండులో హోటల్ బుక్ చేసిన సచిన్ మీనా

**న్యూఢిల్లీ, జులై 20:** పబ్జీ ప్రేమలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ యువకుడు సచిన్ మీనా, పాకిస్థాన్ మహిళ సీమా హైదర్‌ను ముందుగా నేపాల్‌లో కలిసినట్లు తెలిసింది. వారు భారత్‌కు రావడానికి ముందు కొద్ది రోజుల పాటు నేపాల్ రాజధాని ఖాట్మాండులోని ఓ హోటల్‌లో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇదే విషయాన్ని సదరు హోటల్ యజమాని కూడా ధ్రువీకరించాడు. సచిన్, సీమాలు ఉన్న న్యూ వినాయక హోటల్ యజమాని గణేశ్ తాజాగా ఓ వార్తా సంస్థతో మాట్లాడాడు.‘ మార్చిలో సచిన్, సీమాలు మా హోటల్‌కు వచ్చారు. వారు రోజుల పాటు ఇక్కడే ఉన్నారు. వారు హోటల్ గది నుంచి సాయంత్రం మాత్రం బయటికి వచ్చే వారు. హోటల్‌కు సచిన్ ముందుగా రిజిస్టర్‌లో తన పేరును శివాన్ష్‌గా నమోదు చేశాడు. మరుసటిరోజు తన భార్య వస్తుందని చెప్పాడు. సీమా హోటల్‌కు వచ్చేటప్పుడు ఆమె ఒంటరిగానే వచ్చింది. కానీ హోటల్ గది ఖాళీ చేయడానికి ఒకరోజు ముందుగానే ఆమె వెళ్లిపోయింది. తర్వాత సచిన్ హోటల్ గది ఖాళీ చేశాడు. భారత్ కరెన్సీలో సచిన్ హోటల్ అద్దె చెల్లించాడు అని గణేశ్ తెలిపాడు.

మరోవైపు మార్చి 10న సచిన గోరఖ్‌పూర్ నుంచి ఖాట్మండ్ వెళ్లి హోటల్



గదిని బుక్ చేసినట్లు తమ విచారణలో వెల్లడైందని ఉత్తరప్రదేశ్ పోలీసులు తెలిపారు. సచిన్‌ను కలుసుకునేందుకు షార్జా మీదుగా సీమా నేపాల్ చేరుకుని, ఆ తర్వాత భారత్‌కు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. సచిన్‌తో ఉండేందుకు ఆమె పాకిస్థాన్‌లోని కొత్త ఇంటిని అమ్మేసినట్లు విచారణలో వెల్లడైంది. అయితే సీమా తన నలుగురు పిల్లలతో కలిసి భారత్‌లో అక్రమంగా నివసిస్తున్నట్లు యుపి ఎటిఎస్ పోలీసులు గుర్తించారు. దీంతో ఖాట్మండ్ వచ్చినప్పుడు తనతో ఎవరూ లేరని హోటల్ యజమాని చెప్పడంపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సీమా సోదరుడు పాక్ సైన్యంలో పనిచేస్తున్నాడని ఆమె భర్త గులాం హైదర్ వెల్లడించాడు. అయితే యుపి ఎటిఎస్ పోలీసుల విచారణలో తన సోదరుడు పాక్ సైన్యంలో చేరాలని అనుకున్నాడని సీమా చెప్పినట్లు సమాచారం.

## నిందితులకు మరణశిక్షకైనా వెనుకాడం: మణిపూర్‌ఘటనపై సిఎం బీరేన్‌సింగ్

**ఇంపాల్, జులై 20:** మణిపూర్ కొండప్రాంతాల్లోని రెండుజాతులమధ్య రగులుతున్న వైరం సామాన్య పౌరులపైకి పాకింది. అభం శుభం తెలియని పౌరులు ముఖ్యంగా మహిళలు అత్యాచారాలు, హింసకు లోనవుతున్నారు. మరికొందరు దుండగుల చేతుల్లో చనిపోతున్నారు. గిరిజన మహిళలను అత్యాచారంచేసిన నగ్నంగా ఊరేగించిన విడియో సంఘటనపై సేనాపతి జిల్లాలోని ఒక ప్రధాన నిందితుడిని అరెస్టుచేసారు. నిందితులను ఉపేక్షించే ప్రశ్నేలేదని, మరణశిక్షవరకైనా వెళతామని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ స్పష్టం చేసారు. మరోపక్క సుప్రీంకోర్టు సైతం ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించింది. విచారణకకు ఆదేశించింది. కఠిన చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టు స్వయంగా జోక్యంచేసుకోవాల్సి ఉంటుందని చీఫ్‌జస్టిస్ హెచ్చరించారు. కేంద్రం, మణిపూర్‌ప్రభుత్వాలకు అల్టిమేటమ్ ఇస్తూ కుట్రదారులను అరెస్టుచేయకపోతే న్యాయవ్యవస్థ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాజ్యసభ, లోక్‌సభలు కూడా దద్దరిల్లాయి.

**జంతర్‌మంతర్‌లో మహిళా కాంగ్రెస్ నిరసన:** మణిపూర్ సంఘటనపై రాజధానినగరంలో మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. జంతర్‌మంతర్‌వద్ద ధర్నానిర్వహించి మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లోను విఫలంఅయిందని ఆరోపించారు. ప్రధానమంత్రి విదేశీపర్యటనలు చేస్తున్నారని, కాని మణిపూర్ సందర్శిం చేందుకు ఆయనకు సమయం దొరకడంలేదని అన్నారు. మణిపూర్‌ఘటనపై ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ తీవ్రస్థాయిలో జరిగిన సంఘటనలపై మౌనంగా ఉంటారని ఆయన బలహీనతలు తెలిసిపో తున్నాయని ఒక సాహసవంతుడయిన నాయకుడు ధైర్యంగాముందుకు వస్తాడని, అయితే మోడీ మాత్రం మౌనంగా ఉంటారని అన్నారు. దేశ ప్రతిష్టను ఈ విడియో దిగజార్చిందని రెండునెలలుగా రాష్ట్రంరావణకాష్టంగా మండిపోతున్నా ఎవ్వరూ పట్టించుకోలేదనిఆయన పేర్కొంటూ కేంద్రంఇందుకు బాధ్యతవహించాలని ఆరోపించారు.

## మణిపూర్ ఘటన దేశానికి సిగ్గుచేటు: ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, జులై 20:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ఆయన తీవ్రం గా స్పందించారు. ఈ ఘటన దేశానికి సిగ్గుచేటని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని తెలిపారు. ‘ మణిపూర్‌లో ఇద్దరు మహిళలపై అమానవీయ ప్రవర్తన నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన 140 కోట్ల మంది భారతీయులను సిగ్గుపడేలా చేసింది. ఆ మణిపూర్ కుమార్తెలకు జరిగిన అన్యాయాన్ని ఎన్నటికీ క్షమిం చలేం. మహిళల భద్రత విషయంలో రాజీపడబోం. నిందితులను విడిచిపెట్ట బోమని భారత ప్రజలకు భరోసా ఇస్తున్నా. ఈ ఘటనపై రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. నిందితులను శిక్షించేం దుకు చట్టం పూర్తి శక్తితో పనిచేస్తుంది’ అని మోడీ తెలిపారు. మణిపూర్‌లో పోరుబాటపట్టిన వర్గానికి చెందిన ఇద్దరు మహిళలపై కొందరు అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించి, వారిని నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం విదితమే. మే 4న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-51

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 51 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,055 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,44,61, 664 మంది కోలుకోగా 1476 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెం దినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.18శా తంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,031కి చేరగా,80,21,400మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలోకరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07, 079కి చేరింది. అందులో 68,34,087మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

## రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్‌భూషణ్‌కు బెయిల్

**న్యూఢిల్లీ, జులై 20:** మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, జాతీయ రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు ఊరట లభించింది. ఈ కేసులో అతడికి ఢిల్లీ కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అతడితో పాటు డబ్ల్యుఎఫ్‌ఐ మాజీ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌తో సింగ్‌కు కూడా న్యాయస్థానం బెయిలిచ్చింది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని బ్రిజ్ భూషణ్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం విచారణ జరిపింది. విచారణ నిమిత్తం బ్రిజ్ భూషణ్ నేడు కోర్టుకు హాజరయ్యారు. నిందితుల బెయిల్ అభ్యర్థనను ఢిల్లీ పోలీసులు వ్యతిరేకించలేదు. దీంతో వీరికి రూ.25 వేల వ్యక్తిగత పూచీకత్తుపై వీరికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. ఈ సందర్భంగా కోర్టు కొన్ని షరతులు విధించింది. ముందస్తు అనుమతి లేకుండా నిందితులు దేశం విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది. ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని పేర్కొంది. బ్రిజ్‌భూషణ్ అనేక మంది మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ వినేశ్, సాక్షి మాలిక్, బజ్‌రంగ్ వంటి అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీలో నిరసన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీ పోలీసులు అతడిపై కేసులు నమోదు చేశారు. వినోద్ తోమర్‌పైనా వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. వాటిపై దర్యాప్తు చేపట్టి జులై 15న కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. అయితే బ్రిజ్ భూషణ్ కాల్ రికార్డింగ్‌ల విశ్లేషణలో ఆయన బెదిరింపులకు పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు తెలిపారు. అందుకే ఆయనను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు. దీంతోపాటు ఏడేళ్ల శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో ఆరోపణలను ఎదుర్కొంటున్న వ్యక్తులు విచారణకు సహకరిస్తే వారిని అరెస్టు చేయవద్దని గతంలో కోర్టు చెప్పిన తీర్పును ప్రస్తావించారు. మరోవైపు బ్రిజ్‌భూషణ్ బెదిరించారని చెప్పేందుకు ఆధారాలు సమర్పించాలని రెజ్లర్లకు ఎన్నిసార్లు సూచించినా వారు ఇవ్వలేదని ఢిల్లీ పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

## దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే పెట్రోధరలు టాప్!




**న్యూఢిల్లీ,జులై 20:**పెట్రోలు ధరలు ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. లీటరుకు 111.87 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తేలింది. డీజిల్‌ధరల్లో లక్షద్వీప్ తొలిస్థానంలో నిలిస్తే ఏపి రెండో స్థానంలో 99.61 రూపాయలుచొప్పున వసూలుచేస్తున్నట్లు తేలింది. పెట్రోలు, డీజిల్, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను దేశమంతా ఒకే ధరల విధానం ప్రవేశపెట్టే అవకాశం ఉందా అని రాజస్థాన్ బిజెపి ఎంపి రాహుల్ కశ్వాన్ అడిగినప్రశ్నకు కేంద్ర పెట్రోలియంశాఖమ ంత్రి హర్‌దీప్‌సింగ్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఒకే చమురుధరల విధానం ఇప్పటి వరకూ లేదన్న ఆయన రాష్ట్రాల్లో పన్నుల ఆధారంగా ధరలు నిర్ణయిస్తారని చెప్పారు. ఇందులోభాగంగా జులై 18 వరకూ వివిధరాష్ట్రాల రాజధాని నగరాలు, ముఖ్యపట్టణాల్లో ఉన్న పెట్రోలు,డీజిల్‌ధరల వివరాలను వెల్లడించిన కేంద్రం ఎపిలో రిఫరెన్స్ సిటీగా అమరావతిని పేర్కొంటూ ధరలుసేకరించింది. అమరావతిలో లీటరు పెట్రోలుధర 111.87గా ఉంటే డీజిల్‌ధర 99.61గా ఉందని కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని హైదరాబాద్‌లో లీటరు పెట్రోలు 109.66కాగా డీజిల్‌ధర 97.82గా ఉంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా డీజిల్‌ధరలతో పాటు 2020 ఏప్రిల్‌నుంచి ఇప్పటివరకూ ఢిల్లీనగరంలో పెరిగిన ధరల వివరాలతో వేరువేరుగా పట్టికలను కేంద్రం విడుదల చేసింది.

## చైనా అధ్యక్షుడిని కలిసిన 100 యేళ్ల అమెరికా మిత్రుడు!



**బీజింగ్, జులై20:** పేరు మోసిన దౌత్యవేత్తల్లో ఒకరైన అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసెంజర్ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కిసెంజర్ మాట్లాడుతూ తాను ఒక పౌరుడి హోదాలో చైనాను సందర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ బీజింగ్‌లో ఆయనకు లభించిన ఆతిథ్యం, జరిగిన సమావేశాలను బట్టి అమెరికా, చైనా మధ్య తెరవెనుక దౌత్యంలో పాత్ర పోషిస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. పశ్చిమ బీజింగ్‌లోని డయూతై గెస్ట్ హౌస్‌లో చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ స్వయంగా కిసెంజర్‌కు స్వాగతం పలికారు. మేము మా పాత మిత్రులను ఎప్పటికీ మర్చిపోము. చైనా, అమెరికా మైత్రి బలోపేతానికి, ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహబంధం పెరగడానికి మీ సహకారాన్ని ఎన్నటికి మరిచిపోము అని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ఇందుకు స్పందించిన కిసెంజర్ ఇరు దేశాల బంధం ప్రపంచశాంతి, మానవజాతి అభివృద్ధికి కీలకమన్నారు. చైనా దౌత్య వర్గాల్లో ఈ గెస్ట్‌హౌస్‌కు చాలా ప్రాధాన్యముంది. ఈ సమావేశంపై చైనా నుంచి ఓ సంక్షిప్త ప్రకటన మాత్రమే వెలువడింది. కిసెంజర్‌ను ఓ లెజెండ్‌గా అభివర్ణించింది. చైనాలో అడుగుపెట్టిన కిసెంజర్ చైనా దౌత్యవేత్త వాంగ్ యి, అమెరికా ఆంక్షల పరిధిలో ఉన్న రక్షణ మంత్రి లి షాంగ్‌ఫూతో భేటీ అయ్యారు. ఈ సమావేశాలపై చైనా ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. రెండు మహాశక్తులు పరస్పరం గౌరవించుకుంటూ సహకరించుకొంటూ కలిసి నడవాలని వాంగ్ యీ, లి షాంగ్‌ఫూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక కిసెంజర్ పర్యటనపై అమెరికా విదేశాంగశాఖ కూడా స్పందించింది. ఆయన చైనా యాత్రపై జూన్‌లోనే తమ విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు బీజింగ్ సమాచారం అందించిందని తెలిపింది. ఇటీవల కాలంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ విదేశీ అతిథులను అతి తక్కువగా కలుస్తున్నారు. కొన్ని వారాల క్రితం అమెరికా విదేశాంగ మంత్రితో భేటీ అయి ఆయన తాజాగా కిసెంజర్‌ను కలవడం ఈ పర్యటనకు ఉన్న ప్రాముఖ్యాన్ని తెలియజేస్తోంది. 1971లో తొలిసారి కిసెంజర్ బీజింగ్‌ను సందర్శించిన సమయంలో డయూతై గెస్ట్ హౌస్‌లోనే ఆయనకు ఆతిథ్యం ఇచ్చారు. ఆ పర్యటనలో చైనా ప్రీమియర్ ఝూవో ఎన్‌లైతో భేటీ అయ్యారు. ఈ భేటీకి పాక్ మధ్యవర్తిత్వం వహించింది. తాజాగా అమెరికా, చైనా సంబంధాలు దిగజారిన సందర్భంగా కిసెంజర్ పర్యటన ప్రత్యేకతను సంతరించుకొంది. ఇప్పటి వరకు కెసింజర్ దాదాపు 100 సార్లకు పైగా చైనాను సందర్శించారు.

## భారత్ అమెరికా బంధం మరింత పటిష్టం



**వాషింగ్టన్, జులై 20:** భారత్‌తో అమెరికా బంధం మరింత బలోపేతం అయ్యిం దని శ్వేతసౌధం పేర్కొంది. ప్రధాని మోడీ నాలుగు రోజుల అంటే జూన్ 20 నుంచి 24 వరకు అమెరికా పర్యటన గత నెల విజయవంతంగా ముగిసిన విషయం విదితమే. ప్రధాని పర్యటన జరిగిన దాదాపు నెల రోజుల తర్వాత శ్వేతసౌధం ఆయన పర్యటనను మరోసారి గుర్తుచేసుకుంది. గత నెలలో జరిగిన ప్రధాని మోడీ అధికారిక పర్యటన చాలా ముఖ్యమైనది. భారత్- అమెరికా బంధం మునుపటి కంటే మరింత దృఢంగా మారింది. ఇరు దేశాలు కుదుర్చుకున్న కీలకమైన ఒప్పందాలు ఇప్పటికే అమలవుతున్నాయి. మరికొన్ని అమలు చేస్తున్నాం. భారత్‌తో ఈ బంధం ఇలాగే మున్ముందూ కొనసాగుతుందని ఆశిస్తున్నాం అని శ్వేత సౌధం ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియర్ మీడియాకు తెలిపారు.

## బెలారస్‌లో ప్రిగోజిన్ ప్రత్యక్షం

### టెలిగ్రామ్ చానళ్లలో దృశ్యాలు వైరల్

**మాస్కో, జులై 20:** ఇటీవల రష్యా సైనిక నాయకత్వంపై చేసిన తిరుగుబాటు చేసిన వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ మొదటిసారి బయట కనిపించాడు. అందుకు సంబంధించిన ఓ వీడియో ఒకటి టెలిగ్రామ్ ఛానళ్లలో ప్రత్యక్షమైంది. తరువాత ఆ వీడియో ప్రిగోజిన్ అకౌంట్‌లోనూ పోస్టు అయింది. సాయుధ తిరుగుబాటు విఫలమైన కొన్నివారాల తరువాత ప్రిగోజిన్ బెలారస్‌లో బహిరంగంగా తిరిగాడు. వాగ్నర్ దళాల అనుకూల టెలిగ్రామ్ ఛానళ్లలో ప్రత్యక్షమైన వీడియోలో మాట్లాడుతున్న వ్యక్తి ప్రిగోజిన్ అని కొందరు చెబుతున్నారు. ఆ వ్యక్తి వాగ్నర్ సైనికులను స్వాగతిస్తూ రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మాట్లాడాడు. మీకు స్వాగతం. మీ అందరినీ పలకరించడం నాకు సంతోషంగా ఉంది. బెలారస్‌కు స్వాగతం. మనం గౌరవప్రదంగా పోరాడాం. రష్యా కోసం మనం ఎంతో చేశాం అంటూ ప్రిగోజిన్‌లా కనిపిస్తున్న వ్యక్తి వీడియోలో మాట్లాడుతున్నాడని కొన్ని అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నారు. ఈ వీడియోలో వెలుతురు చాలా తక్కువగా ఉంది. బహుశా అది సాయంత్రం తీసి ఉండవచ్చని భావిస్తున్నారు. తొలుత వాగ్నర్ అనుకూల టెలిగ్రామ్ ఛానళ్లలో వైరలైన ఈ దృశ్యాలు తరువాత ప్రిగోజిన్ అకౌంట్‌లోనూ ప్రత్యక్షమయ్యాయి. ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న తీరు అవమానకరంగా ఉందని, అందులో మనం పాల్గొనాల్సిన అవసరం లేదని వీడియోలోని వ్యక్తి చెబుతున్నాడు. అయితే తమ శక్తిని నిరూపించుకునే సమయం కోసం వేచి చూద్దామని చుట్టూ ఉన్న సేనలతో పేర్కొన్నాడు. వారంతా ఆఫ్రికా వెళుతున్నట్లు చెబుతూ సమ యం వచ్చినపుడు తిరిగి ఉక్రెయిన్‌లో అడుగుపెడదామని మాట్లాడుకున్నారు. కొన్ని శాటిలైట్ దృశ్యాలు, సామాజిక మాధ్యమ వీడియోల ప్రకారం కొందరు వాగ్నర్ యోధులు ఓ కాన్వాయ్‌లో బెలారస్‌లో అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. మరో రెండుకాన్వాయ్‌లు ఆ సైనికస్థావరానికి వెళ్లనున్నట్లు సమాచారం. అంతకు ముందు బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో ఓ సందర్భంలో మాట్లాడుతూ తమసైన్యానికి శిక్షణఇవ్వాలని వాగ్నర్ ప్రైవేట్ సైన్యానికి విజ్ఞప్తి చేశాడు.

## ఢిల్లీ ఆర్డినెన్స్ కేసు రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు

**న్యూఢిల్లీ, జులై20:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీల విషయంలో కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ ఆప్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సిజెఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే కేసును రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేస్తున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది.



# తిరుపతిలో ప్రాజెక్టుల నిర్మాణానికి సహకారమందిస్తాం

## శ్రీవారిసేవలో ఉభయరాష్ట్రాల బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ విన్ఓవెన్

**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం,యాత్రాస్థలం తిరుపతి నగరంలో ప్రాజెక్టుల నిర్మించేందుకు అవసరమైన సహకారమందిస్తామని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణారాష్ట్రాల బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ విన్ఓవెన్ తెలిపారు. తిరుపతినగరంలో అభివృద్ధిపనులకు యూకె ప్రాజెక్టులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. పుణ్యక్షేత్రంలో పెట్టుబడులు పెట్టేందుకు యూకె కూడా ఆసక్తిగా ఉందని, యూకె ఉభయ రాష్ట్రాల్లో అభివృద్ధికి సహకరిస్తుందన్నారు.తిరుపతిలో జరిగే ప్రత్యేక సమావేశానికి ముందు బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ విన్ఓవెన్ పొలిటికల్ ఎకనమి అడ్వైజర్ నళినిరఘురామన్,డిప్యూటీ హెడ్ఆఫ్మిషన్ వరుణ్మాలిక్ కలసి గురువారం ఉదయం తిరుమలవచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వేంకటేశ్వరస్వామినిదర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# తాళపత్రాల్లో తప్పిన అక్షరాలను పొందుపరిచే సాఫ్ట్‌వేర్ సిద్ధంచేయాలి

## తాళపత్రాలను మూడునెలల్లో పూర్తిగా స్కానింగ్: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** భావితరాల వారికి ఇతిహాసాలు, హిందూ ధర్మాన్ని తెలియజేసే తాళపత్రాలను భద్రపరిచే విధంగా ప్రణాళికలు తయారుచేసుకోవాలని, తాళపత్రాల్లో తప్పిన అక్షరాలను పొందుపరచగలిగే సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత వ్యక్తులతో చర్చించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. ప్రస్తుతం సేకరించిన తాళపత్ర గ్రంధాలలో బండిల్స్‌లో మిగిలిన సుమారు వెయ్యిబండిల్స్‌ను రాబోయే మూడునెలలల్లో స్కానింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు.శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం,జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంతో పరస్పరం ఒప్పందంచేసుకుని వారి వద్ద ఉన్న తాళపత్రాలను డిజిటైజ్ చేయాలని ఇఒ ధర్మారెడ్డి ఆదేశాలిచ్చారు. గురువారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్యరాణి సదాశివమూర్తి , మ్యాన్‌స్క్రిప్ట్‌ప్రాజెక్టు ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, వేదవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్యరాధేశ్యామ్‌తో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. ఇప్పటివరకు డిజిటైజ్ చేసిన తాళపత్రాలతో సమాజానికి ఉపయోగపడే అంశాలున్న వాటిని పుస్తకరూపంలో తేవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం అవసరమైతే స్కాలర్స్‌ను నియమించుకోవాలని సూచించారు. గత రెండునెలలతో పోల్చితే ప్రాజెక్టు ప్రగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సనాతన జీవన్‌ట్రస్ట్‌కు చెందిన శశిధర్‌ను సంప్రదించి ఆయన విరాళంగా అందిస్తానని చెప్పిన తాళపత్రాల స్కానర్‌ను త్వరగా తెప్పించుకోవాలన్నారు.




# రైల్వే డివిజన్ అభివృద్ధికి నిబద్ధతతో పని చేయండి

## గుంతకల్లు నూతన డిఆర్ఎం బాధ్యతలు చేపట్టిన మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జులై 20 ప్రభాతవార్త :** రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనకై ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి, నిబద్ధతలతో కృషి చేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్‌కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా ఆయా విభాగాలలో అర్హులైన 35 మంది అధికారులకు డిఆర్ఎంలుగా గాయమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఆయన బెల్గాం ఎక్స్‌ప్రెస్‌లో గుంతకల్లుకు విచ్చేశారు. అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సెషన్ మేనేజర్ జార్ డానియల్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, తదితరులు నూతన డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన బదిలీపై వెళ్తున్న డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి నుంచి గుంతకల్లు 32వ డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వే తనకు నివాస స్థలం అని తాను ఇప్పటి నుంచే అంచెలంచెలుగా ఎదిగాను అని తన గత స్మృతులను, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం జరిగిన పరిచయ కార్యక్రమం, సమావేశంలో.. డివిజన్ అభివృద్ధికి ప్రగతి పట్టాలపై తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు.. డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, అక్రిరెడ్డి, తేజ్‌దీప్, సుదర్శన్‌రెడ్డి, సి.వీరయ్య,గంగరాజు, మంగాచార్యులు, శీతల్ బన్సల్, చంద్రశేఖర్, మురళీకృష్ణ, వైపి.సింగ్, డిఆర్ఎం కార్యాలయం సిబ్బంది రవీంద్ర, శ్రీనివాస్, ఫరూఖ్, మురళీధర, భాస్కర్‌రావు, ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ నేతలు తిన్న ఇసుకనంతా కక్కిస్తాం

## మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి ప్రసాదించిన సహజవనరులను సైతం వైకాపా నేతలు పోటీలుపలడి దోచుకుతింటున్నారని,నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, రాష్ట్రప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడ లేదని మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో మీడియాతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుకను పేద వాడికి అందకుండా అక్రమంగా పొరుగు రాష్ట్రాలకు తరలించి అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్జీటీ, కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా అక్రమంగా ఇసుక దోపిడీ సాగిస్తున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలోని అరణియార్, స్వర్ణముఖి నదుల్లో 15రీచ్‌ల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అన్నారు. రోజుకి 300కిపైగా ట్రక్కులు, ట్రాక్టర్లలో 400కి పైగా ట్రిప్పులు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని విమర్శించారు.. 18 రీచ్‌ల్లో ఇసుక తవ్వకాలను ఆపివేయాలని ఎన్జీటీ ఆదేశాలిచ్చానా లెక్కచేయకుండా 15 రీచ్‌ల్లో అక్రమంగా ఇసుకను తవ్వుకుపోతున్నారని ధ్వజమెత్తారు.ఇసుక అక్రమ రవాణాకు పోలీసులే దగ్గరుండి సహకరించిన ఏంటని? ఇది పోలీసు వ్యవస్థకే మాయని మచ్చ అని అన్నారు.అక్రమ ఇసుక తవ్వకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో సిఎం సమాధానం చెప్పాలని, తెదేపా అధికారంలోకి వచ్చాక ఇపుడు వైకాపానేతలు తిన్న ఇసుకనంతా కక్కిస్తామని ఆయన అన్నారు.

# విశాఖలో నవంబర్ 1 నుంచి 8వ వరకు అంతర్జాతీయ ఐసిడిసి సదస్సు: మంత్రి అంబటి

**విజయవాడ,జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో నీటి ఎద్దడిని సమర్ధవంతంగా ఎదుర్కోవడం అనే అంశంపై నవంబర్ 1 నుంచి 8వ తేది వరకు 25వ ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజి సదస్సు (ఐసీఐడీ)ని నిర్వహిస్తున్నట్లు ఏపి జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు 80దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించినట్లు తెలిపారు. గురువారం ఆయన విజయవాడలో జలవనరుల శాఖా కార్యాలయంలో ఐసీడీసీ సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్క రించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నీటి ఎద్దడి,నీటి యాజమా న్యం, నీటి వినియోగం తదితరంశాలపై ప్రతి మూడు సంవత్సరాలకు ఒక పర్యాయం ఈ అంశాలపై ఐసీడీఎ మేధో మదనం జరుగుతుందన్నారు. మూడేళ్ళకు జరిగే ఈ సదస్సు ఒక్కోదేశంలో జరుగుతుందన్నారు.సదుస్సులో నీటి పారుదల,డ్రైనేజీపై ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. వ్యవసాయరంగంలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడంపై ఒక కీలక నిర్ణయం సదస్సులో తీసు కుంటారన్నారు.ఈ సదస్సులో హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్ అవార్డు ఇస్తారన్నారు.గత సదస్సు 2020లో జరగాల్సివుందన్నారు.అయితే కరోనా కారణంగా గత ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిందన్నారు.సర్ ఆర్థర్ కాటన్ వరల్డ్ (ధవలేశ్వరం)కు హెరిటేజ్ అవార్డు లభించిందన్నారు.ఈ ఏడాది విజయవాడ ప్రకాశం బ్యారేజీని ఈ సదస్సులో అవార్డుకు ప్రతిపాదిస్తామన్నారు. కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా నీటిని అందిస్తున్నట్లు తెలిపారు.మంచినీటి ఎద్దడిని నివారించేందుకు నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా 5 టీఎంసీల నీరు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.ప్రస్తుతం పోలవరం స్పిల్‌వే నుంచి 5లక్షల క్యూసెక్కుల వరకు వంద వెళ్తుందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో నాలుగేళ్ళ తరువాత పట్టిసీమ ద్వారా డెల్టాకు నీరందించాలని నిర్ణయించామన్నారు.పులిచింతలలో నీటిని భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ ఉంచనున్నట్లు చెప్పారు.డయాఫ్రం వాల్ కొన్ని చోట్ల దెబ్బతిందన్నారు.అయితే కొత్తది నిర్మించాలా లేనిపక్షంలో పాతదానికే మరమ్మత్తులు చేయాలా అన్నది త్వరలో నిర్ణయిస్తామని పేర్కొన్నారు.దీనిపై కేంద్ర జలసంఘానికి నివేదిక ఇవ్వాలని నిర్ణయించామనిమంత్రి తెలిపారు.జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్,ఇంజినీర్ ఇన్ చీఫ్ సి,నారాయణరెడ్డి.ఐసిఐడీ రాష్ట్ర కోఆర్డీనేటర్ కె.యల్లారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



గురువారం విజయవాడలో ఐసిడిసి సదస్సు బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రి అంబటి తదితరులు

# ఒక్క ఇంటిలో 756 మంది ఓటర్లా?

## నకిలీ ఓట్లను చేరుస్తూ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న సిఎం జగన్

### నకిలీ ఓటర్ల జాబితాను తొలగించాలిం -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాం: వర్లరామయ్య

**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం సిఎం జగన్‌రెడ్డి మంత్రిత్వంలో ఎన్నికల ప్రక్రియ ఓ ప్రహసనంగా మారిందని ఎన్నికలన్నీ దొంగోట్లతో, బూత్‌లను హస్తగతం చేసుకుని సొంత మనుషులైన వాలంటీర్ల సంపూర్ణ సహకారంతో ,పోలీసుల మద్దతుతోఅన్నిఎన్నికల్లో గెలవాలని సిఎం జగన్ తాపత్రయపడుతున్నారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో భారీస్థాయిలోదొంగ ఓట్లుచేర్పించి తద్వారా గెలిచిన సిఎం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాలరాచారని అన్నారు.. డాక్టర్ బిఆర్అంబేద్కర్ విరచిత రాజ్యాంగానికి విలువ లేకుండాచేస్తున్నారని దుయ్యబట్టారు.. దొంగ ఓట్లతో, బూత్ రిగ్గింగ్‌లతో,అధికారుల అండతో, వాలంటీర్ల అగడాలతో జగన్ వచ్చేఎన్నికలకు సిద్ధమయ్యారని అన్నారు. ప్రాణంలో 125 బూత్‌ల్లో ఒక ఇంటిలో 756 ఓట్లు,ఆదోనీ 223 బూత్‌లో 209 ఓట్లు, మరో ఇంట్లో 709 ఓట్లు ఉన్నాయన్నారు. ఒక్క ఇంటిలో ఎక్కడైనా 756 మంది ఓటర్లు ఉంటారా? అని ప్రశ్నించారు..700 మంది ఓటర్లు ఒక కుటుంబంలో ఉండాలంటే ఆ ఇంట్లో కనీసం 1500 మంది సభ్యులైనా ఉండాలన్నారు.. ఎన్నికల ప్రక్రియ ఫార్స్‌గా మారిందని కేంద్ర ఎన్నికల సంఘానికి సైతం గతంలో చెప్పామన్నారు. అందుకే కలెక్టర్, ఎస్పీలకు వార్నింగ్ ఇచ్చి రిటర్నింగ్ అధికారిని సస్పెండ్ చేయటం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నడవాల్సిన ఎన్నికల ప్రక్రియను ఇష్టానుసారంగా నడిపిస్తామంటే కుదరదన్నారు. కుటుంబంలోని అన్నిఓట్లు ఒకే బూత్‌లో ఉండాలని, ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల వెరిఫికేషన్‌కు ఎన్నికల అధికారులు వెళ్లేముందు విస్తృత ప్రచారం చేయాలన్నాకోరారు. వాలంటీర్ అనే వ్యక్తి ఎన్నికల ప్రక్రియవైపు కన్నెత్తి కూడ చూడకూడదని ఈసీకి చెప్పా మన్నారు. సచివాలయ వ్యవస్థలో భాగంగా రాష్ట్రప్రభుత్వం నియమించిన మహిళా పోలీసులు కూడ ఎన్నికల ప్రక్రియలో తలదూర్చకూడదని చెప్పామని అలా కాదంటే వారిని సస్పెండ్ చేయాలని కోరామన్నారు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా ఏర్పాటు చేసిన సమావేశంలో తెదేపా తరపున పాల్గొన్న రామయ్య తాము ప్రతిపాదించిన అంశాలపై ఈసీ సానుకూలంగా స్పందించిందని తెలిపారు.



# బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాతో జనసేన అధ్యక్షుడు పవన్ భేటీ

**విజయవాడ,జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డాతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కొణిదెల బేటీ అయ్యారు.మూడు రోజులుగా ఢిల్లీ పర్యటనల్లో ఉన్న పవన్ కల్యాణ్ గురువారం బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డాతో బేటీ అయ్యారు.ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులు,భారతీయ జనతాపార్టీ రాష్ట్ర సారధి మార్పు తరువాత పరిణామాలు,ఎన్నికలకు సమాయత్తం తదితరంశాలపై నడ్డా పవన్ కల్యాణ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను కుడా నడ్డా దృష్టికి పవన్ తీసుకుని వెళ్ళినట్లు సమాచారం.రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే టీడీపీతో కలిసి వెళ్ళాలని పవన్ బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా ముందు ప్రస్తావించినట్లు సమాచారం.ఆ అంశంపై తరువాతి దశలో ఆలోచిద్దామని నడ్డా పవన్‌తో వ్యాఖ్యానించారం టున్నారు.బిజెపి,జనసేన ఇకపై ప్రజా సమస్యలపై రాష్ట్రంలో కలిసి ముందుకు అడుగులు వేయాలని నడ్డా పవన్‌కు సూచించారంటున్నారు.రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ నాయకత్వంతో కలిసి ముందుగా జెఎస్పీ బేటీ అవ్వాల న్నారు.అధికార పార్టీపై వైఖరిపై బీజేపీ జనసేన కలిసి పోరాడాలని నడ్డా పవన్‌కు సూచించారం టున్నారు.కొన్ని విమర్శలు చేసే సమన్వయం పాటించాలని సూచించినట్లు సమాచారం.బిజెపి, జనసేనకు సంబంధించి పొత్తుల విషయంలోను తగిన సందర్భంలో తగిన నిర్ణయం తీసుకుందా మని నడ్డా పవన్‌తో వ్యాఖ్యానించారంటున్నారు. రాష్ట్రంలో ఇంకో పార్టీతో కలిసి వెళ్ధామనే ప్రతిపాదనను పరిశీలిద్దామని నడ్డా పవన్‌తో అన్నట్లు సమాచారమంటున్నారు. పవన్‌ను అనుసరించి జెఎస్పీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ ఉన్నారు.పవన్, జెపీ నడ్డా నడుమ బేటీ సుమారు గంటకుపైగా కొనసాగింది.బుధవారం పవన్‌కల్యాణ్ ఏపీ బీజేపీ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి,కేంద్రమంత్రి మురళీధరన్, కేంద్రహోంమంత్రి అమిత్ షాను కలుసుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఢిల్లీలో పవన్ తన పర్యటన ముగించుకుని విజయవాడ బయలు దేరారు.



# ఆరేళ్ల పాపకు వాతలు పెట్టిన రాక్షసుడు

## ప్రియుడిని తప్పించేందుకు తల్లి యత్నాలు

**హిందూపురం, జులై 20 ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఆరేళ్ల పాప శరీరభాగాలపై ఓ దుర్మార్గుడు ఇనుప చలాకి కాల్చి వాతలు పెట్టి తీవ్రంగా గాయపరిచిన దారుణ సంఘటన హిందూపురం పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. కొటిపి బసవేశ్వరకాలనీలో నివసిస్తున్న అమృత కొన్నేళ్లుగా భర్తకు దూరమై ప్రియుడు మణికంఠతో సహజీనం సాగిస్తోంది. మొదటి భర్తకు జన్మించిన చంద్రిక స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. బుధవారం రాత్రి ఇంటిలో చిన్నారి మూత్రవిసర్జన చేసిందన్న సాకుతో మణికంఠ కోపోద్రిక్తుడై ఇనుప చకాలిని పోయిపై కాల్చి పాప రెండు పిరుదులపై వాతలు పెట్టాడు.అంతేకాకుండా మూత్రవిసర్జన చేసే ప్రదేశంతో పాటు తొడలు, మూతిపై వాతలు పెట్టాడు. కాగా గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లిన సమయంలో కింద కూర్చోకుండా నిల్చునే వున్న పాపను చూసిన ఉపాధ్యాయురాలు ఎందుకు కూర్చోలేదని ప్రశ్నించింది. తనకు గాయాలు వున్నాయని పాప ఏడ్చుకుంటూ చెప్పడంతో ఆశ్చర్యపోయిన ఆమె దుస్తులు తొలగించి చూడగా ఈ దారుణ ఉదంతం వెలుగులోకి వచ్చింది. వెంటనే ఆ ఉపాధ్యాయురాలు పోలీసులకు సమాచారం అందించింది. విషయం తెలుసు కున్న మీడియా బృందం పాఠశాలకు వెళ్లి బాధితురాలితో మాట్లాడగా తన తండ్రిగా బావించిన మణికంఠ ఈ దారు ణానికి ఒడిగట్టినట్లు బయట పడింది. ఆ చిన్నారి చెబుతున్న విధానం తాను పడిన నరకయాతన చూసి అక్కడున్న వారు చలించి పోయారు. వెంటనే చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిని కప్పిపెట్టేందుకు తానే వాతలు పెట్టానని పాప తల్లి అమృత పోలీసుల ఎదుట బుకా యించింది. అయితే జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణించిన అప్‌గ్రేడ్ పోలీసులు చిన్నారిపై క్రూరమైన ఆకృత్యాలు, గాయపర్చడం తదితర సెక్షన్లను మణికంఠపై నమోదు చేసి విచారణ ప్రారంభిం చారు. కాగా విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు, నాయకులు కొటిపి హనుమంతరెడ్డి,తదితరులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామ ర్శించారు. పరారీలో వున్న నిందితుడినిపట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.



# లంక గ్రామాలకు వరదముప్పు..నిలిచిన రాకపోకలు..

## లంక గ్రామాల్లో ఎమ్మెల్యే చిట్టిబాబు పర్యటన

**అంబాజీపేట,జులై 20, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నదికి వరదనీరు పోటెత్తి దిగువ ప్రాంతాలు జలమయమవుతున్నాయి.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలంలోని నాలుగు లంక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోయాయి.గంటి పెదపూడిలంక, బూరుగులంక,ఊడిమూడిలంక, అరిగెలవారిపేట ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు గోదావరిపై తాత్కాలికంగా వేసిన బాటలు వరదనీటికి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిసిపోయాయి.నిత్యావసరాలకోసం నాటు పడవలే ప్రమాణ సాధనాలయ్యాయి. అదేవిదంగా యర్రంశెట్టివారిపాలెం శివారు పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోకి వచ్చే అన్నగారిలంక, పెదమల్లంక గ్రామాలుకు వెళ్ళే తాత్కాలిక బాట కొట్టుకుపోవడంతో ఆ గ్రామవాసులు పడవలపై వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చింది.విద్యార్థులు,రైతులు,గ్రామస్తులు తీవ్ర ఇబ ందులు ఎదుర్కొంటున్నారు.వరద ఉదృతి మరింత పెరిగితే చాకలిపాలెం శివారు కనకాయలంక కాజ్వే మునిగిపోయే అవకాశం ఉంది.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం వరదముంపు లంక గ్రామాల వాసులకు సహాయక చర్యలు చేపడుతుంది.

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కొండేటి :** పి.గన్నవరం, మామిడికుదురు,అయినవిల్లి, అంబాజీపేట మండలాల్లో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పి.గన్నవరం మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే చిట్టిబాబు గురువారం పర్యటించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.గోదావరి నదికి వరద ఉదృతి పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.





పి.గన్నవరం మండలంలో పడవపై ప్రయాణిస్తున్న లంక గ్రామవాసులు, వరద ప్రభావిత లంకగ్రామాల్లో పడవపై ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు,అధికారులు

# రెండు రోజుల్లో అమ్మఒడి సొమ్ము జమకాకపోతే సిఎంపై చెక్‌బౌన్స్ కేసు పెడతాం

## టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బీటెక్ రవి

**పులివెందుల, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద విడుదల చేసిన సొమ్ము ఇంకా 50శాతం పైగా లబ్ధిదాఉల ఖాతాల్లో జమ కాలేదని, అమ్మఒడి సొమ్ము రెండు రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాలో జమ కాకపోతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చెక్ బౌన్స్ కేసును నమోదు చేస్తామని పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె, వేముల,చక్రాయపేట, మండలాల కార్యకర్తలకు ఇస్తున్న శిక్షణశిబిరంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు వారాల కిందటరూ.1179కోట్లు అమ్మఒడికి నిధులు విడుదల చేశారని కానీ ఇప్పటికీ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమకాలేదన్నారు.దాదాపు50శాతం వరకు లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ కాలేదని, ఇక రెండు రోజుల్లోగా జమ చేయాలని, లేకపోతే లబ్ధిదారుల తరపున ప్రతిపక్ష హోదాలో చెక్‌బౌన్స్ కేసును ముఖ్యమంత్రిపై నమోదు చేస్తామని అన్నారు. అలాగే రైతులకు పంటల బీమా సొమ్ము జవ చేయడంలో కూడా చాలామంది రైతులకు దాదాపు సగంమందికి జమ కాలేదని, ఈ రెండింటిపైన చెక్‌బౌన్సు కేసు పెడతామన్నారు. రెండురోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్ము జమ కావాలని, లేనిపక్షంలో ఖచ్చితంగా కేసు నమోదు చేస్తామన్నారు.

# వైద్యకళాశాలల్లో సీట్లను అమ్ముకోవటం సిగ్గుచేటు

## బిసి, మైనారిటీ వర్గాల యువతకు శాశ్వతంగా వైద్యవిద్యను దూరంచేసే కుట్ర

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నసీర్ అహ్మద్ ధ్వజం



**అమరావతి, జులై20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల్లోని సీట్లు అమ్ముకోవటానికి సిఎం జగన్‌రెడ్డి సిద్ధమవ్వటం సిగ్గుచేటని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ పేర్కొన్నారు.నా బీసీలు, నా మైనారిటీలు అని మాయమాటలతో ఆయా వర్గాలను వంచిస్తున్న సిఎం ఆయా వర్గాల యువతకు శాశ్వతంగా వైద్యవిద్యను దూరంచేసేలా కుట్రలకు తెరతీశారన్నారు..గురువారం తెదేపా జాతీయ కార్యాలయంలో నసీర్ మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రానికి ఈ విద్యాసంవత్సరం కొత్తగా 750 ఎంబిబిఎస్ సీట్లు వచ్చాయని, పేద, మధ్యతరగతి విద్యార్థులు తక్కువ ఖర్చుతో ఎంబిబిఎస్ పూర్తిచేయవచ్చని ప్రజలు అనుకుంటున్న తరుణంలో జగన్‌రెడ్డి ఎంబిబిఎస్ సీట్లు అమ్ముకోవటానికి సిద్ధమవ్వటం దుర్మార్గం అని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మెడికల్ సీట్లను అమ్ముకోవటానికి సిఎం జీఓలు 107,108 తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 100 సీట్లుఉంటే వాటిలో 15శాతం సీట్లుకేంద్రప్రభుత్వం ఆలిండియా కోటా కింద భర్తీచేసుకుంటే, మిగిలిన 85శాతం కన్వీనర్‌కోటా, మిగిలిన 35శాతం సీట్లను సెల్ఫ్‌ఫైనాన్స్ గ్రూపు కిందకు చేర్చి, వాటిలో 20 సీట్లు అమ్ముకునేలా ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చిందన్నారు.. చరిత్రలో ఎక్కడా, ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 15శాతం సీట్లను ఎన్నారై కోటా కిందకు చేర్చారన్నారు.. దీనివెనుక ఉన్న ఆంతర్యమేంటో ప్రభుత్వమే చెప్పాలన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలల్లో మెరుగైన విద్యాబోధన అందిస్తున్నామని, అంతర్జాతీయస్థాయిలో కొత్త మెడికల్ కళాశాలలను నిర్మిస్తున్నామని చెబుతున్న సిఎం జగన్, నాలుగున్నరేళ్లలో ఎందుకు మెడికల్ సీట్లు పెంచలేకపోయారో సమాధానంచెప్పాలన్నారు.. తెలంగాణకు ఈ ఏడాది 900 మెడికల్ సీట్లు వస్తే,, ఏపీకి 750 సీట్లే రావటం సిఎం అసమర్థత కాదా? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఇప్పటికే మెరుగైన వైద్యం అందక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటే,ప్రభుత్వం వైద్యవిద్య సీట్లు అమ్ముకోవాలని చూడటం మొత్తం వైద్యవిద్యా వ్యవస్థనే దిగజార్చటంకాదా? అనిప్రశ్నించారు. కరోనా సమయంలో సాక్షాత్తూ రాష్ట్రమంత్రులే ప్రాణభయంతో హైదరాబాద్, బెంగలూరు, చెన్నై నగరాల్లో వైద్యసేవలు పొందారని, ఆక్సిజన్ సరిపోక ప్రజలు ప్రాణాలు పోయినా కూడ సిఎం, తన ధనదాహాన్ని తీర్చుకోవటానికే ప్రాధాన్యత ఇవ్వటం సిగ్గుచేటని అన్నారు.


# సచివాలయాల్లో మహిళా రక్షణ కార్యదర్శులకు సివిల్ పోలీసు విధులను అప్పగించడం లేదు

## హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

**విజయవాడ, జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల్లో మహిళా రక్షణ కార్యదర్శులకు సివిల్ పోలీసు విధులను అప్పగించడం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.మహిళా పోలీసులుగా మహిళా రక్షణ కార్యదర్శులను మారుస్తారనే అంశంపై దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ అడ్వోకేట్ జనరల్ కోర్టు ప్రభుత్వం తరపున వివరణిస్తూ సచివాలయాల్లో మహిళా రక్షణ కార్యదర్శులను బందోబస్తు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ డ్యూటీ వంటి పోలీసు విధులకు నియమించాలని రాష్ట్ర డీజీపీ ఆదేశించలేదని వివరిం చారు.ఎప్పుడు,పడితే అప్పుడు పోలీసు విధులు అప్పగించకుండా ఉత్తర్వులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.రాష్ట్రంలోని యూనిట్ అధికారులందరికి ఇదే విషయాన్ని తెలియజేస్తామని,దీన్ని అతిక్రమిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని కోర్టుకు ప్రభుత్వం హామీనిచ్చింది.గ్రామ సచివాలయాల పరిధిలో మహిళల సమస్యలు పరిష్కారం,మద్యం అక్రమ అమ్మకాల అంశంపై మహిళా ఫిర్యాదులను పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళేందుకు మహిళా రక్షణ కార్యదర్శులను ప్రభుత్వం నియమించింది.మహిళా అంశాలపై వారు ఫిర్యాదులు స్వీకరించి,ఆయా అంశాలను పోలీసుల దృష్టికి తీసుకుని వెళ్ళడానికి సహకరిస్తారు. దిశ వంటి మహిళా చట్టాలను వివరిస్తారు.అయితే వీరికి సివిల్ పోలీస్‌లు విధులు అప్పగిస్తారనే అంశంపై కొందరు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ పిటిషన్‌పై ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు వివరణను కోరింది.

# శివయ్య సేవలో జితేష్‌శర్మ

**శ్రీకాళహస్తి,జులై 20 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం యువ క్రికేటర్ జితేష్‌శర్మ కుటుంబసభ్యులతో కలసి మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచన మేరకు ఆలయాధికారులు స్వాగతం ఏర్పాటు చేసారు.అలాగే ఆయన ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వెంటనే ఆలయాధికారులు ప్రత్యేక రాహుకేతుదోష



శ్రీకాళహస్తీశ్వరాలయంలో యువ క్రికెటర్ జితిష్‌శర్మ పూజలు

నివారణ టిక్కెట్టును కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద పూజలకు వేదపండితులను ఏర్పాటు చేసారు.

పూజల అనంతరం వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందించారు.జితేష్ శర్మకు బిజెపి యువమోర్చా సారధ్యంలో స్వాగతం ఏర్పాటు చేసారు.

**పోటీలకు ముందు రాహుకేతుదోష నివారణ పూజలు:**

యువ క్రికెటర్ జితేష్‌శర్మ త్వరలో ఐర్లాండ్ టూరుతోపాటు ఆసియా కప్ టీంతో పాల్గొననున్నారు.వెళ్ళే ముందు పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు.ఆయనకు యువమోర్చా అధ్యక్షుడు తానికొండ భరత్‌కుమార్‌నాయుడు,కటికం చందురాయల్ సారధ్యంలో స్వాగతం ఏర్పాటు చేసారు. సభ్యులు నందగిరిసాయి, నాని,జిత్తు, బిజెపికి చెందిన కనపర్తి శ్రీధర్‌రాయల్,గాలిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రానా దగ్గుబాటి 'హిరణ్యకశ్యప'

హీరో రానా దగ్గుబాటి శాండియాగోలో జరుగుతున్న కామిక్ కాన్ ఈవెంట్ వేదికగా తన కొత్త చిత్రం 'హిరణ్యకశ్యప'ని అనౌన్స్ చేశారు. తన సొంత నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా పతాకంపై ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో రూపొందించనున్నారు. ఇందులో రాక్షసరాజు హిరణ్యకశిపునిగా రానా టైటిల్ రోల్ పోషించనున్నారు.. మాటల మాంత్రికుడు, అగ్రదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్



రచనలో ఈచిత్రంలో రూపొందనుంది.. ఈప్రాజెక్టు గురించి త్రివిక్రమ్ మాట్లాడారు. ఈ టైమ్‌లెస్ లెజెండ్స్ కథను ప్రేక్షకులతో పంచుకోవటం గౌరవంగా ఉందన్నారు.. ఈ అద్భుతమైన కథనాన్ని రూపొందించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఈ ఎక్సయిట్‌మెంట్‌ని బిగ్‌స్క్రీన్‌పైకి తీసుకురావటం కోసం మేం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని అన్నారు.

# కిరణ్ అబ్బవరం 'రూల్స్ రంజన్' పాట

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రూల్స్ రంజన్.. సు ప్రసిద్ధ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళి కృష్ణ వేమూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అతి కొద్ది కాలంలోనే యువతకు



ఎంతగానో చేరువైన హీరో,హీరోయిన్లు కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి కలయికలో వస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదలచేశారు.సమ్మోహనుడా... లిరికల్ వీడియోను యూనిట్ గురువారం ఉదయం విడుదలచేసింది.. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన శృంగార గీతమిది... కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి మధ్య కెమిస్ట్రీ చక్కగా ఉంది.. ఒకరిపై ఒకరు మోహాన్ని తెలియజేస్తూ నిప్పు, నీరు నేపథ్యంలో పాటను చిత్రీకరించిన తీరు ఆకట్టుకుంది.. సంగీతం చాలా బాగాఉంది.. ఈ పాట విడుదల సందర్భంగా చిత్ర దర్శకుడు రత్నం కృష్ణ మాట్లాడారు. హైదరాబాద్‌లో వేసిన నాలుగు ప్రత్యేక సెట్స్‌లో ఈపాటను చిత్రీకరించినట్టు తెలిపారు. ముంబై, రష్యాకు చెందిన డ్యాన్సర్లు కన్పిస్తారని తెలిపారు. శిరీష్ అనే కొత్త కొరియోగ్రాఫర్ ఈచిత్రంతో ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడని అన్నారు.. వినోదమే ప్రధానంగా ఈచిత్రం ఉంటుందని తెలిపారు.




# ఆధ్యాత్మిక ధ్యానంలో..

టాలీవుడ్ బ్యూటీ సమంత రూత్ ప్రభు.. దశాబ్దానికి పైగా దక్షిణాది అభిమానులను అలరిస్తున్నారు.. శాకుంతలం సినిమా జరుగుతుండగా ఆమె కొంత అనారోగ్యానికి లోనయ్యారు.. ఆరోగ్యం ఒకింత సహకరించకపోయినా ఆమె షూటింగ్‌ను త్వరగా పూర్తిచేశారు.. ఆరోగ్యం కుదుట పడటంతో ఆ తర్వాత ఖుషీ, సిటాడెల్ మూవీస్ షూటింగ్ పూర్తిచేశారు..ఆ తర్వాత ఏడాది కాలం పాటు బ్రేక్ తీసుకుంటున్నట్టు ఆమె ప్రకటించారు. అయితే బ్రేక్ సమయంలో ఎక్కువగా ఆధ్యాత్మికం వైపు అడుగులు వేశారు.ఇపుడు ఆలయాల చుట్టూ తిరుగుతున్నారు. చెన్నైలోని పలు ఆలయాలను సందర్శించి ఫొటోలు ఇపుడు బయటకు వచ్చాయి.. తాజాగా కోయంబత్తూరులో ఈషా ఫౌండేన్‌లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువు జగ్గీవాసుదేవ్ నేతృతంలో ఆశ్రయంలో అనేక మందిరితో కలిసి ధాన్యంలో పాల్గొన్నారు.. ఆ ధ్యానానికి సంబంధించిన ఫొటోను ఆమె అభిమానులకు షేర్‌చేశారు. ప్రశాంతత కోసం అక్కడకు ఆమె ఎక్కువుగా వెళ్తున్నట్టు తెలిసింది.



# 'హరోం హర' ఉడిపి షెడ్యూల్ కంప్లీట్

హీరో సుధీర్‌బాబు పాన్ ఇండియా చిత్రం హరోం హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్వేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబు బర్త్‌డే కానుకగా విడుదలైన హరోం హర ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం యూనిట్ ఉడిపిలోని కీలక షెడ్యూల్‌ను పూర్తిచేసింది.. షెడ్యూల్ అనంతరం హీరో సుధీర్‌బాబు శ్రీకుక్కే సుబ్రహ్మణయ ఆలయాన్ని దర్శించుకున్న ఫొటోను



అభిమానులతో పంచుకున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ ఏడాది డిసెంబర్22న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# గోపీచంద్ 'భీమా' కీలక సన్నివేశాల చిత్రీకరణ

మాచోస్టార్ గోపీచంద్, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో చేస్తున్న మాయూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీసత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా యూని ట్ ఈచిత్రానికి సంబం ధించిన కొన్ని కీలక యా క్షన్ సన్నివేశాల



చిత్రీకరణ పూర్తిచేసింది.. కాకినాడ, రాజానగర్, అద్దరిపేట బీచ్ పరిసరప్రాంతాల్లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.కన్నడలో పలు బ్లాక్‌బస్టర్‌లను అందించిన హర్ష ఈ భారీ బడ్జెట్ చిత్రంతో టాలీవుడ్‌లోని ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది..




# 'హిడింబ' కొత్త అనుభూతి నిస్తుంది

యంగ్ హీరో అశ్విన్‌బాబు హీరోగా అనిల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ నిర్మించిన హై ఎనర్జిటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది. ఏకె ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్‌సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈనెల20న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిట్‌టాక్ అందుకుంది.. ఈ నేపథ్యంలో హీరో అశ్విన్‌బాబు మీడియాతో మాట్లాడారు..



**ఈ సినిమాకు 'హిడింబ' అనే పేరు పెట్టటానికి కారణం?**

వాస్తవానికైతే ఈ కథకు రాక్షసుడు అనే టైటిల్ కావాలి.. కానీ ఈ పేరుతోసినిమాలు వచ్చాయి.. ఆస్థానంలోమరోపేరు కోసం అన్వేషించినపుడు హిడింబ అనే పేరు అయితే బావుంటుందని భావించాం.. దీని అర్థం కూడ రాక్షసుడు అనే అర్థానికి దగ్గరగా ఉంటుంది. దీనికి చారిత్రక నేపథ్యం కూడ ఉంది. సినిమాలో ప్రేక్షకలను యంగేజ్ చేస్తుంది.. ప్రేమియర్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. చూసిన అందరూ బాగుందని మెచ్చుకుంటున్నారు.

**దర్శకుడు అనిల్ ఈ కథతో ఎపుడు సంప్రదించారు?**

కరోనా ఫస్ట్ లాక్‌డౌన్ తర్వాత కాల్‌లోనే ఈ కథను చెప్పారు. చాలా నచ్చింది. అయితే అప్పటికే మా నిర్మాత శ్రీధర్‌గారితో ఒక స్పోర్ట్స్ సబ్జెక్టు అనుకున్నాం. కానీ కరోనా కారణంగా స్టేడియమ్స్, పర్మిషన్స్, ఫారిన్ లొకేషన్స్ కుదురుతాయో లేదా? అనే సందేహం ఉండేది... అందరం ఒకే అభిప్రాయానికి వచ్చి హిడింబ కథచేయాలని నిర్ణయించుకున్నా.

**ఈ సినిమా చేసే క్రమంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి?**

ముందుగా ఈసినిమా నిర్మాత గంగపట్నం శ్రీధర్‌గారి గురించి చెప్పాలి.. హీరోకి చాలా ప్రాధాన్యత ఇచ్చే నిర్మాత ఆయన. ఆయన గతంలో చేసిన కొన్ని సినిమాలు నిరాశపరిచాయి.. కచ్చితంగా ఈ సినిమాతో ఆయనకు విజయం దక్కిందనే చెప్పాలి.. ఈసినిమాను అత్యున్నతంగా నిర్మించారు.. ఓంకార్ అన్నయ్య ఏది చేసినా కొత్తగా చెయ్..అని చెబుతుంటారు. ఈ రెండు దృష్టిలోపెట్టుకుని ఈసినిమా చేశా.. అందుకే ఈసినిమా పూర్తయ్యేదాకా మరో సినిమా ఒప్పుకోలేదు.

**మీరు ఎంచుకున్న కథల గురించి అన్నయ్యకు చెబుతారా?**

కచ్చితంగా నేను విన్న కథల్లో నాకు నచ్చిన కథలను అనయ్యకు చెబుతాను.. హిడింబ కథను కూడ విన్నారు.. ఆయనకి చాలా నచ్చింది

**అనిల్ సుంకర సపోర్ట్ ఎంతవరకు ఉంది?**

వ్యక్తిగా అనిల్ సుంకరగారి గురించి ఒక మాట చెప్పాలి.. సినిమా పట్ల ఆయనకు ఉన్న అంకితభావం అద్భుతం...రాజీపడకుండా రిలాక్స్ అవ్వకుండా పనిచేస్తుంటారు.. అనిల్‌సుంకర గారి లాంటి ప్రొడ్యూసర్ తెలుగు ఇండస్ట్రీలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. చాలా నిజాయితీగల నిర్మాత..

**కొత్తగా చేయబోయే సినిమాలు?**

మెడికల్ మాఫియా థ్రిల్లర్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. అలాగే ఒక స్పోర్ట్స్ డ్రామా కూడ ఉంది.

# హిట్ అవుతుందని ట్రైలర్‌ను చూసినపుడే అనుకున్నా: విశ్వక్‌సేన్

చైతన్యరావ్, లావణ్య జంటగా నటించిన అన్నపూర్ణ ఫొటోస్టూడియో ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాస్‌కాదాస్ విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత రాజ్ కందుకూరి ,సింగర్ రఘు కుంచె, రచయిత లక్ష్మీభూపాల కార్యక్రమంలో పాల్గొని టీంకు విషెస్ తెలిపారు. బిగ్‌బెన్ సినిమాస్ పతాకంపై యష్‌రంగినేని నిర్మించారు. ఈచిత్రానికి చెందు ముద్దు దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఈనెల 21న విడుదల కానుంది.. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఏసినిమాను చిన్న సినిమా అనొద్దని అన్నారు.కొత్త వాళ్ల సినిమా అని పిలవండి అని పేర్కొన్నారు.




తాను రావటం వల్ల సినిమాకు మంచి జరిగిగే తప్పకుండా ప్రమోషన్‌కు వస్తానని అన్నారు.అది నాకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. అన్నపూర్ణ ఫొటో స్టూడియో ట్రైలర్ నచ్చిందని తెలిపారు. ఈసినిమా మీరు ఆశించిన సక్సెస్ అందుకుంటుందని చెప్పారు. హీరో చైతన్య ఇపుడు మంచి సినిమాలు చేస్తున్నాడని, తరుణ్‌భాస్కర్ కీలాకోలాలో నటిస్తున్నాడని అన్నారు. దర్శకుడు చెందు టాలెంటెడ్ పర్సన్ అన్నారు. ఒక ఫ్యామిలీలా ఈసినిమా కోసం అంతా కష్టపడ్డారని అన్నారు. వీరందిరకీ మంచి సక్సెస్ రావాలనికోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సినిమాటో గ్రాఫర్ పంకజ్, నటి ఉత్తర, నటుడు వైవా రాఘవ, నటుడు లలిత్ ఆదిత్య, గాయకుడు,నటుడు రఘు కుంచె, రచయిత లక్ష్మీ భూపాల, హీరోయిన్ లావణ్య, నిర్మాత రాజ్ కందుకూరి, హీరో చైతన్యరావ్, దర్శకుడు చెందు ముద్దు, దర్శకుడు,రైటర్ కృష్ణచైతన్య, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు.

# విశ్వక్‌సేన్ మూవీ తొలిషెడ్యూల్ కంప్లీట్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో తన కొత్త చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిసుతన్నారు. ఈచిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది.. తాజాగా ఈచిత్రం మొదటి షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. చిత్ర ప్రధాన తారాగణం అంతా ఈ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. త్వరలో తదుపరిషెడ్యూల్‌ను యూనిట్ ప్రారంభించనుంది.. మరికొద్ది రోజుల్లో టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ లిరికల్ వీడియో కూడ త్వరలో రివీల్ కానుంది.. ఈచిత్రాన్ని జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# భారత్ బ్యాటర్లతో విండీస్‌కు వణుకు



**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత జట్టు ధాటిగా ఆడుతోంది. ట్రినిడాడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ ధనాధన్ ఆటతో జట్టును ముందుండి నడిపించాడు. ఈ క్రమంలో వేగంగా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కొంత సంయమనం పాటించాడు. అదే సమయంలో కుర్ర ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా జోరుగా ఆడాడు. వీళ్లిద్దరూ వన్డే తరహా బ్యాటింగ్‌తో జట్టుకు మంచి స్కోరు అందించారు.
దీంతో తొలి ఇన్నింగ్స్ లంచ్ సమయానికి భారత జట్టు వికెట్లేమీ కోల్పోకుండా 125 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ 63 పరుగులు చేశాడు. వీళ్లిద్దరూ కూడా భారత్‌కు తొలి రోజే భారీ స్కోరు అందించాలని ఆడుతున్నారు. ఓవర్‌కు సుమారు 5 పరుగుల రన్ రేట్ మెయింటైన్ చేశారీ భారత ఓపెనర్లు. ఇలాగే వీళ్ల ఇన్నింగ్స్ కొనసాగితే భారత్‌కు తొలిరోజు భారీ స్కోరు చేయడం ఖాయం. పిచ్‌పై కొంత తేమ ఉందని, దాన్ని ఉపయోగించుకోవాలనే ముందుగా బౌలింగ్ ఎంచుకున్నామని టాస్ సమయంలో విండీస్ కెప్టెన్ బ్రాత్‌వైట్ చెప్పాడు. కానీ రోహిత్, జైస్వాల్ బ్యాటింగ్ చూస్తుంటే అలాంటిదేం లేనట్లే కనిపిస్తోంది. విండీస్ బౌలర్లు వీరిపై ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. అడపా దడపా బౌలర్లు మంచి స్వింగ్ పొందినా దాన్ని రోహిత్, జైస్వాల్ ఇద్దరూ ఈజీగానే హ్యాండిల్ చేయగలిగారు. అయితే మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉండటం వల్లనే భారత ఓపెనర్లు ఇలా ధాటిగా ఆడుతున్నట్లు కొందరు చెప్తున్నారు.

# తగ్గుతున్న సింధు గ్రాఫ్

## కొరియా ఓపెన్‌లో తొలి రౌండ్‌లోనే ఓటమి

**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్ అగ్ర క్రీడాకారిణి పివి సింధు కొన్నాళ్లుగా ఆటలో తడబడుతోంది. గాయం కారణంగా నాలుగైదు నెలలు ఆటకు దూరంగా ఉన్న ఆమె పునరాగమనంలో లయ కోల్పోయింది. వరుస టోర్నీలో నిరాశ పరుస్తోంది. ఈ ఏడాది ఇప్పటిదాకా ఒక్క టైటిల్ కూడా నెగ్గని సింధు కొరియా ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో తొలి రౌండ్‌లో పరాజయం పాలైంది. ఆమెతో పాటు మరో తెలుగు షట్లర్ కిడాంబి శ్రీకాంత్ కూడా ఆరంభ రౌండ్‌లోనే ఓడి ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో సింధు 18, 21, 21, 10, 13, 21తో పై యుపా చేతిలో పరాజయం పాలైంది. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 21, 12, 22, 24, 17, 21తో కెంటో మెుమోటా చేతిలో ఓడాడు. సింధు మాదిరిగా ఈ ఏడాది ఒక్క టోర్నీ గెలవని శ్రీకాంత్‌కు కెంటో చేతిలో ఇది వరుసగా 12వ పరాజయం కావడం గమనార్హం. బరిలో నిలిచిన ఇతర భారత ఆటగాళ్లలో హెచ్ ఎస్ ప్రణయ్ 21, 13, 21, 17తో జులెన్ కరాగీపై, ప్రియాన్షు రాజావత్ 21, 15, 21, 19తో స్థానిక ప్లేయర్ చోయ్ జి హూన్‌పై విజయం సాధించి రెండో రౌండ్లోకి ప్రవేశించారు.

# 20వేల మార్కుకు చేరువగా నిఫ్టీ

**ముంబై, జులై 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం గరిష్టాల వద్ద సూచీలకు నష్టాలు ఎదురైనా, మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్ల మద్దతుతో మళ్లీ పరుగులు పెట్టాయి. బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి షేర్లలో కొనుగోళ్లు ఊతమిచ్చాయి. ఈ క్రమంలో నిఫ్టీ 20వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. ఉదయం 67,074 పాయింట్ల వద్ద నష్టాల్లోప్రారంభమైన సెన్సెక్స్ మధ్యాహ్నం 12 గంటల వరకు ఫ్లాట్‌గానే కదలాడింది. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో దూసుకెళ్లింది. చివరికి సెన్సెక్స్ 474.46 పాయింట్లు పెరిగి 67,571.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146 పాయింట్లు పెరిగి 19,979.15 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు



లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫిన్ సర్వ్, ఎల్అండ్‌టి వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి విభజించిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేరుకు స్థిర విలువను రూ.261.85గా నిర్ణయించారు. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రీ-ఓపెన్ సెషన్‌లో దీని విలువను లెక్కగట్టారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ క్రితం రోజు ముగింపు విలువ ప్రత్యేక సెషన్‌లో వచ్చిన విలువ మధ్య వ్యత్యాసాన్ని ఈ స్థిర విలువగా నిర్ధారించారు. రిలయన్స్ షేరు ప్రీ ట్రేడింగ్‌ను ముగించుకొని ఉదయం 10 గంటలకు రూ.2,580 వద్ద మార్కెట్లోకి మళ్లీ అడుగుపెట్టింది.

# చాట్‌జిపిటికి పోటీగా యాపిల్‌జిపిటి!

**వాషింగ్టన్, జులై 20:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై మరో టెక్ దిగ్గజం దృష్టిసారించింది. ఇప్పటికే మైక్రో సాఫ్ట్, గూగుల్, మెటా వంటి సంస్థలు ఏఐ విషయంలో ముందడుగు వేయగా, తాజాగా ఆపిల్ కూడా సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై దృష్టిసారించింది. చాట్‌జిపిటి, గూగుల్ బార్డ్ తరహాలో ఏఐ చాట్‌బాట్‌ను ఆపిల్ సిద్ధం చేస్తున్నట్లు కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఏఐపై ఆపిల్ పనిచేస్తోందన్న వార్తల నేపథ్యంలో ఆపిల్ షేర్లు రెండు



శాతం మేర పెరగ్గా, మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్ షేర్లు ఒక శాతం మేర క్షీణించాయి. అజక్స్ అనే లాంగ్వేజ్ మోడల్‌తో చాట్‌జిపిటి తరహాలో చాట్‌బాట్‌ను ఆపిల్ ఇంజినీర్లు పరీక్షిస్తున్నట్లు తెలిసింది. అంతర్గతంగా దీనికి 'ఆపిల్ జిపిటి'గా నామకరణం చేశారు. ఇందుకోసం పలు బృందాలు పనిచేస్తున్నట్లు తెలిసింది. ఆపిల్ అభివృద్ధి చేస్తున్న ఈ వర్చువల్ అసిస్టెంట్ చాట్‌జిపిటి, బార్డ్ తరహాలోనే టెక్స్ట్‌కు ఆన్సర్ ఇస్తుంది. ప్రస్తుతానికి అంతర్గతంగా ప్రొడక్ట్ ప్రోటోటైపింగ్ కోసం దీన్ని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై ఆపిల్ అధికారికంగా స్పందించలేదు. ఏఐ గురించి పెద్దఎత్తున బజ్ క్రియేట్ అవ్వడంతోనే అల్ఫాబెట్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఈ విషయంలో కీలక ముందడుగు వేశాయి. ఆపిల్ మాత్రం ఏఐ గురించి కనీసం ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఆపిల్ ఇప్పటికే ఆపిల్ ఫోటోస్, డివైజ్ టెక్స్‌టింగ్, ఇటీవల తీసుకొచ్చిన మిక్స్‌డ్ రియాలిటీ హెడ్‌సెట్ 'విజన్ ప్రో' విషయంలో ఏఐని వినియోగిస్తూ వస్తోంది. వాయిస్ అసిస్టెంట్ 'సిరి' కూడా ఈ కోవకు చెందినదే. అయితే మిగిలిన కంపెనీలతో పోలిస్తే కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ఆపిల్ వెనకబడి ఉందన్న విశ్లేషణలు వినవస్తున్నాయి. ఈ క్రమంలో ఆపిల్ కూడా ఏఐపై పనిచేస్తోందన్న విషయం బయటకు వచ్చింది. వచ్చే యేడాది దీనిపై ఓ ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# వాణిజ్యం

## ఐపిఒకు యథార్త్ హాస్పిటల్స్

**ముంబై, జులై 20:** గతంలో మార్కెట్లోకి వచ్చిన ఐపిఒల్లో షేర్లు నిరాశకు గురైన ఇన్వెస్టర్లకు మరో సదవకాశం రాబోతోంది. వచ్చే వారం నుంచి మరో కంపెనీ ఐపిఒ మార్కెట్లోకి వస్తోంది. జులై 26 నుంచి యథార్త్ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సర్వీసెస్ లిమిటెడ్ మూలధన సేకరణ కోసం మార్కెట్లోకి వస్తోంది. ఇందులో ఇన్వెస్టర్లు జులై 28 వరకు పెట్టుబడులు పెట్టవచ్చు. తాజాగా కంపెనీ ఐపిఒ కోసం ఈక్విటీ షేర్లకు ప్రైస్ బ్యాండ్ రూ.285 నుంచి రూ.300గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ జులై 25న ప్రారంభమవుతుంది. ఐపిఒలో రూ.490




కోట్ల విలువైన తాజా షేర్లు ఉన్నాయి. దీనికి తోడు ప్రమోటర్లు విమల, ప్రేమ్ నారాయణ్, నీనా త్యాగి ద్వారా 65.51 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉంచడం జరుగుతోంది. తాజా ఐపిఒ ద్వారా వచ్చే మొత్తాన్ని కంపెనీ రుణాల చెల్లింపుకు వినియోగించాలని చూస్తోంది. అలాగే రోజువారీ అవసరాలకు వినియోగించనుంది. సంస్థకు నోయిడాలో ఆసుపత్రులున్నాయి. ప్రీ ఐపిఒ ప్లేస్‌మెంట్ రూపంలో 40 లక్షల ఈక్విటీ షేర్లను రూ.300 చొప్పున విక్రయించి కంపెనీ ఇప్పటికే రూ.120 కోట్లను సేకరించింది. ప్రస్తుతం ఇష్యూ పరిమాణం రూ.610 కోట్ల నుంచి రూ.490 కోట్లకు తగ్గింది. ఐపిఒలో అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు 50 శాతం, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 35శాతం ఆఫర్ రిజర్వ్‌ను కంపెనీ ఉంచింది. కంపెనీ తాజాగా విడుదల చేస్తున్న ఈక్విటీ షేర్లు ఫేస్ వాల్యూ ఒక్కొక్క దానికి 10 రూపాయలుగా నిర్ణయించింది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జులై 20:** ఈ వారం బంగారం పరుగులు తీస్తోంది. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.100 పెరిగింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,100, ముంబైలో రూ.55,700, ఢిల్లీలో రూ.55,850, కోల్‌కతాలో రూ.55,700, బెంగళూరులో రూ.55,700, కేరళలో రూ.55,700, పుణెలో రూ.55,700, అహ్మదాబాద్‌లో రూ.55,750, జైపూర్‌లో రూ.55,850, మధురైలో రూ.56,100, నాగపూర్‌లో రూ.55,700, నాశిక్‌లో రూ.55,730గా కొనసాగుతున్నాయి. ఇదేక్రమంలో చెన్నైలో 24 క్యారెట్లు రూ.61,200, ముంబైలో రూ.60,750, ఢిల్లీలో రూ.60,900, కోల్‌కతాలో రూ.60,750, బెంగళూరులో రూ.60,750, కేరళలో రూ.60,750, పుణెలో రూ.60,750, అహ్మదాబాద్‌లో రూ.60,800, జైపూర్‌లో రూ.60,900, మధురైలో రూ.61,200, నాగపూర్‌లో రూ.60,750, నాశిక్‌లో రూ.60,780గా ఉన్నాయి. విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24క్యారెట్ల బంగారం ధర రూ.60,750లుగా ఉంది. వెండి కిలో రూ.82,400లుగా ఉంది.



# తెలంగాణ టాస్క్‌తో మహీంద్రవర్సిటీ ఒప్పందం

**హైదరాబాద్, జులై 20:** విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలతో నడుస్తున్న మహీంద్ర యూనివర్సిటీ తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని టాస్క్‌తో ఒప్పందం చేసుకుంది. ఆటోమోటివ్ విభాగంలో మరింత అత్యుత్తమ ప్రమాణాలకోసం టాస్క్ కలామ్ సెంటర్ ఏర్పాటుకోసం ఈ ఒప్పందం జరిగింది. ప్రభుత్వ రంగంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరింతగా ఉన్నత స్థాయి టెక్నాలజీని వృద్ధి చేసేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని వైస్‌ఛాన్సలర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రవాణా రంగంలో విద్యుత్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అత్యున్నత ప్రమాణాలతో యువతను ఈరంగంలో ప్రోత్సహించేందుకు టాస్క్ కలాం కేంద్రం శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈవీ రంగంలో నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలకు తెలంగాణలో మహీంద్రయూనివర్సిటీ టాస్క్‌తో కలిసి పనిచేస్తుందని అన్నారు. తమ వర్సిటీ వనరులను మరింతగా ఈ రంగంలో వినియోగించి యువతను ఈ రంగంలో మరింత నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ఈ కేంద్రం పని చేస్తుందన్నారు.

మహీంద్ర యూనివర్సిటీ ప్రతినిధులు ఈ మేరకు ఒప్పందంచేసుకున్నారు. ప్రపంచ యువనైపుణ్య దినోత్సవం సందర్భంగా టాస్క్ నిర్వహించిన ప్రత్యేకకార్యక్రమంలో ఈ ఒప్పందం జరిగింది. విద్యుత్ వాహణ పరిశ్రమల రంగంలో మరింత నైపుణ్యాలను సాధించుకునేందుకు వీలుగా టాస్క్ కలాం కేంద్రం పనిచేస్తుందని మహీంద్ర ప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మిక మంత్రి మల్లారెడ్డి, ఒంటారియో ఎంపి దీపక్ ఆనంద్, సిఇఐ తెలంగాణ ఛైర్మన్ సి శేఖర్‌రెడ్డి, టాస్క్ సిఇఒ శ్రీకాంత్‌సిన్హా, మహీంద్ర వర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా.జాయులు మేడూరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆటోమోటివ్ విభాగంలో

# అంబానీ నయా ప్లాన్‌తో కంపెనీలకు వణుకు!

**ముంబై, జులై 20:** ముఖేష్ అంబానీ మరోసారి కొత్త రంగంలో అడుగుపెట్టేందుకు ప్లాన్ వేస్తున్నారు. దీనికి ముందు టెలికం, ఒటిటి స్ట్రీమింగ్ వ్యాపారాల్లో ఎలా ఆధిపత్య స్థానాన్ని సాధించారో కళ్లారా చూశాం. తాజాగా ఆయన ఫోకస్ ఫైనాన్స్ వ్యాపారంపై పడిందని తెలుస్తోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ పెద్ద మార్పుకు, పోటీకి దారితీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి డీమెర్జ్ అయిన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ గురువారం రూ.261.80 రేటు వద్ద షేరు ధర నిర్ణయించ బడింది. ఈ సంస్థ ప్రధానంగా ఆన్‌లైన్ లెండింగ్, కన్జ్యూమర్ డ్యూరబుల్ ఫైనాన్సింగ్ రంగాల్లో వ్యాపారాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంబానీ ఇందులోకి అడుగు పెట్టనంత వరకు బజాజ్ ఫైనాన్స్ ఈ వ్యాపారంలో అతిపెద్ద ప్లేయర్‌గా ఉంది. దీనికి తోడు ఇదే వ్యాపారంలో ఉన్న ఇతర చిన్న కంపెనీలు ఆందోళన చెందడం ప్రారంభించాయి. దీనికి ముందు రిటైల్ వ్యాపారంపై రిలయన్స్ గ్రూప్ దృష్టిసారించిన విషయం విదితమే. మార్కెట్లో అత్యంత తక్కువ ధరలకు ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా అనతి కాలంలోనే ఎక్కువ వ్యాపారాన్ని కస్టమర్లను పొందుతూ ఇతర వ్యాపార సంస్థలకు కంటి మీద కునుకు లేకుండా చేయడం అంబానీ వ్యాపార నైజం. భారతీయులు ప్రధానంగా డిస్కౌంట్స్, ఆఫర్స్, ఉచితాలు, తక్కువ రేట్లు వంటి వాటికి ఆకర్షితులవుతారని బాగా తెలిసిన అంబానీ ఎరవేసి వినియోగదారులను తన వ్యాపార వలలోకి లాక్కుంటుంటారు. అంబానీకి ఉన్న వివిధ వ్యాపారాల ద్వారా అనేక మంది రిటైల్ వినియోగదారులను కలిగి ఉంది. వారికి సంబంధించిన



డేటా కూడా కంపెనీల వద్ద ఉంది. దీనిని ఉపయోగించుకుని తక్కువ వడ్డీకి రుణాలు ఆఫర్ చేసేందుకు జియో యాప్ ద్వారా బిలియన్ల మంది కస్టమర్లను ఆకర్షించగలదు. అలాగే ప్రజలు తీసుకున్న రుణ మొత్తాలని తిరిగి రిలయన్స్ గ్రూప్ కంపెనీల్లో కొనుగోలుకు వినియోగించేందుకు వెసులుబాటు ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14